

# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

## 1

ప్రతీ మానవుని జీవితంలోనూ ఏవో కొన్ని మరపురాని సంఘటనలు జరుగుతుంటాయి అందులో చాలా మట్టుకు కాలక్రమేణా కాలగర్భంలో కలిసిపోయినా, మరికొన్ని మాత్రం వారి హృదయ ఫలకాలమీద శాశ్వతంగా నిలచిపోతాయి. అవి అనందకరమైన విషయాలైతే తలుచుకున్నప్పుడల్లా తనలో తానే సంతోషిస్తాడు. విషాద సంఘటనలైతే అవి జ్ఞాపకం వచ్చినప్పుడు ఏదో బాధతో ఒక నిట్టూర్పు విడుస్తాడు. అలాగే నా జీవితంలో జరిగిన సంఘటనలను మరిచిపోతామన్నా మరుపు రావడంలేదు. అవును ఎలా మర్చిపోతాను? ఆమె జీవితం అటువంటిది. సుఖంగా బ్రతుకవలసి రోజుల్లో అనేక కష్టాలపాలయింది. దాని క్కారణం ఆమె చుట్టూరా అలుముకున్న చెడు వాతావరణమే ఆమె జీవితాన్ని చెడుమార్గంలోకి త్రోసేసింది. ఆమె ఎన్ని ఆశలతో జీవించిందో అవన్ని అడియాసలైనాయి. అఖరికి ఆమె అంటుంది. 'తనలాంటి జీవితం ఏ స్త్రీ అనుభవించకూడదని దేవునిప్రార్థిస్తున్నానని'. ఆమె ఎన్నిబాధలకు గురి అవ్వక పోతే అమాట అంటుంది? ఇంతకీ ఆమె ఎవరు?

ఇప్పటికి నాలుగేళ్ళనాటి సంగతి. అప్పుడు నాకు కొత్తగా ఉద్యోగంవచ్చిన రోజులు. కొత్తగా ఉద్యోగం రావడంవల్ల మా ఊరునుంచి మరొక ఊరు వెళ్లవలసి వచ్చింది. ఆ వూరు పల్లెలాగ లేదు, పట్నంలాగ లేదు. ఏదో ఒక మోస్తరు టౌనులాగమాత్రం ఉంది. తాలూకా ఆఫీసులో గుమస్తాగా వేశారు. అప్పట్లో నాకింకా పెండ్లికాలేదు. అమ్మా నేను. నాన్నగారు నా చిన్నతనంలోనే నన్ను విడిచి వెళ్ళిపోయారు. అప్పటి నుండి మాకున్న కొద్ది ఆస్తితోనూ బి ఎ. చదువుకున్నాను. నేను బి. ఎ. ప్యాసైన సంవత్సరమే ఉద్యోగం దొరికింది. ఆ ఊళ్ళో నేను ఒంటరిగా వుండాలి. భోజనం ఎలాకుదురుతుంది? హొటలు భోజనమా అంటే నాకు అసలే పడదు. బాగా అలోచించాను. అమ్మను నాతో కూడా తీసుకుపోతే యింకే బాధా వుండదు. అయినా, అమెమాత్రం మా వూళ్ళో ఒంటరిగానే వుండాలిగా! అట్లాంటప్పుడు ఆమె నాతో తీసుకెడితే అన్ని సౌకర్యాలు బాగుంటాయి.నే ఉద్దేశంతో అమ్మను నాకూడా తీసుకెళ్లి ఉద్యోగంలో జాయిన్ అయినాను.

ఆ ఊళ్ళో అద్దె యింట్లో వుంటున్నాము అమ్మా నేను. మేముండేవాటా చాలా చిన్నది కావడంవల్ల ఆ యింట్లో మసలడం చాలా బాధనిపించింది. మరొక వాటాలో యింకెవరో వుంటున్నారు. పెద్దయిళ్ళల్లో మసిలేవాళ్లకు అటువంటి చిన్నయింట్లో వుండటం కష్టమే మరి. కాని ఏంచేస్తాం. ఉద్యోగ రీత్యా అక్కడికొచ్చామాయె అనుకున్నాను.

నేను వెళ్ళిన వారం రోజులవరకు ఆ వూరంతా కొత్తగా కనిపించింది. ఎవ్వరూ స్నేహితులు పరిచయం కాలేదు. ఉదయం పది గంటలకు భోంచేసి ఆఫీసుకెళ్లి సాయంత్రం ఐదు గంటలకి యింటికొచ్చి, పేపరో లేకపోతే ఏ పత్రికో తిరగేస్తూ కూర్చునేవాడ్ని. ఎప్పుడైనా మనస్సు నిర్మలంగా వుంటే, ఏవో కథలు రాస్తుండేవాడిని.

ఆ విధంగా పదిహేనురోజులు గడిచాయి. అప్పటికి కొంతమంది స్నేహితులతో పరిచయమైంది. ముఖ్యంగా మాయింటి కెదురుగ్గావున్న కాలేజీ అబ్బాయిలతో బాగా స్నేహం ఏర్పడింది. వారు ప్రతిరోజు కాలేజీనుంచి రాగానే నాదగ్గరకొచ్చి వారి కాలేజీ విశేషాలు, లోకవిషయాలు, సినిమాలు, రాజ

యాలు, సాహిత్యం ఏదో ఒకదాని గురించి చర్చిస్తుండేవారు. వారిలో పరిచయమైన కొద్దిరోజుల్లోనే ఆ యిద్దరు విద్యార్థులయొక్క స్వభావాలను అవగాహనం చేసుకున్నాను.

ఒకరోజున నేను ఆఫీసునుంచి యింటికి పెందలాడే వచ్చి, దొడ్లోవున్న బావిదగ్గరకెళ్లి మొహం కడుక్కుంటున్నాను. ఇంతలో నావెనకనుండి ఏవో నవ్వులు వినపడ్డాయి ఎవరా అని అటు తిరిగి చూశాను. మాపక్కవాటాలో వుంటున్నవారి అమ్మాయి లనుకుంటాను. కిటికీదగ్గర నిలబడి దేన్నిగురించో చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. నిజంగా ఆ సమయంలో నాకెంతో సిగ్గనిపించింది. ఆ అమ్మాయిలు ఎందుకు నవ్వుతున్నారు? పొరపాటున గాని ఏదైనా తప్పుచేశానాని నాలో నేనే ఆలోచించుచున్నాను. నాకేం జవాబు దొరకలేదు. నాగురించి కాదేమో ననుకుంటూ తిరిగి కిటికీవంక చూశాను. ఒక అమ్మాయి కిటికీ వూచల్ని పట్టుకొని నావంకే చూస్తోంది, రెండో అమ్మాయి ఆమెకు కొంచెందూరంలో తల దువ్వుకుంటూ నిలబడింది. ఇద్దరు మంచి అందంగా వున్నారు. అందులో ఒక అమ్మాయి మరీ ఆకర్షణీయంగా తయారైంది. కోల మొహం, గులాబిరేకుల్లాంటి బుగ్గలు, నల్లటి కళ్ళు, ఉబికివస్తున్న వక్షోజాల వంపులు - మనిషి కొంచెం సన్నగా పొట్టిగావుంది. తెల్లటిలంగా, గులాబి రంగు వోణీ, ఊదారంగు జాకెట్టు ధరించింది. రెండో అమ్మాయికూడా ఈమె అంత అందగత్తె కాకపోయినా, మొత్తం మీద ఆమెకూడా బాగానేవుంది ఎటొచ్చి ఆ అమ్మాయికంటె ఈఅమ్మాయి కొంచెం నలుపు.

నేను అక్కడికివచ్చి పదిహేనురోజులయినా వారెవరో నాకు తెలియనే తెలియదు. పైగా ఆ యిద్దరమ్మాయిలను నేను ఎప్పుడు చూడనూలేదు. నేను ఎప్పుడైతే వాళ్ళను చూశానో సిగ్గుచేత పక్కకు తప్పుకున్నారు, నేను తొందరగా మొహం కడుక్కొని లోపల కొచ్చేశాను.

రాత్రి భోంచేస్తూ అమ్మను అడిగాను 'ఈ పక్కింటి వాటాలో ఎవరుంటున్నా ర'ని.

"ఒకప్పుడు బాగా డబ్బున్నవాడేరా, కాని కొంచెం ఖర్చుమనిషి. అంచేత ఉన్న ఆస్తి అంతా తగలేశాడు. ఇంకా ఏదో కొద్దిగా భూమివుందట - దానిమీద వచ్చే ఆదాయంతో బ్రతుకుతున్నారు" అని చెప్పింది అమ్మ.

"అయితే అతను ఏంచేస్తుంటాడు?"

"ఏంచేస్తాడు ? పనీపాటాలేకుండా తిరుగుతాడట"

"పిల్ల లెంతమందేమిటి?"

"ముగ్గురు. యిద్దరాడపిల్లలు, ఒక మొగకుర్రాడు. యిద్దరమ్మాయిలు పెళ్ళీడుకొచ్చారు. ఏమంటే ఏంలాభం అబ్బాయ్! అమ్మాయిలు ముత్యాల్లాంటి పిల్లలనుకో. పెద్దమ్మాయి-అదే కొంచెం ఎర్రగావుంటుందే నిజంగా ప్రతీపని తెలుసనుకో. ఎంతో కలుపుగోరుతనం వుంది. రోజూ నీవు ఆఫీసు కెళ్ళిన తర్వాత నాదగ్గరకొచ్చి కూర్చుంటారు. ఎంతో ముచ్చటగా మాట్లాడతారు. 'అత్తయ్యా' అని పిలుస్తారు. అదేమిటి నీవెప్పుడు వాళ్ళనాన్నతో మాట్లాడలేదూ?"

అమ్మ చెప్పిందంతా శ్రద్ధగావిన్నాను. లేదమ్మా! అతను నాకు కనిపించనే లేదు. సరే అతనుభార్య ఏమంటుంది?" అన్నాను.

"ఆమె ఏంచేస్తుందిరా! నెత్తీ నోరూ కొట్టుకుంటుంది. ఎదిగిన పిల్లలను యింట్లోపెట్టుకొని ఏతల్లి కూర్చుంటుంది? ఎక్కడైనా సంబంధాలు చూడమంటుందట. అతను అంతగా సంసారబాధ్యత పట్టించుకో డనుకుంటాను. పాపం ఆ పిల్లలు తండ్రిని గురించే అస్తమానుం చెపుతుంటారు"

"అలాగా - వాళ్ళు రావడంవల్ల నీకు కాలం గడుస్తుందిగా" అంటూ లేచి చేయికడుక్కొని గదిలోకి వెళ్లిపోయాను.

నెల గడిచిపోయింది. ఈ లోగా పక్కింటాయనతోకూడా స్నేహం కలసింది. నేనంటే ఎంతో ప్రేమగా మాట్లాడేవాడు. రోజూ నాదగ్గరకొచ్చి 'పేపరు న్యూస్ ఏమిటండి' అని అడిగేవాడు. అతనికి పేపరిచ్చి చదువుకోమనేవాణ్ని. ఒక్కొక్కరోజు యిద్దరం దేనిగురించో చర్చించుకొంటూ కూర్చునేవాళ్ళం. అతను ఎక్కువగా సంసార గొడవ చెవుతుండేవాడు. అదంతా వింటుంటే నాకేదో బాధగా వుండేది. "అయితే సత్యనారాయణగారూ ! అనవసరంగా కూర్చునితింటే లాభమేముంది? ఏదైనా వ్యాపారం పెట్టుకోరాదూ?" అని అంటుండేవాడిని.

"వ్యాపారం పెట్టాలంటేచాలా డబ్బు వుండాలిగా" అనేవాడు.

"మరి మీకేదో ఆస్తివుందట"

"కొద్దిగావుంది. దానితోనే అమ్మాయిలకు పెళ్లిచేద్దా మనుకుంటున్నాను"

"అలాగే చేయండి - సంబంధాలు వస్తున్నాయా ?"

"రెండు మూడు వచ్చాయి – కాని దగ్గర పేచీవచ్చింది. అయినా, నాదగ్గరున్న డబ్బుతో వడ్డీ వ్యాపారం చేస్తున్నాను"

"అదీ మంచిదేగా, ఏదో విధంగా అమ్మాయిల పెళ్లిమాత్రం చేసేయండి" అనేవాణ్ణి.

రోజులు వెళ్ళేకొద్దీ అతను నాకు ఆప్తబంధువులా అయిపోయాడు. నేనుకూడ నాకు తోచిన సలహాలు యిస్తున్నాను. ఎప్పుడన్నా డబ్బుకావలస్తే నాదగ్గర్నించి

పట్టుకెళ్తుండేవాడు. ఏదో బీదసంసార మని ఆ డబ్బుగురించి అంత వత్తిడి చేసేవాడిని కాదు.

వారమ్మాయిలుకూడా రోజ స్తమాను మాయింట్లోనే వుంటూ, అత్తయ్యా, అత్తయ్యా అంటూ ఏవో కబుర్లు చెపుతుండేవారు. నేను ఎప్పుడన్నా కనిపించినా ఇదివరకటిలా సిగ్గుపడటం మానేశారు. పెద్దమ్మాయిమాత్రం నన్ను ఎప్పుడుచూసినా అదోలా నవ్వుతుండేది. ఒక్కొక్కసారి నావంక తదేకధ్యానంతో చూస్తూ వుండిపోయేది. ఆ చూపే నాకు కోపాన్ని కలిగిస్తుండేది. ఆమె ఎందుకలా నవ్వుతుంది? ఎందుకు నావంక అలా చూస్తుంది? ఒకవేళ ఆమెకు అది అలవాటేమో అనుకొనేవాణ్ణి ఒక్కొక్క మారు ఏం పనిలేకపోయినా నా గది గుమ్మంముందుకొచ్చి పెద్ద పనివున్న దానిలా తిరుగుతుండేది. నేను ఆమె ప్రవర్తనంతా కనిపెట్టాను. కాని నేను ఆమెతో మాట్లాడలేదు. మాట్లాడాలనే వుద్దేశంకూడా నాలోలేదు.

ఆ రోజు ఆదివారం - ఆఫీసు లేదు. మధ్యాహ్నం భోంచేసి చావిట్లో కూర్చుని పేపరు చదువుకుంటున్నాను. అమ్మ మా పక్కింటివారింటికి ఏదో పిచ్చాపాటీ మాట్లాడటానికి వెళ్లింది. అది వైశాఖ మాసమేమో ఎండ చాలా తీవ్రంగా వుంది. ఆయింటిమీద కాకి ఈ యింటి మీద వాలడంలేదు రోడ్డుమీద జన సంచారం పూర్తిగా తగ్గిపోయింది. ఎప్పుడొచ్చిందో మా పక్కవాటాలోనివా రమ్మాయి నాకు తెలియదు. పేపరు మొహానికి అడ్డంగా వుండటంవల్ల ఆమె రాక నాకు తెలిసిందికాదు గాజుల చప్పుడైంది. ఎవరా అని చూశాను. నా ఎదురుగా ఆ అమ్మాయి నిలబడివుంది. చేతిలో ఏదో డబ్బావుంది. ఏదో వస్తువు కావలసి అమ్మగురించి వచ్చిందికాబో లనుకున్నాను. నేను అక్కడ వుండటం వల్ల వెనక్కు తిరిగి వెళ్లిపోబోయింది. ఆమె కేంకావాలో తెలుసుకుందామనే వుద్దేశంతో "ఎందుకొచ్చారు?" అని అడిగాను.

"అత్తయ్య వుందేమోనని" అంది తిరిగి వెళ్లబోయే ఆమె ఆగి.

"ఇంతక్రితమే పక్కింటివా రింటి కెళ్ళింది. ఏం కావాలి?"

"అత్తయ్యతో పనుండి వచ్చాను"

"అయితే కూర్చొండి-యిప్పుడే వచ్చేస్తుంది"

"అలాగే" అంటూ అక్కడేవున్న మంచంమీదకూర్చుంది. అలాకూర్చున్న ఆమె ఏంమాట్లాడకుండా గోడనున్న ఫొటోలకేసి చూస్తూంది.

"నాన్నగారు యింటిదగ్గర ఉన్నారా?" అని అడిగాను.

"నిద్రపోతున్నారు - ఏమయినా పనుందా?"

"ఏంలేదు-మీపేరేమిటి?"

"నాపేరా? నాగమణి"

"ఎంతవరకు చదువుకున్నారు?"

"థర్డ్‌ఫారం చదివాను. చెల్లి సెకండ్ ఫారంవరకే చదివి మానేసింది"

"అంటే?"

"నాతర్వాత ఆమెపేరు సత్యవతి. ఆ తర్వాత తమ్ముడు రామమూర్తి కాని ముద్దుగా 'బాబులు' అని పిలుస్తాం"

"చాలా చక్కనిపేరు మీది"

నేను తన్ను పొగుడుతున్నానను కొంది కాబోలు చిరునవ్వుతో "పేరులో ఏముంది లెండి" అంది.

"మీ రిక్కడ రావడం నాన్నగారేమైనా అనుకుంటారేమో"

"అసలు ఆయనేం ఇటువంటివేం పట్టించుకోడు. అనేకసార్లు మీమాటే చెపుతుంటాడు. మీరు చాలా మంచివారట. ఇంకా..." అంటూ ఆగిపోయింది.

"ఇంకా చెప్పండి?" అన్నాను నేను.

"నేను వెళ్తున్నాను. అత్తయ్య వచ్చినతర్వాత కన్పిస్తాను"

"ఇంతకూ మీరొచ్చిన పనేమిటి?"

"పంచదార కావలసి వచ్చాను"

ఆమెకు రోజూ అలా రావటం అలవాటైపోయింది. రోజుకొకసారి అవస్తువు కావాలి ఈవస్తువుకావాలని పట్టుకెళ్ళి మళ్ళీ ఎప్పుడో తెచ్చి యిచ్చేస్తుంది. ఈ పంచదార అర్థంటేమోనని వెదికి తీసుకొస్తానని చెప్పి లోపలికెళ్ళి పంచదార డబ్బా ఆమె ముందుపెట్టాను. ఆమె కావలసినంత పంచదార తీసుకొని 'వెళ్తానండి' అంటూ నా మొహంవంక చూసింది. 'అలాగె' అన్నాను పేపరు పైకితీస్తూ - ఆమె నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

ఆమె వెళ్లిన తరువాత ఆమెను గురించే ఆలోచించాను. ఎంత మృదువుగా నిస్సంకోచంగా మాట్లాడింది. అమ్మన్నట్లు ఆమెచాలా సర్దాగా కబుర్లు చెబుతుంది, నేను వచ్చినప్పటినుండి ఆమెచర్య కనిపెడుతూనే వున్నాను. నేనంటే ఎందుకో అంత అభిమానం?" అని అనుకొంటుండగా అమ్మవచ్చింది. ఆమె రాగానే నాగమణివచ్చి పంచదార పట్టుకెళ్లిన సంగతి చెప్పాను. అమ్మ ఏంమాట్లాడకుండా 'సరే' అంది. "వాళ్ళు అస్తమానం చేబదుళ్లకొస్తారు. ఏమీ లేనివాళ్లా?" అమ్మ నడిగాను.

"ఏముంటుందిరా! ఉన్న ఆస్తి పాడుజేశాడు. పైగా పెద్దసంసారం. నెలకు ఓ వందరూపాయిలుంటే గడుస్తుండట?

'ఆ సంగతి అతనిభార్య చెప్పిందా?'

"అవును ఇంట్లో బియ్యంలేవు అడదాన్ని నేనేంచేయగలను. ఈ వేళ చెప్పి నసరుకు నాలుగు రోజులగ్గాని తీసుకురారు. ఇంట్లోచూస్తే పిల్లలు. అటువంటి మొగాళ్ళతో ఎలా సంసారం చేయడమో తెలియటం లేదండిరా?"

"అవునే అమ్మా! అతనుమాత్రం ఏంచేస్తాడు డబ్బులేని పరిస్థితుల్లో?"

"అందుకేగా చేబదుళ్ల కొస్తుంటారు" అంటూ చాలా బాధపడింది అమ్మ.

వారి సంసారం చూస్తుంటే నాకెంతో జాలికలిగింది " ఆ అమ్మాయిలకు పెళ్ళిళ్ళు అయిపోతే చాలా సంతోషించేవాడ్ని" అన్నాను.

"నిజమేరా-పెద్దమ్మాయికి నేనంటే ఎంత ప్రేమనుకున్నావు? ఇంక నీవంటే వేరే చెప్పక్కర్లేదు. ప్రొద్దుట లేచింది మొదలు సాయంత్రందాకా నిన్నే తలుస్తుంది బావ కాఫీత్రాగేడా? అత్తయ్యా! బావ చాలా మంచివాడే—ఒక్కొక్కసారి నీవేదైనా విచారంగా వుంటా వనుకో. నాదగ్గరకొచ్చి బావ ఎందుకలా వున్నాడో కనుక్కో అత్తయ్యా అని వేధించేస్తుంది"

అమ్మ మాటలు విన్నతర్వాత నాలో నేనె నవ్వుకున్నాను. "అయితే కోడలంటే నీకంత ప్రేమన్నమాట?" అనడిగాను.

"ఎవడు చేసుకుంటాడో గాని, వాడు చాలా సుఖాలు పొందుతాడు"

"మరి చిన్నమ్మాయి ఎటువంటిదే?"

"పెద్దదానంత కలుపుగోలుతనం లేదు. చాలా సిగ్గుగలపిల్ల"

"మహా మంచికోడళ్లనే సంపాదించావు" అని నేను అంటుండగా మళ్లీ నాగమణి గుమ్మందగ్గరకొచ్చి "అత్తయ్యా?" అని పిలిచింది. "వస్తున్నాను మణీ!" అంటూ అమ్మ ఆమెదగ్గరకెళ్లి చేత్తో ఏమిటో పట్టుకొచ్చి "తీసుకోరా" అందీ.

"ఏమిటది?" అని అడిగాను.

"ఫలహారం - నాగమణి చేసిందట"

"నాకు వద్దమ్మా! నువ్వుతిను"

"తప్పు-ఎంతో ప్రేమతో తెచ్చిపెట్టింది వద్దు అనకూడదు. నువ్వు తినకపోతే బాధపడుతుంది"

"బాధపడటం దేనికి?" అంటూ మళ్లా గుమ్మంవంక చూశాను. గుమ్మం పక్కగా ఎవరో నిలబడినట్లుగా గమనించాను. మా సంభాషణంతా వింటూ నాగమణి అక్కడే నిల్చుంది.

"మీకోడలు యింకా అక్కడే నిలబడివుంది" అన్నాను. ఆమాటవిని నాగమణి గబగబ వెళ్లిపోయింది.

## 2

మూరొకనెల గడిచింది. ఆ అక్కచెల్లెళ్లు యిద్దరూ మాయింట్లో వాటిలా మసలుతున్నారు. అమ్మకు ఆ కుటుంబమంటే ఒకవిధమైన వాత్సల్యం ఏర్పడింది. ఆ అమ్మాయిలను కన్నబిడ్డల్లా చూసుకొనేది. ఏవైనా పండగలువస్తే మా యింట్లోనే భోజనం చేసేవారు. నేను మాత్రం వారితో మాట్లాడటానికి అంత యిష్టపడేవాడిని కాదు. వారు నాతో మాట్లాడటానికి చాలా కుతూహల పడుతుండేవారు. ఏవిధంగా నైతేనేం ఆనందంగా కాలం గడిచిపోతుంది.

ఆ రోజు నేను ఆఫీసునుంచి యింటి కొచ్చాను. వీధి గుమ్మంలో ఆ యిద్దరమ్మాయిలు నిల్చుని ఎవరికోసమో ఎదురుచూస్తున్నారు. వారు నన్నుచూడగానే తొందరగా అమ్మదగ్గరకొచ్చి ఏదో చెప్పి గోడచాటుకెళ్ళి నిలబడ్డారు. నేను యింట్లోకి ప్రవేశించగానే అమ్మ నాదగ్గర కొచ్చి "బాబులుకి జబ్బుచేసిందిరా అబ్బాయ్" అంది. ఎప్పుడైతే ఆ మాట విన్నానో 'నాగుండె ఆగినంత' పనైంది. ఆ ప్రొద్దుటే నేను ఆఫీసుకెళ్లేముందు నా దగ్గర కొచ్చి ఎన్నో కబుర్లుచెప్పిన బాబులికి యింత త్వరలో ఆలాముంచుకొస్తుందని ఎవరనుకుంటారు?

"జబ్బేమిటమ్మా! ఇప్పుడెలావుంది?" అన్నాను.

"జ్వరంనాయునా! వళ్లు వేడిగా కాలిపోతుంది. మూసినకన్ను తెరవడం లేదు" అంది అమ్మ.

మందు ఏంవేశారు? డాక్టరొచ్చాడా?

"ఏమందు వాడటంలేదు. సిన్న సత్యనారాయణ ఏదో ఊరువెళ్ళాడట. యిప్పటిదాకా రాలేదు. పాపం పిల్లలు హడలిపోతున్నారు. తల్లిసంగతి వేరే చెప్పనక్కర్లేదు"

"ఎంత పొరపాటు జరిగింది"

"అబ్బాయ్! నీవెళ్ళి ఎవరినైనా డాక్టర్ని తీసుకురా'

నేను అక్కడకువచ్చి రెండునెలలైంది ఏ డాక్టరు పరిచయంకాలేదు. సాటి మానవులు కష్టాల్లోవుంటే వారికి సహాయంచేయడం ప్రతీ మానవుని విధ్యుక్తధర్మం. ఒక్క ఆలోచనతట్టింది. మాఆఫీసులో నాస్నేహితుడొకడున్నాడు. ఆయన దగ్గిరకెళ్లి చెపితే ఏదైనా సహాయం చేస్తాడేమో ననుకుంటూ "అలాగేనమ్మా! యిప్పుడే వెళ్ళి తీసుకొస్తాను" అన్నాను.

అమ్మకళ్లు ఒక్కసారి ఆనందంతో మెరిసాయి. "తొందరగా వెళ్లు బాబూ!" అంది.


నేను వెంటనే నాస్నేహితుని యింటి కెళ్లి జరిగిన సంగతంతా చెప్పాను.

అతడుకూడా విచారిస్తూ ఒక డాక్టర్ని నాకు పరిచయం చేశాడు ఆయన్ని వెంటబెట్టుకొని యింటికొచ్చాను

డాక్టర్ అబ్బాయివున్న గదిలొకెళ్ళి పరీక్షచేస్తున్నాడు. నాగమణి గదిలో ఓమూలగా నిలబడి డాక్టరడిగిన దానికి జవాబులు చెప్తుంది బయట సత్యవతి భయంతో నిలబడింది. నేనుమాత్రం లోపలకెళ్ళకుండా వీధి గుమ్మంలోనే వుండిపోయాను. డాక్టరికి సమాధానాలు యిస్తుందన్నమాటేగాని నాగమణి నేను బయటవున్నానని కాబోలు ఏమిటో చెప్పాలని ప్రయత్నంచేస్తుంది. నేను అది కనిపెట్టి ఏం పరవాలేదని చేతితో సైగచేశాను. ఇంతలో డాక్టరు నన్ను పిలిచాడు. తప్పదనుకుంటూ లోపల కెళ్ళాను. నేను వెళ్ళినవెంటనే నాగమణి అక్కడ్నించి బయటి కెళ్ళిపోయింది.

"అబ్బాయికి జ్వరం చాలా తీవ్రంగా వుంది. టాబ్లెట్సు వాడాలి" అన్నాడు. డాక్టర్.

"అయితే ప్రస్తుతానికి ఏం మందు అవసరంలేదా?" అన్నాను.



"ఎందుకైనా మంచిది. ఓ ఇంజక్షన్ యిద్దాం." అంటూ కాగితంమీద రాసి చ్చాడు డాక్టర్.

నేను తొందరగా యింజక్షన్ బుడ్డి తీసుకొచ్చాను. డాక్టర్ దాన్ని చూసి "పరవాలేదు. తిరిగి ప్రొద్దుట కనిపిస్తే మందుయిస్తాను. అంతకు ఎక్కువగా వుంటె రాత్రికి రా" అని చెప్పి వెళ్లి పోయాడు.

డాక్టర్ వెళ్ళినతర్వాత బాబులు వంటిమీద చేయివేసి చూశాను వళ్ళు వేడిగా కాలిపోతోంది. నెమ్మదిగా లేపాను. అతను ఏం పలకలేదు. నిద్ర పోతున్నాడనుకొని బయిటకువచ్చి "నాగ మణీ!" అని పిలిచాను.

"ఎందుకు బావా?" అంది తలుపు పక్కనుంచి.

బావా అని నా ఎదురుగ్గా ఎప్పుడు పిలవలేదు. అంతక్రితంవరకు అండి అనే ఆమె అమాంతంగా ఏకవచనం ప్రయోగించడంలో గల అర్థ మేమిటో తెలియలేదు. "నా అవసరమైతే కబురు చేయి" అంటూ నా గదిలోకి వచ్చేశాను.

నేనొచ్చిన అరగంటకే నాగమణి మా అమ్మదగ్గరకొచ్చి "మాకేదో భయంగా వుందత్తయ్యా!" అంది.

"భయం దేనికమ్మా! డాక్టరు వచ్చా రుగా!" అంది అమ్మ.

"ఏమో అత్తయ్యా! నాన్నచూస్తే యింటిదగ్గరలేడు - మేమా ఆడవాళ్ళం బావగనక ఈ సహాయం చేయకపోతే ఏమైయుండేవాళ్లమో! బావకి నమస్కా రాలని చెప్పు అత్తయ్యా" అంది.

"మణీ! నీవు వట్టి పిచ్చిపిల్లవు. కష్టాల్లో ఒకరికొకరు సహాయం చేసుకోక పోతే ఎలాగు? అబ్బాయి మనస్సులో ఏంకష్టంపెట్టుకోడు. కావాలంటే రాత్రికి బాబులుదగ్గిర పడుకోమంటాను" అంది అమ్మ.

"వద్దత్తయ్యా! మళ్లా అదొకశ్రమా? యిప్పటికే చాలా శ్రమపడ్డాడు. ఏదైనా పనుంటే పిలుస్తా"

"సరేలే అమ్మ ఏంచేస్తుంది?"


"తమ్ముడుదగ్గర వుంది"

"ఏం విచారించవద్దను. తగ్గి పోతుందిలే"

"అంతా భగవంతుని దయ అత్తయ్యా!"

నేను అదేసమయంలో అక్కడికి వెళ్ళాను. నన్నుచూసి చేయెత్తి నమస్క రించి వెళ్లిపోయింది నాగమణి. ఇంతకీ నేనేంచేసానని ఆమె అలాగచేసింది. నా కెంతో బాధనిపించింది.

(ఇంకా వుంది)



# ఆమె జీవితం

రచన:
"స్నేహశ్రీ"

రాత్రి పది గంటలవరకు పేపరు చదువుతూ కూర్చున్నాను. పక్క గది లోంచి బాబులుయొక్క కలవరింతలు వినబడుతూనే వున్నాయి. ఒక్కొక్క సారి గట్టిగా ఏదో బాధతో మూలుగు తుండేవాడు. ఆ జ్వరంయొక్క లక్షణాలు అలాగే వుంటాయనుకొని పడుకోడానికి ప్రక్కమీద నడుంవాల్చాను.

ఇంతలో 'అత్తయ్యా, అత్తయ్యా' అంటూ దొడ్డితలుపు కొట్టారు. నేను తొందరగా లేచివెళ్లి తలుపుతీశాను. నా ఎదురుగ్గా సత్యవతి యేడుస్తూ నిలబడింది. ఏం చెప్పడానికి ఆమెకు నోరు రావడంలేదు.

"తమ్ముడికి ఎలావుంది సత్యవతీ!" అనడిగాను ఆతృతగా.

"అమ్మ మిమ్మల్ని ఓసారి రమ్మంటుంది" అంది సత్యవతి.

"ఏం, ఎక్కువగా ఉందా? అయితే పద" అని ఆమె వెనకాలే బాబులున్న గదిలోకి వెళ్ళాను. మంచం మీద బాబులు ప్రక్కలో కూర్చున్నారు నాగమణి తల్లీను! నన్నుచూడగానే పైకి లేచి అబ్బాయిపరిస్థితి చాలా ప్రమాదంగా వుంది బాబూ!" అంది తల్లి.

బాబులుముఖంమీదచేయివేసిచూసి 'మాత్రలు వేసారా?' అని అడిగాను.

"రెండు వేశాం" అని జవాబు చెప్పింది నాగమణి.

"కొంచెం మగతగావున్నాడు ఇప్పుడు డాక్టర్ అనవసరం. ఈరాత్రికి బాబులు దగ్గర నేను వుంటాను — మీరు వెళ్లి పడుకోండి" అన్నాను.

"అక్కర్లేదు! మీరు వెళ్లండి" అంది నాగమణి.

నేనేం సమాధానం చెప్పకుండా అలాగే నిలబడిపోయాను.

"పోనీలే మణీ! ఆయనుంటే ధైర్యంగా వుంటుందిగా" అంది తల్లి. వెంటనే నాగమణి నా ముఖంవంక చూసింది. సరేలే అన్నట్లుగా బుర్ర నూపాను. తర్వాత వారిద్దరు గదిలోంచి వెళ్ళిపోయారు.

ఆరాత్రి ఎలాగో గడిచింది. ఆ మర్నాటి ప్రొద్దుట మరల డాక్టరి తీసుకొచ్చాను. మరొక ఇంజక్షన్ యిచ్చి వెళ్లిపోయాడు. రాత్రికంటె కొంచెం కులాసాగా వున్నట్లు కనిపించాడు బాబులు.

ఆరోజు ఆఫీసుకి సెలవు పెడదామనుకున్నాను! 'మేమంతా వున్నాంగా! బాబులుకి ఏం పర్వాలేదు' అంది అమ్మ. నేను మామూలుగా పది గంటలకి ఆఫీసు కెళ్లిపోయాను. ఆఫీసులో పనిచేస్తున్నానన్నమాటే గాని, బుర్ర సరిగా పనిచేయడం లేదు. నా మనస్సంతా బాబులుమీదే వుంది. ఎలాగున్నాడో అని విచారించాను. అక్కడికి మనస్సొప్పక మధ్యాహ్నం యింటికొచ్చాను. నేను బాబుల్ని చూసి వెళ్లిపోతుండగా నాగమణి నాతో ఏదో చెప్పాలని గుమ్మందగ్గరకొచ్చి సిగ్గుచేత బుర్ర దించుకొని నిలబడింది. అది గమనించి "ఏం మణీ! ఏమైనా కావాలా?" అనడిగాను.

"మాత్రలు అయిపోయాయి" అని ముఖాన్ని మరొకవైపుకు త్రిప్పుకుంది.

"అయిపోతే మళ్లా తెద్దాం. దానికి సిగ్గుపడతావేం?" అన్నాను.

"బావా! నీరుణం ఏలా తీర్చుకుంటామో గాని—తర్వాత ఆమెకంఠం డుద్ధమైంది.

"ఏడవకు మణీ! యింతమాత్రానికే బేలాపడితే ఎలా? నాన్నగాని ఈ వేళ వస్తారేమో!" అంటూ వెళ్లిపోయాను.

సాయంత్రం అఫీసునుండి యింటి కొస్తూ మాత్రలు తీసుకొచ్చాను. వాటిని నాగమణికిస్తూ 'నాన్నరాలేదా' అనడిగాను.

"రాలేదు"

"తమ్ముడి కెలావుంది ?"

"మీ దయవల్ల కులాసాగానే వున్నాడు" అని వెళ్ళిపోయింది.

రాత్రి భోంచేస్తుంటే అమ్మ అంది "నాగమణికి నిజంగా ఎంత ఓర్పురా. అమ్మకంటె ఎక్కువగా తమ్ముడి గురించి పరితపించిపోయిందనుకో" అని.

ఏమిటోగాని అమ్మ ఎప్పుడుచెప్పినా నాగమణిగురించే పొగుడుతుంది. సత్యవతిమాట అసలు ఎత్తనే ఎత్తదు. దానిక్కారణమేమిటో నేను వూహించుకోలేకపోయాను.

"అవును తెలుస్తుందిగా అమెసేవ" అన్నాను,

"ఇంకా ఇంజక్షన్లు యివ్వాలన్నారా డాక్టరు ?"

"రేపుకూడా యిస్తారట"

"పోనీలే పాపం వాళ్ళసంసారం చూస్తుంటే నాకు కడుపు తరుక్కుపోతుందనుకో. సత్యనారాయణ అటువంటివాడయ్యాడు. యింట్లో ఏంలేకుండా ఎక్కడో డబ్బుతెస్తాననిచెప్పి వెళ్ళాడట. రెండురోజులైంది ఇంకా రానేలేదు. ఏమనుకుంటున్నాడా పెద్దమనిషి ? యిక్కడ పిల్లలు ఏమైపోతారనుకున్నాడు? విన్నావా రాత్రి వారు వంటచేసుకోలేదట ' అంది అమ్మ.

"నీ కెలాతెలిసింది?"

"అమాత్రం గ్రహించలేనట్రా! అంచేతే ప్రొద్దుట దగ్గరుండి కుంపటి రాజేయించాను"

అమ్మ అలా చెప్తుంటే నాగుండెల్లో బరువుగా తోచింది. భోజనం సహించలేదు. 'ఇంక నాకు ఆకలిలేదమ్మా!' అని లేచి వెళ్ళిపోయాను.

నాగదిలోకెళ్లి పడుకున్నాను. నిద్ర పట్టలేదు ఆ సంసారంగురించే నా ఆలోచనలు. అందులో నాగమణివిషయంలో ప్రత్యేకంగా ఆలోచిస్తుండేవాణ్ని. ఆమె మనస్తత్వం నాకేం తెలియడంలేదు. తండ్రిచూస్తె అలా తయారయ్యాడు. భగవంతుని లీల చాలవిచిత్రం ఒకనాడు ఎంతో గొప్పగా బ్రతికిన అ కుటుంబం ఈనాడు అలా విచ్ఛిన్నమైపోయింది. మనస్సేం బాగాలేక ప్రక్కమీద అటు ఇటు దొర్లుతున్నాను. అమ్మ వచ్చి "బాబుల్ని పలకరించావా అబ్బాయ్?" అనడిగింది.

"లేదమ్మా! వెళ్లిరానా?" అన్నాను.

"వెళ్లి చూసిరా పాపం" అంది.

మంచంమీదనుంచి లేచి బాబులు దగ్గర కెళ్ళాను. ఆ గది గుమ్మందగ్గర నాగమణి, సత్యవతి కూర్చుని మాట్లాడుకుంటున్నారు. నేను వెళ్లడంతోటే "రండీ బావగారూ!" అంది నాగమణి పక్కగా తప్పుకుంటూ.

"బాబులు నిద్రపోతున్నాడా ?" అన్నాను.

"యిప్పుడే కునుకుపట్టినట్లుగావుంది"

"లేపడం ఎందుకు ప్రొద్దుటవస్తాను. మందు వేస్తున్నారా?"

"ఆఁ వేస్తున్నాం. అలా కూర్చొండి"

ఇంక నాకేం మాట్లాడాలో తెలియలేదు. వెనక్కుతిరిగి వెళ్ళబోయాను. వీధి గుమ్మంలో సత్యనారాయణ ఎదురయ్యాడు. నేను వారింట్లోంచి రావడం ఆతనికి ఆశ్చర్యం కలిగించింది. తెల్లబోయి నావంక చూస్తున్నాడు. 'నమస్తే' అన్నాను ప్రతి నమస్కారం చేసి యింట్లోకి వెళ్ళిపోయాడు.

ఒక పావుగంట గడిచిన తర్వాత సత్యనారాయణ నాదగ్గరకొచ్చి "మీరు చాలా శ్రమపడ్డారుట. అందుకు నా నమస్కారాలు" అన్నాడు.

"ఇందులో శ్రమేముంది ? ఇంతకీ మీ రెక్కడికెళ్ళారు?" అన్నాను.

"డబ్బు రావలసివుంటేను మా బంధువులయింటి కెళ్లాను"

"వెళ్ళి భోంచేయండి. తర్వాత మాట్లాడుకుందాం"

"ఏడాక్టర్ని తీసుకొచ్చారు?"

"డాక్టర్ సుబ్బారావుగార్ని" అయనైనా నాకు తెలియదండి. ఓ మిత్రుని ద్వారా......"

"అవునుమరి. ఈ వూరొచ్చి ఎంతో కాలం అవలేదుగా! నిన్న మందులకు డబ్బేమయింది?"

"అవిషయాలన్ని ప్రొద్దుట మాట్లాడుకుందాం"

"మీకు చాలా కష్టంకలిగించానుసుమండి?"

"కష్టమేముంది? ఒకయింట్లో వుంటున్నప్పుడు ఒకరికొకరు సహాయం చేసుకోకపోతే ఎందుకు? మీరు వెళ్ళండి" అన్నాను.

ఆయన ఎంతగానో నన్ను అభినందిస్తూ వెళ్ళిపోయాడు.

ఆ తరువాత నాల్గురోజులకి బాబులు జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. పత్యం తీసుకొని మామూలుగా తిరుగుతున్నాడు. ప్రతిరోజు బడి వదలగానే నాదగ్గరకొచ్చి ఏవో కబుర్లు చెబుతుండేవాడు ఒక రోజున పుస్తకాలు తెచ్చుకొని చదువు చెప్పమన్నాడు. అలా అడగటానికి కారణం లేకపోలేదు. రోజూ బాబులు నాదగ్గరకొచ్చి కూర్చోడం నాగమణి చూస్తుండేది. ఒకరోజు తమ్ముణ్ణిపిలిచి

'బావదగ్గర చదువుకోరా' అందట. వాడు వెంటనే 'అక్క మీదగ్గర చదువుకో మంది' అని చెప్పాడు. 'నేను వట్టినే చదువుచెప్పనని మీ అక్కతో చెప్పరా' అన్నాను. వాడు ఆసంగతి ఆమెతో చెప్పినట్లున్నాడు. నాకు వినబడేలా 'వారిని వూరికినే చదువుచెప్పమన్నది ఎవరు? తర్వాత ఫీజు చెల్లిస్తాననరా బాబులూ!'' అంది.

ఆ మాటవిని నవ్వుకున్నాను. అప్పటి నుంచి బాబులుకి చదువు చెప్పడం మొదలెట్టాను, అలా ఆ అబ్బాయికి చదువుచెప్పడం, ఆయింటివారితో చనువుగావుండటం మాయిం పెదురుగావున్న కాలేజీమిత్రుల కిద్దరికీ అసలాయగా వుండేది. వారు నాతో 'చాలా అదృష్ట వంతుడవోయ్. పోగొట్టుకోకు చాన్సు' అనేవారు. వారు అలా అన్నప్పుడు వారికి తగిన బుద్ధిచెప్పా లనుకొనేవాడిని. పోనీ వాళ్లేదో అమాయకంగా అనుకొంటుంటే మనకెందుకని ఏం మాట్లాడేవాణ్ణి కాదు.

ఆరోజు సాయంత్రం నేనూ కాలేజీ మిత్రులు భాస్కరరావు రామారావు ఏదో విషయం మాట్లాడుకుంటున్నాం. బాబులు ఎందుకో నాదగ్గరకొచ్చి తిరిగి వెళ్ళిపోయాడు. ఆ విధంగా రెండుసార్లు జరిగింది. ఏదో ఉద్దేశంతో తిరుగుతున్నా డని గ్రహించి 'బాబులూ! ఏంకావాలి?' అన్నాను. వాడు పెద్దరహస్యంగా నా చెవిలో 'అక్కయ్య అర్జంటుగా రమ్మంది' అని చెప్పాడు.

"ఎందుకు?" అన్నాను నేను.

"నాకేంతెలుసు? చాలా తొందరట'' అంటూ కంగారుగా పరుగెత్తాడు బాబులు.

ఆ మాటకు ఆ యిద్దరు మిత్రుల ముఖాలు అదోలా మారాయి. "మా కొంచెం పనుంది. రేపు మాట్లాడుదాం'' అని వెళ్ళిపోయారు.



నాకు నాగమణిమీద కోపం ముంచు కొచ్చింది. సిగ్గులేకుండా నలుగురిలో వున్నప్పుడు పిలుస్తుందా? పెళ్లిగానిపిల్ల అలా సంచరిస్తె లోకమంతా ఏమను కుంటుంది? తల్లికూడా ఎలా వూరు కుంది? నేను వెళ్ళకుండా అక్కడే కూర్చుండిపోయాను.

కొంతసేపటికి బాబులు మళ్ళా వచ్చాడు. కోపంతో రానని చెప్పమన్నాను. వాడు బిక్కమొహం వేసుకొని వెళ్లిపోయాడు. నేను ఏంతోచక పత్రికచదువుతూ చావిట్లో కూర్చున్నాను. నాగమణి అమ్మదగ్గరకొచ్చి కూర్చుని నా వంక చూసింది. నేను ఆమెనుచూసి చాలా కోపంగా నా దృష్టిని పత్రికమీదకి కేంద్రీకరించాను. ఏమనుకుందో ఐదు నిమిషాలు అక్కడేవుండి తిరిగి వెళ్ళిపోయింది.

ఆమెవెళ్లిన పదినిమిషాలకి బాబులు చేత్తో చిన్న కాగితం పట్టుకొచ్చి నాకిచ్చాడు. ఏమిటని ఆతృతగా చదివాను. 'బావా! నేను ఏదైనా పొరబాటుచేస్తే క్షమించు' అని రాసుంది.

ఆమె రాసింది చదువుకొని నాలో నేనే బాధపడ్డాను. అనవసరంగా ఎందుకామె మనస్సు నొప్పించేనాని విచారించాను. వెంటనే లేచి బాబులుతో వారింటి కెళ్ళాను. బాబులు సరాసరి నన్ను ఓ గదిలోకి తీసుకెళ్ళాడు. అక్కడ టేబుల్ మీద ఏవో ఫలహారాలు పెట్టివున్నాయి. యిందుకోసమా నన్ను పిలిచింది అనుకొని 'యిప్పుడు నాకేంవద్దు బాబులు' అంటూ బయటకొచ్చేశాను.

'' అంతకోప మెందుకుబావా? మేం ఏమైనా తప్పుచేశామా?'' అంది తలుపు చాటునుంచి నాగమణి.

''తప్పేంచేస్తారు, నాకు ఆకలిగా లేదు'' అన్నాను,

"అవును మాలాంటివారి యింటి దగ్గర ఎలా తీసుకుంటారు" అంది.

ఆమాటకు నాకు కొంచెం కష్టంకలిగింది. ఎంత తొందరపాటుగా మాట్లాడింది. ''నా కటువంటిభేదం లేదుమణీ! నీవంత పట్టుబడితే తప్పక తీసుకుంటాను" అని తిరిగి గదిలోకివెళ్ళి వాటిలో కొన్ని ఫలహారాలు తీసుకొని నాగదిలోకి వచ్చేవాను. ఆ తర్వాత అమ్మ కూ్కడా ఫలహారం తీసుకొచ్చియిచ్చింది నాగమణి. ఏవిధంగా చూసినా ఆమె యొక్క మనస్సు నాకేం అర్థంకావడం లేదు. చాలాసార్లు ఆమెనుగురించే ఆలోచిస్తూ కాలం గడిపేవాడ్ని.


(ఇంకా వుంది)


# సిఫిలినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు, మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, నలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంథి, తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్ల మూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణపరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును. 20 పూటలమందు రూ. 3=50 న.పై.

ధనలక్ష్మి అండ్ కో.,

త. పె. నం. 1376, మద్రాసు-1.



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

## 3

క్రొత్తలోకన్నా నాగమణి చనువుగా మాట్లాడడం మొదలెట్టింది. ప్రతీ రోజు ఏదో ఒకవేళ నాదగ్గర కొస్తుండేది. నేనుకూడా మరొక దురుద్దేశాన్ని మనస్సులోనికి రానీయకుండా ఆమెతో కబుర్లు చెప్పేవాడిని - కాని అక్కడికి వచ్చిం తర్వాత నేను గ్రహించింది ఒక్కటే! అది నాగమణికి సత్యవతికి వున్నభేదం. నాగమణి ఎంత సర్దాగా మాట్లాడేదో, అంత విరుద్ధంగా ప్రవర్తిం చేది సత్యవతి. ఆమె ఎప్పుడైనా మా యింట్లోకివస్తే నాతో మాట్లాడటానికే సిగ్గుపడుతుండేది. నేనేదైనా వేళాకోళం చేస్తె పిచ్చిదానిలా నవ్వుకొనేది.

ఎలాగైతేనేం వారిద్దరు మాయింటిలో ఒకరిలా అయిపోయారు, నేనంటే చాలా అభిమానం కనబరుస్తుండేవారు. ఒకరోజు నేను అఫీసునుంచి యింటికి రాగానే అమ్మ నాదగ్గరకొచ్చి 'అబ్బాయ్! నాగమణీవాళ్లూ సినిమాకు వెళ్తారట' అంది.

"ఏం, నీవుకూడా వెళ్తావా?

"నేను వెళ్ళడమేమిటి? నీవే తీసుకెళ్ళాలి"

నాగమణితో సినిమాకివెళ్ళడం నా కిష్టంలేదు. "నాకీరోజు చాలా పనుందమ్మా! మీరు వెళ్లిరండి" అన్నాను.

"అలాగంటే ఎలారా? నాగురించి కాదనుకో. వాళ్లకోసమైన తీసుకెళ్లు నాగమణి సినిమా చూసి చాలా కాలమైందట. ప్రొద్దుట నీవు ఆఫీసుకెళ్లిన తర్వాతవచ్చి ఈవేళ సినిమాకివెళదాం అత్తయ్యా. చాలా మంచి ఆట అని అంది"

నాగమణి ఉద్దేశాన్ని గ్రహించడానికి నాకెంతోసేపు పట్టలేదు. నాతో సినిమాకు వద్దామనే అభిప్రాయంతో అమ్మను ప్రోత్సహించింది "వాళ్ళనాన్న తీసుకెళ్లడేమిటే?" అన్నాను.

"ఏమో! అతనినడత నాకేం అర్థం కావడంలేదు. మళ్ళా నలుగురుపిల్లల తండ్రి. సంసారమంటె బొత్తిగా శ్రద్ధ లేదేమిటి? ఎప్పుడన్నా సినిమాకు తీసుకెళ్ళమని అడిగితే ఎవరితోటన్నా వెళ్ల మంటాడట. పాపం ఏంచేస్తారు తండ్రి అటువంటివాడాయె. లే మరి భోంచేద్దువుగాని" అంటూ లోపలికెళ్లింది. అమ్మ.

సరిగా ఆరుగంట లయ్యేటప్పటికి నాగమణి, సత్యవతి అందంగా ముస్తాబై అమ్మదగ్గరకొచ్చి "నడిచి వెళ్లిపోదాం అత్తయ్యా!" అన్నారు. "నడిచెందుకు? బావ బండితీసుకొస్తాడు" అంది అమ్మ. వెంటనే నేనేవెళ్ళి బండి తీసుకొచ్చాను. నలుగురు ఆ బండిలోనే ఎక్కాం. ముందుగా ఆ అక్కచెల్లెళ్లు యిద్దరూ, మధ్యన అమ్మా, ఆఖరున నేను సర్దుకూర్చున్నాం. బండిలో వున్నంతసేపు నాగమణి ఏదో చెప్పాలని నా ముఖం వంక చూచేది. సత్యవతిమాత్రం బయటికిచూస్తూ కూర్చుంది. అమ్మ ఆ వూరు విశేషాలు అడగటం ప్రారంభించింది. నేను నాగమణియొక్క ఉద్దేశాన్ని గ్రహించాను గాని, 'ఏంకావాలి' అని అడగలేకపోయాను.

హాలుదగ్గర బండి ఆగింది. నలుగురికి టికెట్లు నేనే తీశాను. హాల్లోకెళ్ళి కూర్చున్నాం. ఆచిత్రం ఏదో పురాణకథ. చాలా పద్యాలతో విసుగెత్తిపోతుంది. నేనేదో ఆలోచిస్తూ చిత్రం చూస్తున్నాను. నాగమణికూడా ఒక్కొక్కసారి నావంక చూసి మళ్ళా దృష్టిని బొమ్మవైపుకు ప్రసరిస్తుండేది. అమ్మా, సత్యవతి మంచి శ్రద్ధగా చిత్రాన్ని చూస్తున్నారు.

ఆట అయిపోయింతర్వాత బయటికొచ్చి బండికోసం చూస్తున్నాను. "బండి ఎందుకత్తా? మనయిల్లు యిక్కడికి

చాలా దగ్గర నడిచే వెళ్లిపోదాం" అంది నాగమణి.

"సరే" అయితే పదండి" అంది అమ్మ.

అందరం నడిచి బయలుదేరాం- త్రోవలో అమ్మ ఆ చిత్రంగురించి ఏమి టేమిటో చెప్పేస్తుంది. నాగమణి ఊ కొడుతూ కొన్నికొన్నిచోట్ల ఆమెకు వివరంగా బోధిస్తుంది. ఆఖరున నాకు వినబడేలా "చిత్రం ఎలాగుందే చెల్లీ!" అంటు.

"చాలా బాగుంది" అని సమాధానమిచ్చింది సత్యవతి.

"నాగమణీ! నీకు నచ్చలేదా?" అనడిగింది అమ్మ.


"నాకేం బాగాలేదత్తయ్యా! అస్తమాను పద్యాలతో విసుగెత్తిపోయింది. బావకెలావుందో మరి?" అంది.

"నీకెలావుందో, నాకు అలాగేవుంది. అమ్మలాటివారికి బాగా నచ్చుతుంది కదూ?" అన్నాను నేను.

"అవునురా మాక్కావలసింది భక్తీ ముక్తీను. మీకెందుకు బాగుంటాయి" అన్నది అమ్మ. కాని ఆరోజు నాగమణి ముఖంలో సంతోషం కన్పించలేదు. కారణమేమిటో నాకు తెలిసిందికాదు. ఎలాగైతేనేం యిల్లుచేరాం. నాగమణి నావంకచూస్తూ "లోపలికి వెళ్తాం అత్తయ్యా?" అంది. వెళ్లమన్నట్టుగా తలూపాను. వారక్కడ్నించి వెళ్ళిపోయారు.

వారెళ్లినతర్వాత లోపలికొచ్చి పడుకున్నాను. నిద్రపట్టలేదు. బుర్రంతా ఏదో ఆలోచనలు. పొరపాటునగాని నాగమణి నన్ను ప్రేమిస్తుందా? లేకపోతే నేనంటే ఎందుకంతప్రేమ? నేను మాట్టాడకపోయినా నాతో మాట్లాడటానికి ఎందుకంత కుతూహలపడుతుంది? నేను బాధపడితే ఆమెకూడా ఎందుకు బాధపడాలి? అయినా ఆమె ప్రేమించినంత మాత్రాన నేను ప్రేమిచడం లేదుగా! పెళ్లిగానిపిల్లతో మాట్లాడటమే పొరపాటు. సాధ్యమైనంతవరకు ఆమె నుండి తప్పుకుతిరగాలని నిశ్చయించుకున్నాను.

ఆ మర్నాటి మధ్యాహ్నం అమ్మా నేను చావిట్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. అదే సమయంలో నాగమణి చేత్తో పళ్ళెంపట్టుకొని మాదగ్గరకొచ్చింది. అమ్మ ఆమెను చూడగానే



ఆప్యాయంగా "రా మణీ! అదేమిటి యిప్పుడు తెచ్చావు?" అంది.

"బావకు ఫలహారం అత్తా" అంటూ పళ్ళాన్ని అమ్మచేతికిచ్చింది.

"ఎందుకు మణీ! అనవసరంగా తెస్తావు. బావ యిటువంటివేమీ తినడుగా! సరే కూర్చో" అంది అమ్మ.

వెంటనే ఆమె అమ్మ పక్కన కూర్చుంది. అమ్మా నేను ఏవో కబుర్లు చెప్పుకుంటుంటే మధ్యమధ్య నాగమణికూడా ఏదో చెపుతుండేది.

అలా ఓగంట గడిచినతర్వాత అమ్మ లేచి "కాఫి పెడేతాను" అన్నది.

"అయితే నేను వెళ్తాను" అన్నది నాగమణికూడా.

"కూర్చో యిప్పుడెళ్లి ఏంచేస్తావు? తొందరగా వచ్చేస్తాగా" అని అమ్మ వంటింట్లోకి వెళ్లింది.

నాగమణి ఏమిటో ఆలోచిస్తూ కూర్చుంది అలా కూర్చున్నామెకు ఏదో చటుక్కున జ్ఞాపకంవచ్చి "బావగారూ" అంది. ఎందుకన్నట్లుగా ఆమె ముఖం వంక చూశాను.

"మీదగ్గర ఏమైనా పుస్తకాలుంటే యిస్తారా?" అనడిగింది.

'నాదగ్గరుంటాయని నీకెలాతెలుసు?' అన్నాను.

"మీరు భావకవులుగా"

నాకథలు అప్పుడప్పుడు పత్రికల్లో పడుతుండేవి. అందుచేత ఆమె ఆ మాటందనుకొని లోపలికెళ్ళి కొన్ని పత్రికలు తెచ్చి ఆమెకిచ్చాను. వాటిని తీసుకొని "మీరు కథలు చాలా బాగా రాస్తారు?" అందామె.

"నాకథలు నీవెప్పుడు చదివేవు?"

"ఈవారం పత్రికలోని "రెండోపెళ్లి" అనే కథ మీరేకదూ వ్రాశారు? నిన్న అత్తయ్యదగ్గరకొచ్చి ఏంతోయడం లేదన్నాను. "అయితే బావదగ్గర పుస్తకా

లున్నాయి చదువుకోరాదూ" అంది. "ఎక్కడపెడతాడు వాటిని" అనడిగాను "పెట్టెలోవుంటాయి చూడు" అంది. నేను వెంటనే ఆపెట్టెలోనున్న పైపుస్తకమే తీసుకున్నాను. అందులోనె వుంది మీకథ" అంది నాగమణి.

"సరేలే! అవి చదువు తర్వాత యిస్తాను"

"మీ కథంతా బాగానే వుంది గాని, ఒక్కచోటమాత్రం తప్పటడుగువేశారు"

నేనా మాటకు నిర్ఘాంతపోయాను. సాహిత్యవిమర్శలోకూడా ఆమెకు అంత అపార అనుభవ ముందనుకోలేదు.

"నీవు పుస్తకాలు బాగా చదువుతావా?" అన్నాను.

"ఆఁ ఉంటేసరి 'శరత్' పుస్తకాలన్ని చదివాను. అటువంటి ఈ మహా రచయితను ఎంతగానో అభిమానిస్తాను. అతను సృష్టించిన ప్రతీపాత్ర ఒక అమోఘ రూపకల్పన. అతను వారిచేత పలికించే మాటల్లో ఏదో ఒక ధ్వని వుంటుంది. ఆ పాత్రలను మనం ఆదర్శంగా తీసుకున్నా పరవాలేదు."

ఎనిమిదవ తరగతి చదువుకున్నామె 'శరత్' సాహిత్యపువిలువను గ్రహించిందంటే, ఆమె సూక్ష్మబుద్ధికి యింతకంటే తార్కాణం ఏంకావాలి? 'ఆ పుస్తకాలన్నీ ఎక్కడ దొరకాయి?' అనడిగాను.

"మానాన్న తీసుకొస్తుండేవాడు."

"వాటిని చదివినంతమాత్రాన కథ అర్థమయ్యేదా?"

"ఓ భేషుగ్గా-అర్థం కాకపోతే మరొక మారు చదివేదాన్ని! మీ రెన్నిచెప్పండి 'అందరికంటె 'శరత్‌బాబు' అంటె చాలా అభిమానం. అతను సృష్టించిన పాత్రలు ప్రస్తుత సమాజాల్లో జరిగేవే. అతను స్త్రీలకు ఎంతో విలువనిచ్చి, వారిచేత అనేకములైన విషయాలను బోధపరుస్తాడు. అతని పుస్తకాలు మీరెప్పుడు చదువలేదూ! వాటిని చదువుతుంటే ఆకథ మన కళ్ళముందు జరిగినట్లుగా కన్పిస్తుంది."

ఆమె చెప్పేమాటల్లో నిజం లేకపోలేదు. శరత్ బాబు కథలన్నీ ప్రజలకు నీతి ప్రబోధించేలాగే వుంటాయి. ఆమెను చూస్తుంటే నేనుమాత్రం ఒకటి గ్రహించాను. చదువుకి, సంస్కారానికి ఏం సంబంధంలేదు. చదువుకోకపోతేనేం ఎంత సంస్కారాన్ని వృద్ధిచేసుకుంది? అటువంటామెను తప్పక అభినందించి తీరాలి. నాలో నేనే వుప్పొంగిపోయాను.

ఇంతలో అమ్మ కాఫీతీసుకొచ్చి నా చేతికిస్తూ'యిద్దరు దేనిగురించో చర్చించుకుంటున్నారే' అంది.

"అమ్మా! మణి చాలా తెలివైందే! చదివిన పుస్తకాలన్ని చక్కగా అవగాహనం చేసుకుంది. యింతసేపు ఆమె అడిగిన ప్రశ్నలకి జవాబు చెప్పలేకపోయాననుకో" అన్నాను.

"వట్టిదత్తయ్యా! బావ నన్ను వేళాకోళం చేస్తున్నాడు" అన్నది నాగమణి.

వట్టిదేమిటి మణీ! నీ సంగతి నాకు తెలియదటమ్మా" అంది అమ్మ.

"అమ్మా! నాగమణికూడా కాఫీ ఇవ్వవే" అన్నాను.

"అలాగే తెస్తానంటూ అమ్మ లోపలకెళ్ళింది.

ఆమె వెళ్ళినతర్వాత నేను కాఫీ త్రాగుతుండగా 'యిప్పుడు కాఫీ యెందుకు బావా?' అంది నాగమణి.

"ఇంతసేపు నాతో చర్చించినందుకు" అన్నాను నవ్వుతూ.

"నాకేం తెలుసునని చెప్పడానికి? పైగా పెద్దచదువు చదివావు. ఎవో కథలు రాస్తుంటావు. నీకన్న నే నెందులో గొప్ప?" అంది.

అమ్మ కాఫీగ్లాసు తీసుకొచ్చి మణికిచ్చింది. మణి కాఫీత్రాగి 'నేను యింటికెళ్తాను' అంది నాతో.

"తొందరగా ఏమైనా పనుందా" అని నేను అడిగాను.

"వంటచేయాలి కాబోలు" అన్నది అమ్మ

"అక్కర్లేదు - అమ్మా, చెల్లి చూసుకుంటారు" అన్నది నాగమణి.

"అయితే ఫరవాలేదు కూర్చో" అని అమ్మ అక్కడ్నించి వెళ్లిపోయింది.

ఆ తర్వాత నాగమణిని 'నాకథంతా పూర్తిగా చదివేవా? అనడిగాను.

"ఆఁ, చాలా బాగుంది."

"ఏదో తప్పన్నావు - ఏమిటది?"

"అబ్బే ఏంలేదు. ఆ కథలో శ్యామల చాలామంచిది - ఎంతో ఓర్పు, సహనం ఆమెలో వున్నాయి. తల్లిదండ్రులమాట జవదాటకుండా రెండో పెళ్ళి చేసుకుంది. దురదృష్టవశాన ఆమెభర్త ఏడాదిలో చనిపోయాడు. అతను పోతూ సగం ఆస్తి ఆమెపేర వేస్తాడు; కొంతకాలానికి ఆస్తిని కొడుక్కిచ్చేయడంలో గల అర్థమేమిటి? అంత తెలివితక్కువవా రెవరుంటారు?" అనడిగింది నాగమణి.

నేను బాగా ఆలోచించి 'నీవు కథను సరిగా అర్థంచేసుకోలేదు మణీ! శ్యామల మనస్సు చాలా కోమలం. ఒకళ్లు బాధపడుతుంటే చూస్తూ వూరుకోలేదు. కాని ఆమెకో దౌర్బల్యంవుంది. ఆమెనుగురించి ఇతరు లేమనుకుంటారో అని భయం. భర్త అంత ఆస్తిపరుడైనా, తండ్రి అష్టకష్టాలు పడుతున్నప్పటికి ఏం సహాయం చేయలేకపోయింది. ఏదోవిధంగా భర్త అనురాగాన్ని సంపాదించుకుంది. ఆమె మంచిగుణాన్నిబట్టే సగం ఆస్తి రాసిచ్చాడు. అయితే అంతవరకూ ప్రేమగా చూసే సవతికొడుకు ఆమెపై ఎదురు తిరిగాడు. ఆమె బాగా ఆలోచించింది. చిన్నతనంనుంచి బీద కుటుంబంలోనే పెరిగింది. ఈనాడు అయిశ్వర్యవంతురాలైనంతమాత్రాన తను సుఖపడలేదు. ఆ ఆస్తి వున్నందుకు తనకు విరోధులు

ఏర్పడుతున్నారు. అంచేతే ఆస్తి కుమారునికిచ్చి తన జీవితాన్ని చాలించుకుంది. ఆమె అలా చేసింది కాబట్టే మంచిపేరు వచ్చింది. ఆ పాత్రకు తగిన బలం చేకూరింది. అన్నివిధాల అందరి సానుభూతిని చూరగొంది. ఆమెపోయిన తర్వాత ఆమెనుగురించి చాలా బాధపడటానికి కారణం? కాని ఒక్కటి చెప్తానువిను మణీ! ఈ లోకంలో కొందరు మనుష్యులుంటారు. వారి మనస్సును తెలుసుకోడం కష్టం సుమా! నిజంగా అనాడే ఆమె స్వభావాన్ని [illegible] ఆమె ప్రాణాలతో నిల్చివుండేదేమో! యిప్పటికైనా అర్థమైందా?" అన్నాను నేను.

"తెలిసింది. కాని ఆమెలాంటివారు ఈ లోకంలో ఎంతమంది వుంటారు?" అని అడిగింది నాగమణి.

"వుండాలనే ఉద్దేశంతోనే ఆ కథ కల్పించాను"

"అందుకు మీకు నా ధన్యవాదాలు"

"ప్రతీస్త్రీ ఆమెలా నడుచుకున్ననాడు ఆ కుటుంబం స్వర్గతుల్యంలా వుంటుందనడానికి సందేహంలేదు"

"దానిమాట అలా వుంచండి. మీకు 'దేవదాసు' కథ తెలుసుగా! చిన్నతనంనుంచి ప్రేమించిన పార్వతిని మోసం చేయటం న్యాయమంటారా?" అంది.

"న్యాయం అని ఎవరంటారు? తల్లిదండ్రులమాట జవదాటలేక పోయాడు దేవదాసు"

అర్థరాత్రి పార్వతి ఒంటరిగా కలుసుకొని తన్ను పెళ్ళాడమని ప్రాధేయపడినప్పుడు యింకెవరైనా అయితే......"

"అవును. కాని ఏంచేయగలడు. అసమర్థుడు. తండ్రిమాట కాదని చేసుకుంటే పార్వతికి ఆ యింట్లో స్థానం లేదు. అందుచేతనే తనలో తానే కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు. తీరా తండ్రి నెదిరించి చేసుకుందా మనేసరికి చేజారిపోయింది. పార్వతి మరొకనిభార్య అయింది"

"అయితే కథలో ఎవరిది తప్పంటారు"

"ఎవరిదనగలం? తరతరాలుగా వస్తున్న వంశగౌరవంకోసం పాటుపడ్డాడు తండ్రి. తండ్రిమాటను ధిక్కరించలేక పోయాడు కొడుకు. అయితే పార్వతిని ప్రేమించాడు. మనస్సును ఆమెకే అంకితంచేశాడు. ఆమెను మరచిపోడానికి త్రాగుడు అలవాటు చేసుకొని ప్రాణాల్నే కోల్పోయాడు ఆ అభాగ్యుడు"

నాగమణి దీర్ఘంగా ఆలోచించి 'పార్వతి ఎలాగూ ఒకనికి అంకితమైపో[illegible]ంది. చంద్రముఖికి అతనంటే ఎంతో అనురాగం చూపిస్తుండేది. పోనీ ఆమెను ప్రేమించవచ్చుగా?"

"అదే మానవుని గొప్ప. తన హృదయాన్ని ఒకరికి అప్పగించిన తర్వాత మరొకరికి ఆ హృదయంలో స్థానంలేదు. పార్వతికి తప్ప మరెవ్వరికి అతను చోటీయలేదు. పెళ్ళిచేసుకుంటే పార్వతినే చేసుకోవాలి. లేకపోతే ఆమెకోసం ప్రాణాల్ని తీసుకోడం. ఈరెండే అతనిలో అణిగియున్న ఉద్దేశాలు. అంచేతే అమాయకంగా బలైపోయాడు. కథ చాలా బాగుందికదూ? ఏ విధంగా అయితేనేం శరత్‌కి మనం జోహార్లు అర్పించాలి" అన్నాను.

ఆమె బాధగా 'అవును' అంది.

"ఈవేళ సాహిత్యంమీద బాగా విమర్శించావు"

"నాకేం తెలియదు. అలా పిచ్చిగా అడుగుతాను. మంచిపుస్తకాలు తెచ్చిపెట్టకూడదూ?"

"ప్రయత్నిస్తాను"

"నాకు పనుంది-నేను వెళ్లిరానా?"

"కాలీగా వున్నప్పుడు వస్తూవుండు"

ఆమె లేచి పుస్తకాలు పట్టుకొని నాలుగు అడుగులువేసి మళ్లీ వెనక్కుతిరిగి చూసింది. 'ఏంకావాలి?' అని అడిగాను.

"మరేంలే-పెన్ను ఓసారియిస్తారా?" అంది.

"డ్రాయిరులో వుంది పట్టుకెళ్లు"


నాగమణి గబగబ గదిలోకి వెళ్ళి డ్రాయిరు సొరుగు తీసింది. పెన్ను కనిపించలేదు కాబోలు "ఎక్కడపెట్టారు?" అని పిలిచింది.

నేను వెంటనేలేచి ఆమెదగ్గర కెళ్లాను. ఆమె డ్రాయరుమీదనున్న నా ఫోటోవంక దీర్ఘంగాచూస్తూ నిలబడింది. నేను డ్రాయరులోవున్న పుస్తకాన్ని పైకితీశాను. 'అదుగో పెన్ను' అంటూ తియడానికి దానిమీద చేయి వేసింది. అదే సమయంలో నా చెయ్యి కూడా ఆమె చేతిమీద పడింది. ఆమె నా ముఖంవంకచూసి చిన్నగా నవ్వింది. నాకు ఆ విచిత్రసంఘటన వింతగా తోచింది వెంటనే నా చెయ్యిని తీసేసి పక్కగా తప్పుకొని 'పట్టుకెళ్లు' అన్నాను.

మణి పెన్నుతీసుకుని ఆ గదిలోంచి బెదురుతూ వెళ్లిపోయింది. నేను శిలాప్రతిమలా ఆమెకేసిచూస్తూ వుండిపోయాను. ఆమె ఎంత అందంగా వుంది? ఆ బెదురునడకలో ఎంత ఆకర్షణ కన్పిస్తుంది? ఆమె తీయనిమాటలు నా కెంతో ఆనందాన్ని కూరుస్తున్నాయి. ఆమె చూపులు నా హృదయంలో ఏవో భావాలను రేకెత్తిస్తున్నాయి అంతవరకు చలించని నామనస్సు ఆ రోజున ఎందుచేతనో చలించిపోయింది నేను చేయి వేసినపుడు నా వంక చూసిన ఆమె అమాయకపుచూపు నాహృదయంలో శాశ్వతంగా నిలచిపోయింది. ఆమె తిరిగి వస్తే ఏంచేయాలి? ఏమిటీపాడు ఆలోచనలు. ఏనాడు నే నామెను ప్రేమించలేదు. ఆమె నన్ను ప్రేమించిందనటానికి యింతకంటే నిదర్శనం ఏం కావాలి? ఆ రోజున సాహిత్యపు విషయంలో ప్రత్యేకించి దేవదాసు కథ గురించి ఎందుకడిగిందో అర్థంచేసుకోడానికి ఎంతోసేపు పట్టలేదు. అలాగే ఆలోచిస్తూ డ్రాయరుదగ్గర నిలబడిపోయాను. ఇంతలో అమ్మ అక్కడికి వచ్చి 'వెధవకథల పిచ్చి ఒకటిపట్టుకుంది నీకు. అస్తమానూ ఏమిటో ఆలోచిస్తూ ఎవరైనా పిలిస్తే వినిపించుకోవూ, అప్పుడే నాలుగు కేకలువేశాను. యిప్పటికైనా వినబడిందా?" అన్నది.

అమ్మ కేకల్నిబట్టి తెలివిలోకి వచ్చాను. మనస్సేం బాగాలేదు. అంతవరకూ వున్న హుషారు మాయమైపోయింది. బుర్ర తిరిగిట్టయింది. నా జీవితంలో అటువంటి సంఘటన యిప్పటి కింకా జరగలేదు. తొందరగా ముఖంకడుక్కొని షికారు కెళ్లిపోయాను.

(ఇంకా వుంది)



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

## 4

తిరిగి రెండురోజులవరకు నాగమణిని నేను కలుసుకోలేదు. ఎప్పుడన్నా కనిపించినా ఏదో అపరాధం చేసినదానిలా తిరుగుతుండేది నేనుకూడా సాహసించి ఏం మాట్లాడలేకపోయేవాడ్ని. ఇంతలో అలా మారిపోతుందనుకోలేదు. ఆడవాళ్ళ అంతర్యాలు అర్థంచేసుకోడమనేదే చాలా కష్టమైనసమస్య. ఘడియకు తనందే ప్రేమున్నట్లు నటిస్తారు. మరి కొంతసేపటికి మూతి ముడుచుకుంటారు. అది వారినైజం. నాగమణి విషయం ప్రస్తుతం ఆ స్థితిలోనే వుంది. రెండురోజులక్రితం ఎంతో ఆనందంగా కాలంగడిపినామె ఈ రోజు నాతో ఎందుకు మాట్లాడకపోవాలి? అయినా ఆమెతో నాకేంపని? అనవసరంగా ఆమెతో ఎక్కువగా తిరిగినా లోకమంతా హేళనచేస్తుంది. ఇలా జరగడం కూడా ఒకందుకు మంచిదే! అంచేత నేనూ తప్పుకు తిరగాలని నిశ్చయించుకున్నాను.

ఆరోజు సాయంత్రం నేను షికారుకు బయలుదేరాను. అప్పుడే కాలేజీనుంచి రామారావు, భాస్కర్రావు యింటికొచ్చారు. వారు నన్ను చూడగానే "గుడ్‌యీవినింగ్ సార్!" అన్నారు. వారికి ప్రతినమస్కారంచేసి ఏమిటి విశేషాలు అన్నట్లుగా వారి ముఖాలవంక చూశాను.

"షికారుకెళ్తున్నారా?" అనడిగాడు భాస్కరరావు.

"మరేనండి - మనస్సేం బాగాలేదు"

"ఎందుచేత? ఈ పరిస్థితి మీకనుకూలించలేదా?" అని అడిగాడు రామారావు వస్తున్న నవ్వు నాపుకుంటూ.

అతనువేసిన ప్రశ్నలో ద్వంద్వార్థం యిమిడివుంది. ఎంత తెలివితక్కువవారు కాకపోతే అలా అనుకుంటారు. ఈ మధ్య వారి ప్రవర్తన పూర్తిగా గమనించాను. కొందరు మనుష్యులు ఉన్నదాన్ని పెద్దంతగా చెప్పుకుంటారు. మరి కొందరు ఏమీ లేకుండానే విపరీత వ్యాఖ్యానాలు చేసేస్తుంటారు. ఆ కోవకు చెందిన వ్యక్తిలా కనిపించాడు రామారావు. ఎప్పుడు మాట్లాడినా అతనిలోని ఆవేదన వ్యక్తంచేస్తుంటాడు. అతని యొక్క ఉద్దేశం గ్రహించడం చాలా సులువైంది. "చూడు మిస్టర్! మీరు కూడా నాతో రాకూడదు? అలా తిరిగివద్దాం" అన్నాను.

"అలాగేనండి" అంటూ గబగబా వారి గదిలోకివెళ్ళి పుస్తకాలను అల్మార్లో పెట్టి, నాదగ్గరకొచ్చి "పదండి"అన్నాడు రామారావ్.

"మరి భాస్కర్రావు రారూ?"

"పోనిద్దురూ, వాడికెంతసేపు నవల్సు పిచ్చి. ప్రొద్దుట "దుర్గేశనందిని" సగం చదివాడట. తతిమాదిపూర్తిచేస్తున్నాడు. రండి మనం వెళ్దాం అన్నాడు రామారావ్.

ఇద్దరూ కలసి పార్కుకేసి బయలుదేరాం. అప్పటికే టైం అరయింది. ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రనుంచి వార్తలొస్తున్నాయి. చాలామంది జనం యిళ్ళకు తిరుగుముఖంపట్టారు. రామారావు నేనూ కబుర్లుచెప్పుకుంటూ వెళ్ళి ఒక సిమ్మెంటు బల్లమీద కూర్చున్నాం. మాకు కొంచెందూరంలో ఓ ముసలాయన పేపరు చేత్తోపట్టుకొని తన చెవులను వార్తలమీదకు కేంద్రీకరించి వింటున్నాడు; గబుక్కున రామారావు అతనిముందుకెళ్ళి "పేపరు ఓ మారిస్తారా?" అనడిగాడు. ఆ ముసలాయన నవ్వుతూ పేపరు రామారావు చేతికందించాడు. రామారావు నాదగ్గరకొచ్చి కూర్చుని పేపరు 'హెడ్డింగ్సు' చదివి వినిపిస్తున్నాడు. అలా చదువుతున్నవాడు "ఈ దుస్సంఘటన విన్నారా?" అన్నాడు.

"ఏమిటది?" ఆతృతగా పేపరువంక చూశాను.

జబల్‌పూరుకు పదిమైళ్ళదూరంలోనున్న ఒక గ్రామంలో యిద్దరు యువతీ యువకులు ప్రాణహత్య చేసుకొని చనిపోయిరట. వారు చనిపోయినచోటికెళ్ళి పోలీసులు దర్యాప్తుచేయగా, ఆ యువకుని జేబులో ఒక కాగితం దొరికిందట. అందులో ఇలావుంది "మా హత్యకు ఎవరూ కారకులుకారు. మేమిద్దరం ప్రేమించుకొని, పెళ్ళి చేసుకుందామని తలచాం. అందుకు మా తల్లిదండ్రులు

అంగీకరించలేదు. అందుచేత ఈ లోకంలో మేం కలుసుకోలేకపోయినా, పరలోకంలో కలుసుకుందామనే వుద్దేశంతో ఈ పనికి పాల్పడ్డాం"

అదిచదివి రామారావు ఒక్కసారి నిట్టూర్చి "చూడండి రావుగారూ! అ అమాయకులు అనవసరంగా ప్రాణాల్ని గోల్పోయారు. చచ్చిసాధించేదేముంది?"

ఒకవిధంగా చెప్పాలంటే వారు చేసింది పొరపాటే. పవిత్ర ప్రేమకు ఎక్కువతక్కువ అనే భేదంలేకుండా ప్రేమించుకున్నారు కాని వారి తల్లి దండ్రులు అంగీకరించలేదు. అంత మాత్రంచేత ప్రాణాలు తీసుకోడంకంటే బుద్ధితక్కు వేముంది? చనిపోయినవారిద్దరు పరలోకంలో కలుసుకుంటారని హామీ ఎక్కడుంది? అలా కలుసుకున్నవాళ్ళు ఎంతమంది? వివేకంతో ఆలోచించి తల్లిదండ్రులను ఎదిరించి ఆదర్శ వివాహం చేసుకున్ననాడు నలుగురు మెచ్చుకుని వుండేవారేమో! నిజమే చాలా అజ్ఞానంగా ప్రవర్తించారు" అన్నాను నేను.

"అన్నీ తెలుసుండి ఆ విధంగా సంచరించేవాళ్ల నేమనాలి?" పేపర్ని మడతపెడుతూ అడిగాడు రామారావు.

"మూఢులంటే సమంజసం – తమ మూఢత్వంచేత యితరు లేం చెప్పినా వినరు. వారికి తోచినట్లు చేస్తారు. ఇటువంటి హత్యలు చాలాచోట్ల జరుగుతున్నాయి. బాగా చీకటిపడింది యింటికెళ్దాదా?" అన్నాను.

"దానికేంగాని, ఒకస్త్రీ హృదయాన్ని అర్థంచేసుకోడం ఎలాగంటారు? మరోలా భావించకండి. మీరు తెలివైనవారని అడుగుతున్నా నంతే" అన్నాడు రామారావు.

అతను అలా ఎందుకడిగాడు? ఏస్త్రీ నన్నా ప్రేమిస్తున్నాడా? లేక ఎవరైనా అతన్నే ప్రేమిస్తున్నారా? అతనికేం జవాబుచెప్పకుండా లైట్లకేసి చూస్తూ కూర్చుండిపోయాను.

"ఏమిటాలోచిస్తున్నారు?" అన్నాడు మళ్ళీ.

"స్త్రీ హృదయాన్ని అర్థంచేసుకొనే శక్తి ప్రతివారిదగ్గర వుండదు. అయినా, వారి చేతల్నిబట్టి మాటల్నిబట్టి కొంత వరకు తెలుసుకోవచ్చు. అది వారివారి మనస్తత్వాలమీద ఆధారపడివుంటుంది. ఎందు కలా ప్రశ్నించారు? కాలేజీలో ఏమైనా..." అన్నాను నవ్వుతూ.

"అబ్బే అటువంటిదేం లేదండి. కేవలం తెలుసుకుందామనే అడిగాను. ఎలాగైనా మీరు అనుభవజ్ఞులుకదా" అన్నాడు తొట్రుపడుతూ రామారావు.

"యిక యింటికివెళ్దాం లేవండి"

రామారావులేచి పేపరు ఆపెద్దమనిషి కిచ్చి 'రండి' అన్నాడు.

యిద్దరం యింటికి బయలుదేరాం. పరీక్షలొస్తున్నాయి. శ్రద్ధగా చదువుతున్నారా?" అని త్రోవలో అడిగాను!

"ఊఁ"అని తలూపాడు రామారావు.

అంతవరకు ఎంతో చలాకీగా కనిపించిన రామారావు ఒక్కసారిగా విచారంలోమునిగిపోయాడు. ఇంక అతనితో చర్చించి లాభంలేదని నిశ్శబ్దంగా నడిచా.

రాత్రి ఎనిమిదిగంటలైంది. టేబుల్ ముందు కూర్చుని ఆరోజొచ్చిన పత్రిక చదువుతున్నాను అంతవరకు అమ్మా, నాగమణి చాలా కబుర్లుచెప్పుకున్నారు. నాగమణి యింటికెళ్తానని లేచి నా ముందుకొచ్చి ఎందుకో వచ్చాడటం మొదలెట్టింది. రెండునిముషా లయ్యాక చెంగు ముడివిప్పి చిన్న కాగితాన్ని నాదగ్గరకు గిరాటుకొట్టి వెనక్కు తిరిగి చూడకుండా వెళ్ళిపోయింది. ఆ వెళ్లే ఆమెను ఆదోలాచూస్తూ నా ముందు పడ్డ కాగితాన్ని విప్పిచూశాను. నాకళ్లను నేనే నమ్మలేకపోయాను. ఆ దస్తూరి ఆడవారిది. వ్రాత అంత అందంగా లేకపోయినా, కొంచెం పరిశీలించి చదివితే తెలిసిపోతుంది. ఆతృతగా మొదటి నుంచి చదివాను.

బావగార్కి!

నేను కొద్దిమాటలే వ్రాస్తున్నాను. ఇంత సాహసించి వ్రాస్తున్నందుకు క్షమించగోర్తాను. ప్రతిమానవుని హృదయంలోనూ కొన్నికోరిక లుంటూ వుంటాయి. అందులో కొన్ని కార్యరూపం ధరిస్తాయనే నమ్మకంతోనే వ్రాస్తున్నాను.

మీరు యీయింటిలోకివచ్చిన కొత్తలోనే నన్నెంతగానో ఆకర్షించారు. మీలాంటి అందమైనవారు, మంచి గుణవంతులు చాలా కొద్దిమంది వుంటారు. ముఖ్యంగా చెప్పాలంటే నన్ను ఎక్కువగా ఆనందపరిచేది మీ మంచిమనస్సు మీ మాటల్లోని సౌమ్యత, మీలోని ఓర్పు కొనియాడదగినవి. అందుచేతే మిమ్మల్ని మనసారా ప్రేమించాను.

మా కుటుంబ పరిస్థితంతా మీకు తెలిసేవుంటుంది. మా నాన్న మాకు యింక వివాహాలు చేయలేదు మేమా యవ్వనులమయ్యాము. ఇతరులకుండే కోర్కెలు మాకుమాత్రం వుండటంలో గల తప్పేమిటి? అణగారిపోతున్న నా జీవితంలో ఒక జ్యోతిలా ప్రవేశించారు. నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. మీ పాదాలదగ్గర నాకు కొంచెం చోటీయండి! దానికి అత్తయ్యా తప్పక అంగీకరిస్తుంది. నేను సిగ్గువిడిచి అడిగినందుకు మన్నిస్తారుకదూ? అన్ని విషయాలు గ్రహించ వలసినదిగా కోరుతున్నాను.

" నాగమణి "

ఆ కాగితం చదువుతున్నంత సేపు ఒకవిధంగా నాగమణిమీద తీవ్రమైన కోపం వచ్చింది; మరొకవిధంగా జాలీ కలిగింది. ఆ వేదనతో ఒక్కసారి నిట్టూర్పువిడిచాను. ఇప్పుడు కర్తవ్యం ఏమిటి? ఆమెకేమని జవాబు రాయాలి? ఎందుకు నా మీద ఆశపెట్టుకుంది? అవును తండ్రి వారికి పెళ్ళిచేయలేదు. అటువంటప్పుడు ఏం చేస్తుంది? నిర్భయంగా తన కోరికను వెల్లడించింది. ఇందులోనూ ఆమె తప్పులేదు. గబగబా కాగితంతీసి ఆమెకు జవాబు వ్రాసేశాను.

రాత్రి చాలా కష్టంమీద గడిచింది. ఆ మర్నాడు ఆ కాగితాన్ని బాబులు చేతికిచ్చి నాగమణికి పంపించాను. అది చదువుకొని ఏమనుకుందో నాకు తెలియదు. ఆరోజునుండే మా యింటికి రావడం పూర్తిగా మానేసింది. అమ్మతో కూడా సరిగా మాట్లాడ్డంలేదు. అంచేత అమ్మ నా దగ్గరకొచ్చి "నాగమణి ఏమైనా అన్నావట్రా?" అని

తుండేది. ఆమె కేం జవాబు యిచ్చే వాడిని కాదు. ఆమె కెందు కంత కఠి నంగా రాసేనా అని బాధపడేవాడిని.

పదిరోజులు గడిచిపోయాయి. అమ్మ మా ఊరెళ్లి పొలం, యిల్లూ చూసొస్తా నని చెప్పింది 'నా భోజనం మాటేమి టని అడిగాను. నాగమణిగారి యింట్లో తినమంది. నాకు అక్కడ తినడం యిష్టంలేక హోటల్లో తింటానని చెప్పాను-ఆ మధ్యాహ్నం అమ్మ ఊరి కెళ్లిపోయింది.

ఆ మర్నాడుప్రొద్దుట నేను లేచేసరికి బాగా ప్రొద్దుపోయింది-నేను నూతిదగ్గర ముఖం కడుక్కొని గదిలోకి వచ్చేటప్ప టికి టేబుల్ మీద ఫలహారాలు పెట్టి వున్నాయి. బల్లవద్ద బాబులు నిలబడి బొమ్మలపత్రిక తిరిగేస్తున్నాడు - వాడు నన్ను చూడగానే "మా అక్క పంపిం దండి" అన్నాడు.

"ఎవరు నాగమణా? అనడిగాను.

"అవును! అత్తయ్య చెప్పిందట" అన్నాడు బాబులు.

నాకిష్టం లేకపోయినా వాటిని తీసు కుంటుండగా 'అక్క ఏమైనా పుస్త కాలు యిమ్మంది అని అడిగాడు బాబులు. 'ఏం లేవు' అని సులువుగా అబద్ధమాడేశాను. ఎందుచేతనో ఆమె అంటే నాకు గిట్టడంలేదు. ఆ తర్వాత బాబులు వెళ్ళిపోయాడు.

రాత్రి హోటల్లో భోంచేసి యింటి కొచ్చాను. ఉన్నట్టుండీ ఆకాశమంతా కారుమేఘాలుకమ్మేశాయి. ఉరుములు, మెరుపులతో వాతావరణమంతా భీభ త్సంగా వుంది—వర్షం ధారాపాతంగా కురవడం ప్రారంభించింది — కిటికీ ల్లోంచి గాలి హోరున వీస్తోంది. అప్ప టికి టైం తొమ్మిదైంది — ఏదైనా రాద్దా మని పడుకున్నవాడినల్లా లేచి కిటికీ తలుపులు మూసి, డ్రాయరు ముందు కూర్చుని కలంతీశాను.

గడియారం పదకొండు కొట్టింది. వర్షంమాత్రం వెలిసింది గాని, ఉరు ములు, మెరుపులు యింకా తగ్గలేదు. అప్పటికి నాకథ సగమైంది. తర్వాత వ్రాయడంప్రారంభించాను. ఆయువతి ఆ యువకుణ్ణి మనసారా ప్రేమించింది. ఆ యువకుడు ఆమెను ప్రేమించాడో లేదో తెలుసుకుందామని ఆ అమ్మాయి అర్ధరాత్రి ఒంటరిగావున్న అతని గది లోకి వచ్చింది. అతను ఆమెను చూసి నిర్ఘాంతపోయాడు. ఏం చెప్పాలో అర్థం కాక తలవంచుకొని నిలబడింది ఆమె. ఆ తర్వాత ఏ విధంగా వ్రాస్తే బాగుం టుందనే ఆలోచనతో నా ఎడమచేతిని నుదుటిమీదపెట్టుకుని కూర్చున్నాను.

అంతలో వీధితలుపు ఎవరో తట్టి నట్టు శబ్దమైంది. తొందరగా లేచివెళ్లి తీశాను. ఒక్కసారిగా స్థంభించి పోయాను. నోటమాట రావడంలేదు.



నా కదంతా స్వప్నంలావుంది. వెనక్కు తిరిగిచూశాను. కాగితాలు, కలం నా కోసం ఎదురుచూస్తున్నాయి. గబగబ వెళ్ళి కుర్చీలో కూలబడ్డాను. లోపలకు వస్తున్న నాగమణిని చూసేసరికి నాకు మతిపోయింది. ఆ సమయంలో ఆమె ఓ అప్సరసలా కన్పిస్తుంది. సన్నటి తెల్ల వాయిలుచీర కట్టుకుని, పచ్చరంగు జాకెట్టు వేసుకుంది, తలనిండా మల్లె పూలు పెట్టుకుంది. ఆమె చెవులకు పెట్టుకున్న లోలకులపై లైటుకాంతిపడి ధగధగమెరుస్తున్నాయి. 'రా నాగమణీ! కూర్చో' అన్నాను. కాని నాలో ఆతృత యెక్కువైంది. ఆమె ఏం మాట్లాడ కుండా నిర్భయంగా నా ముందున్న కుర్చీలో కూచుంది.

"ఇంత రాత్రప్పు డొచ్చావు! నాన్న యింటిదగ్గరలేడూ?" అని అడిగాను.

"ఉన్నాడు. మీరు కథలు వ్రాస్తు న్నారా? వాతావరణం చాలా ప్రశాం తంగా వుందికదూ?" అంది నాగమణి.

"ఏం ప్రశాంతత? ఉరుములు మెరు పులతో భయంకరంగా వుంటేను. సరే నీ పనేమిటి?"

"ఓపనిమీద వచ్చాను"

"ఏమిటది? అత్తయ్య లేదుగా!"

"లేదని తెలుసుండే వచ్చానుబావా!"

"అంటే?"

"భలేవాడివే! ప్రతీమాటా నాచేత చెప్పించాలని ఎందుకుచూస్తావు? చాలా తెలివైనవాడివి సుమా!" అందామె చిన్నగా నవ్వుతూ.

"ఏమిటి మణీ నీ ధోరణి? నాకేం అర్థంకావడంలేదు" అన్నాను.

"నిన్ను చూస్తుంటే నాకు నవ్వు వస్తుంది బావా! ఏకాంతంగావున్న పురు షునిదగ్గరికి అర్ధరాత్రి ఓ స్త్రీ వంటరిగా వస్తే......" అంటూ ఓరకంటితో నా ముఖంవంక చూసింది నాగమణి.

"వద్దుమణీ! నీవు నా హృదయాన్ని అర్థంచేసుకోలేదు. చాలా పొరపాటు పడుతున్నావు!"

"అదేమిటి బావా! ఇందులో పొరపాటేముంది? యవ్వనులకుండే కోర్కెలు నాకుమాత్రం వుండవా?"

"ఉండొచ్చు గాని, ఏపని చేసినా ఆలోచించాలిగా! అందులో నీవు ఆడదానివి. ఏ తప్పూ లేకపోయినా, ప్రతీ తప్పూ నీమీదే మోపుతారు. అంచేత వెళ్ళిపో" అన్నాను లాలనగా.

ఆమె ఆశ్చర్యపోయింది. కొద్దిసేపయినాక 'బావా! నీకారోజు ఉత్తరంలో అంతా రాశాను. నిన్ను పెళ్లిచేసుకుందామని తలచాను. నా ఆశలన్నీ అడియాశలేనా? నా యవ్వనమంతా అడవికాచిన వెన్నెల్లా హరించిపోవలసిందేనా? నీవు యింత పిరికివాడవనుకోలేదు. వలచి వస్తున్న స్త్రీని తృప్తిపరచలేని భయస్తుడివి' అంది కళ్ళనీళ్ళుపెట్టుకుంటూ.

ఆమెకు సరైన బుద్ధి చెప్పాలనుకున్నాను. 'నిజమే మణీ! నేను పిరికివాణ్ణే! భయస్తుణ్ణే! ఎందుచేతనో ఇతరుల్ని అన్యాయం చేయడం నాకిష్టముండదు. క్షణిక సుఖంకోసం యింకొకరి జీవితాన్ని నాశనం చేయలేను - చూడుమణీ! నీవు నన్ను దూషించినా బాధపడను. అలవిమాలిన సౌఖ్యాల కాశించి మానాభిమానాల్ని వదులుకోడంకంటే చనిపోవడం ఉత్తమం. ఇప్పుడు నీవు యవ్వనంలో వున్నావు కాబట్టి కోరికలుండటం సహజమే. ఆ యవ్వనం శాశ్వతంగా నిలుస్తుందంటావా? అలాగే, నీవు తల్లోపెట్టుకున్న మల్లెపూలు ఎంత సువాసనతో ఎంతో ఆకర్షణీయంగా వున్నాయి. ఆ వాసన ఉన్నంతవరకు వాటి విలువవుంటుంది. ఆ తర్వాత వాటిని నేలపాలుచేస్తారు. అప్పుడు వాటి విలువేం వుంటుంది? అలాగే యవ్వనంకూడా. ఇప్పటికైనా మనస్సు మార్చుకో-నీ వివాహంగురించి మీ నాన్నతో మాట్లాడుతాను' అన్నాను ఆవేశంగా.

"ఎందుకు అవమానపరుస్తావుబావా! సిగ్గువిడచి నీదగ్గరకు వచ్చాననేకదూ?" అంది వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ.

"తప్పు మణీ! ఇటువంటి కోరికలను ఎప్పుడు మనస్సులో పెట్టుకోకు" అంటూ లేచివెళ్ళి వీధితలుపు తెరచాను. ఆమె కోపంగా నావంకచూస్తూ వెళ్లిపోయింది.

ఇక్కడ ఒకమాటచెప్పాలి. "తనకు తానై ఒకస్త్రీ వలచి మీదపడుతుంటే ఎటువంటి మానవుడైనా చలించిపోతాడే" అని ఎవరైనా అనుకోవచ్చు. అదీ నిజమే. మానవుడు ఏపనైనా చేయడానికి సిద్ధపడతాడు. తనకు ఆపని యందు యిష్టతలేకపోతే ఎందరు చెప్పినా వినడు. అది వారివారి మనస్సులనుబట్టి వుంటుంది. అందుచేత నా విషయంలో నాగమణి అంటే బొత్తిగా ప్రేమలేదు. ఎన్నివిధాల యోచించినా నా మనస్సు ఆమెమీదికి పోవడంలేదు. కాబట్టి నన్నుగురించి యితరులేమీ అనుకోడానికి తావులేదనుకుంటాను. సరే ఆ విషయం అలా వదిలేద్దాం—


మణి వెళ్లినతరువాత కుర్చీలో కూర్చున్నాను. ఏమిటి ఈ అర్థరాత్రి సంఘటన? ఎంత నిర్భయంగావచ్చి కోరికను వెల్లడించింది. పాపం ఎంత అమాయకురాలు. ఆమెకు తండ్రి పెళ్లిచేయలేడు. అటువంటి పరిస్థితుల్లో ఆమె ఏంచేస్తుంది? యిందులో ఆమెతప్పే కనిపించలేదు. ఆనాడు దేవదాసు కథగురించి ఎందుకడిగిందో యిప్పుడు తెలుసుకున్నాను. పార్వతిలాగే ఆమెకూడా అర్థరాత్రి నాదగ్గరకొచ్చి పెళ్లిచేసుకోమని కోరింది. ఆ దేవదాసు తల్లిదండ్రుల అజ్ఞను మీరలేడు కాబట్టి ఏదో సమాధానపరచి పంపాడు. మరి నేను ప్రతీదానికి స్వతంత్రుడనే! రేప్పొద్దున్న నాగమణిని పెళ్ళాడతానన్నా వద్దనేవారు లేరు. అన్నితెలుసుండి ఆమెను ఎందుకు బాధపెట్టి పంపేనే అని విచారించాను. కాకపోయినా అటువంటి పిల్లను పెళ్ళిచేసుకుంటే ఒక కుటుంబాన్ని ఉద్ధరించినవాడి నౌతాను. ప్రజలంతా ఎంతగానో మెచ్చుకుంటారు చాలా పొరపాటు జరిగింది. నాబుర్ర వేడెక్కిపోయింది. ఆ అమాయక ముఖంలోని విచార ఛాయలు నా కళ్లముందు కన్పిస్తున్నట్టయింది. ఎంత అసమర్థుణ్ని. నాలో నేనే నిందించుకున్నాను. యిప్పుడైనా మించిపోయిందేమీ లేదు. నేను ఆమెదగ్గరకెళ్లి క్షమించమంటే, తప్పక క్షమిస్తుంది-తొందరగాలేచి వీధి గుమ్మం దగ్గరకెళ్లి తలుపుతీశాను. "వెళ్లవద్దు" అని అంతరాత్మ ఎలుగెత్తి అరచింది. అవును. యింతక్రితమే ఆమెకు ఎన్నో నీతులు చెప్పిపంపి తిరిగి నేనే వెళితే చాలా హేళనగా వుంటుంది. యింక మనస్సులోకి ఆ కోరికను రానియ్యకూడదు. అనవసరంగా మనోవ్యథకు గురైపోతున్నాను. నా మనస్సు శాంతిగా వుండాలంటే ఆ యింట్లోంచి తప్పుకుని మరోచోటికి వెళ్లడమే తక్షణ కర్తవ్యం. అలా గట్టిగా మనస్సులో నిశ్చయించుకొని టేబుల్ముందుకొచ్చి కూర్చున్నాను. నా ఎదురుగ్గా సగంరాసిన కథ కన్పిస్తుంది. మిగిలింది పూర్తిచేయడానికి కలంతీశాను.

(ఇంకా వుంది)


# సిప్పిలినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు, మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, సలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంధి, తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్ల మూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణపరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును. 20 పూటలమందు రూ. 3=50 న.పై.

ధనలక్ష్మి అండ్ కో.,
త. పె. నం. 1376, మద్రాసు-1.



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

## 7

ఆ మర్నాడు ఆఫీసునుంచి సరాసరి ఆమెదగ్గర కెళ్లాను. వీధి తలుపుకి తాళంపెట్టివుంది. 'ఎక్కడికి వెళ్లింద'ని పక్కింటి అమ్మాయి నడిగాను. కనుక్కొస్తానని చెప్పి ఆ అమ్మాయి యింట్లో కెళ్లి అయిదునిమిషాల్లో తిరిగి నాదగ్గర కొచ్చి "మణక్క పక్కవీధిలోకి వెళ్లిందట. ఇప్పుడే వచ్చేస్తుంది అలా కూర్చోండి" అంది. నేను ఆ అమ్మాయితో ఏవో కబుర్లు చెప్తూ అక్కడే కూర్చుండిపోయాను.

అరగంట గడిచింది. నాగమణి యింటికొచ్చి అరుగుమీదనున్న నన్ను చూసి ఆనందంతో "అన్నమాటప్రకారం వచ్చారు. చాలా సంతోషం. రండి లోపలికి" అంటూ తలుపుతాళం తీసింది.

నేను లోపలకెళ్తూ "ఎక్కడికెళ్లావు మణీ? నేనొచ్చి అరగంట అయింది. నిజంగా ఆ అమ్మాయి లేకపోతే తిరిగి వెళ్లిపోయేవాడినే! ఆఅమ్మాయి ఎవరు?" అన్నాను.

నాగమణి నవ్వుతూ" ఇంకా నయం నేను లేనని తిరిగి వెళ్లలేదు. ఆ పిల్ల పక్కింటివారి అమ్మాయి. అస్తమాను నాదగ్గరేవుంటూ నన్ను ముద్దుగా 'మణక్కా' అని పిలుస్తుంది. దాని మాటకేంగాని ఈరోజు యిక్కడే భోంచేయాలీ" అంది మణి.

"ఇప్పుడదేం వద్దుమణీ! మరొకరోజు ఆలోచిద్దాంలే" అన్నాను.

"అవును. నాచేతివంట ఎలాతింటారు? తక్కువజాతిదాన్ని అయిపోయానుగా" అంది విచారిస్తూ.

ఆమె అన్నమాట నాకెంతో బాధనిపించింది 'నీవెప్పుడు అలా భావించకు మణీ! యింటివగ్గర మీ అక్కయ్య నాకోసం ఎదురుచూస్తుంటుందని' అన్నాను.

"అయితే రేపు యింటికొచ్చి భోజనం పెట్టినందుకు అక్కయ్యను క్షమార్పణ వేడుకుంటానులెండి" అంది.

నేనేం మాట్లాడలేదు. ఆమె నన్ను ఒక గదిలోకి తీసుకెళ్లి పీటవేసి కూర్చోమని, అనేక ఫలహారాలు నా ముందు పెట్టింది. ఆమె నాగురించి వాటిని ఎంతో కష్టపడి చేసుంటుందని వూహించుకున్నాను." ఇవన్ని నాకెందుకు మణీ! నేనేమన్నా రాక్షసుణ్ని అనుకున్నావా?" అన్నాను నవ్వుతూ.

"నా ఆనందంకోసం. నాచేత్తో మీకు ఎప్పుడుపెడదామా అని కాచుకూర్చున్నాను. ఆ సమయం ఈనాడువచ్చింది. చూడండి మీరు రాకపోతే చేసినవన్ని వృథాయేకదా? అదేమిటి అవి మానేస్తున్నారే? తినండి" అంది బలవంతం చేస్తూ.

ఎలాగైతే నాగమణి దగ్గరుండి అన్నం తినిపించింది. నేను భోంచేసిన తరువాత ఆమె నాతో "మీరెళ్లి మంచం మీద పడుకోండి. పదినిముషాల్లో వచ్చేస్తాను" అంది. నేను అక్కడ్నుంచి మరొక గదిలోకి వచ్చేశాను.

ఒక పావుగంట పోయిన తర్వాత ఆమెకూడా భోంచేసి నాదగ్గరకొచ్చి కూర్చుంది. "రాత్రి కొంతవరకూ చెప్పావు. తర్వాత ఏం జరిగింది? మీరంతా మద్రాసులో కాపరంపెట్టారు కదూ?" అన్నాను నేను.

అఁ-మద్రాసులో కొత్తయింట్లోదిగాం. అక్కడికెళ్లిన వారంరోజులవరకు అంతా కొత్తగా కనిపించింది. పగలస్తమాను భాస్కర్రావు, రామారావు ఆ పట్నం అంతా తిరిగివచ్చి విశేషాలు చెప్పేవారు. యింటిదగ్గర మాకేం వూసు పోయేదికాదు. అంచేత మా పక్కవాటాలో వుంటున్న కామారమ్మతో కాలక్షేపంచేశేవాళ్లం. ఆమైనా తరచు యింటిదగ్గిర వుండేదికాదు. "ఎక్కడి కెళ్లావు పిన్నీ" అని అడిగితే "రాత్రి షూటింగికి వెళ్లేదాన్ని" అంటుండేది. ఒకవేళ యింటిదగ్గరేవుంటే ఎవరోవకరు

ఆమెకోసం వచ్చి మాట్లాడి వెళ్తుండే వారు. ఆమెనడత నాకేం అర్థమయ్యేది కాదు. మాతో మాట్లాడుతున్నంతసేపు ఏదో విచారంగా మాట్లాడుతుండేది. ఆఖరికి ఒకరోజున మేం చాలా తొందరపడ్డామని చెప్పింది. దానికి సమాధానంగా నేను "మమ్మల్ని తీసుకొచ్చిన యిద్దరబ్బాయిలు చాలా మంచివారు· మా కోసం ప్రాణం ధారపోస్తారని" చెప్పాను. ఆమె ఒక్కసారి నవ్వి వూరుకొంది. ఆమె ఆలా ఎందుకునవ్విందో నాకు తెలియలేదు.

మరొక పదిహేనురోజులు గడిచాయి. మేంకూడా రోజూ సాయంత్రం షికార్లకని, సినిమాలకీ, నాటకాలకీ వెళ్తుండే వాళ్లం. మురుగేశన్‌కూడా మాతో వస్తూ అక్కడి పరిస్థితుల్ని వివరంగాచెప్పాడు. అతను యింటికొచ్చి సర్దాగా మాట్లాడుతుండేవాడు అతని చమత్కార సంభాషణ చాలా బాగుండేది. అంచేత భాస్కర్రావు అతన్ని విడిచేవాడుకాదు.

రోజులు దొర్లుతున్నాయి. వారింకా మమ్మల్ని పెళ్లిచేసుకోలేదు. అస్తమానూ భాస్కర్రావుని పెళ్లిమాట అడిగేదాన్ని. దానికి జవాబుగా ఈనెల్లోచేసుకుందాం, ఒచ్చేనెల్లో చేసుకుందామని కాలం గడుపుకొస్తుండేవాడు. అలా ఆరు మాసాలు గడిచిపోయాయి. మాదగ్గరున్నడబ్బు అయిపోవచ్చింది. విలాసాలను, వినోదాలను పూర్తిగా తగ్గించివేశాం. ఎక్కడైనా వుద్యోగంచూసుకోమని వేధించుకు తినేదాన్ని· నా మాట లక్ష్యపెట్టలేదు భాస్కర్రావు.

ఈ ఆరుమాసాల కాలంలోనూ నాలో గొప్పమార్పు వచ్చేసింది. ఎందుచేతనో అహంకారం ఎక్కువైంది. తరచు చెల్లెల్ని కూడ దూషిస్తుండేదాన్ని. ఆయన పగలంతా తిరిగితిరిగి యింటికొచ్చేవారు. ఆలా రావడం నాకు చాలా కోపాన్ని కలిగించేది. తోటి రామారావు ఏదో వుద్యోగంసంపాదించుకున్నాడు. ఆయన చూస్తే కాణీ సంపాదన లేకపోయినా వున్న దాన్ని ఖర్చుపెట్టేస్తున్నారనే అసూయ నాలో ఎక్కువైంది. రాను రాను ఆయన మాటకూడా లెక్కచేసే దాన్నికాదు. నాక్కావలసినడబ్బు తీసుకొని యిష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టుకునే దాన్ని.

కొంతకాలానికి ఆయనక్కూడా ఓ కంపెనీలో వుద్యోగం దొరికింది. నెలకు అరవైరూపాయలు యిచ్చేవారు. మద్రాసువంటి నగరంలో ఎలా గడపాలో మీరేచెప్పండి. అంచేత ఎవరి సంసారం వారు చేసుకొనేవాళ్ళం. మా దగ్గరున్న డబ్బంతా హారతికర్పూరంలా హరించిపోయింది. దానితో ఏదైనా వ్యాపారం పెట్టుకున్నా సరిపోయేది. అనవసరం ఖర్చుపెట్టేశామని బాధపడుతుండేదాన్ని. ఏదో వున్నదానితోనే ఆనందంగా గడిచిపోతుంది.

ఆలా ఏడాది తిరిగిపోయింది. ఆయనలో చాలా మార్పువచ్చేసింది. ఇదివరలోవున్న మోజు నామీద సన్నగిల్లిపోయింది. ప్రతిదానికి నేనంటే కోపం. ఏదో ఒకగిల్లి ఖజ్జాపెడుతుండేవారు. ఒక్కొక్కసారి వెధవసంసారం నేనేం చెయ్యను. ఎక్కడైనా పోతానని బెదిరిస్తుండేవారు. వారు కోపంగా వున్నప్పుడు ఎలా శాంతపరచాలో నాకుతెలుసు. మళ్లీ మెల్లగా మంచిమాటలుచెప్పి ఆయన మనస్సును నావైపుకు త్రిప్పుకునేదాన్ని. ఆయన నన్ను బుజ్జగిస్తూ "నేను కోపంలో ఏమో అంటాను వాటిని చేసుకోకుమణీ! నిజంగా నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించాలి. నాకోసం ఎంత త్యాగంచేశావు" అని అంటుండేవారు. నేనా మాటలకు పొంగిపోయేదాన్ని. అరె, మరిచాను. ఎంతసేపు నాగొడవే చెప్తున్నానుగాని సత్యవతిసంగతి చెప్పడం లేదుగా! రామారావుక్కూడా సత్యవతి అంటే అభిమానం సన్నగిల్లింది. ఇంకా అది నాకంటె ఎన్నోరెట్లు మంచిది కాబట్టి సరిపోయేది. అతడు ఒక్కొక్క రాత్రి యింటికే వచ్చేవాడుకాదట. బాగా త్రాగివచ్చి దాన్ని కొడుతుండేవాడట. చూశారా, చదువుకున్న విద్యావంతునికి ఎటువంటి బుద్ధులబ్బాయో? దానికి కారణం లేకపోలేదు. అతను స్నేహం చేసిన మిత్రులంతా ఆకోవకు చెందిన వారే. అట్లాంటప్పుడు రామారావుకి ఎందుకబ్బవు ఆటువంటి చెడ్డవ్యవహారాలు? రామారావుకి బుద్ధిచెప్పమని ఆయనతో చెప్పేదాన్ని. ఆయన నా మాట వినేవారుకాదు చాలాసార్లు చెల్లీ నేను ఏడుస్తూ కూర్చునేవాళ్లం.

కాలంగడుస్తుంది. వారిద్దరు గడించిన డబ్బుతో సంసారం గడవటంలేదు. యింట్లోచూస్తే ఏవస్తువు వుండేదికాదు· తెమ్మనిచెపితే మండిపడేవారు. చాలా కష్టాల్లో పడిపోయాం. అప్పుడప్పుడు మా పరిస్థితిచూసి ఓదార్చుతుండేది తాయారమ్మ.

ఆ రోజు కంపెనీకి శలవు. ఆయన యింటిదగ్గరే వున్నారు. మధ్యాహ్నం. పన్నెండుగంటలకి ఆయన, నేను, రామారావు, చెల్లీ కూర్చుని ఏవో కబుర్లు చెప్పుకుంటున్నాము. ఏదో పనివున్నవానిలా అర్జంటుగా మాదగ్గరకొచ్చాడు మురుగేశన్.

"యిప్పుడొచ్చావేం?" అంటూ లోపలికి ఆహ్వానించాడు రామారావు.

"ఏంలేదు. ఊరికినే చూసిపోదామని. ఆ-చెప్పడం మరిచాను భాస్కర్! నాగమణి పాటపాడుతుందా?" అని అడిగాడు మురుగేశన్.

"ఎందుకు?" అని ఆతృతగా అతని ముఖంవంక చూశారాయన.

"ఆ అందానికి తగట్టు పాటకూడా వుంటే......"

"వుంటే, సరిగా చెప్పరా?

"సినిమాల్లో నటించటానికి అవకాశం వస్తుందని"

"ఛ! సినిమాల్లోనా? నీకేమైనా మతి పోయిందేమిట్రా?" అన్నారాయన.

సినిమా అనేమాట వినేసరికి నిర్ఘాంత పోయి గుడ్లప్పగించి మురుగేశన్ వంక చూస్తూ వుండిపోయాను నేను.

"ఓరే అబ్బాయ్! మీపరిస్థితినంతా తెలుసుకున్నాను. మీరు ఎంత సంపాదించినా ఈ కుటుంబానికి సరిపోదు" అన్నాడు మురుగేశన్.

"అందుచేత సంసారంచేసుకుండే స్త్రీ సినిమాల్లో జేరడమా? వద్దువద్దు అడుక్కునైనా పెంచుతాను" అన్నారు ఆయన.

"నీవు వట్టి పిచ్చివాడవురా! నాగమణి ఒక్కపిక్చర్‌లో నటించిందంటే మీకు రెండుసంవత్సరాలకు సరిపోయే డబ్బు వస్తుంది. చిత్రంలో నటించింది కదా అని ప్రజలు ఎంతో గౌరవిస్తారు. ఒకమాటచెప్తాను విను. ఈ నాడు సినిమాతారలకున్న గౌరవం మరెవరికి లేదంటే నమ్ము. నీ అదృష్టం బాగుండి ఆమె ఒక ప్రముఖతార అయిపోతే నిన్ను పట్టుకోగలమా?" అన్నాడు మురుగేశన్

అతని మాటల్నిబట్టి ఆయన కొంచెం లొంగారు. "ఒరే మనకున్నగౌరవం పోదు సినిమాల్లో నటిస్తే" అన్నారు.

"డబ్బుంటే అదెక్కడికిపోదు. నా మాటవిను భాస్కర్. కావాలంటే నా సలహాకూడా యిస్తాను"అన్నాడు మురుగేశన్.

ఆయన బాగా ఆలోచించి "ఇంతకీ మణి ఏమంటుందో?" అన్నారు.

"ఏమంటాను. మీకిష్టమైతే నాకూ యిష్టమే. సినిమాల్లో జేరదామని అనేక మంది యువతులు ఎన్నెన్నో కలలు గంటున్నారు. ఇటువంటి సదవకాశాన్ని జారవిడుచుకోటం ఎందుకు?"అన్నాను.

"సరే నీవేమంటావు రామారావ్?" అనడిగారు రామారావుని.

"తప్పక ప్రోత్సాహిస్తాను - ఛాన్సు వస్తే అంతకంటె మించిం దేముంది?" అన్నాడు రామారావు.

"ఆలాగేచేద్దాం. ఇంతకీ ఎవర్ని కలుసుకుంటే పని జరుగుతుందిరా?" అని మురుగేశన్‌ని అడిగారు ఆయన.

"ఈ మేడపైన ఒక అసిస్టెంట్ డైరెక్టరున్నాడు. ఆయన్ను పట్టుకుంటే పని జరగవచ్చు" అన్నాడు మురుగేశన్.

"ఆయన చాలా మంచివారు. నేనే వెళ్లి మాట్లాడుతాను" అన్నాను నేను.

ఆ తరువాత చెల్లిలు వుద్దేశాన్ని అడిగాను. ఆమె ఏం జవాబు చెప్పలేదు. నేను గట్టిగా ఒత్తిడిచేసి అడిగితే అన్ని ఆలోచించుకొని దిగమంది. "ప్రతి దానికి ముందుగానే అడ్డువేస్తావేమే! నేను అభివృద్ధిలోకి రావడం నీకిష్టం లేదన్నమాట" అని దురుసుగా నాగది లోకి వెళ్ళిపోయాను.

"సినిమా అనే బీజం ఎప్పుడైతే నా హృదయంలో నాటుకుందో అదే రాను రాను మొక్కక్రింద తయారైపోయింది. ఎప్పుడు సినిమాల్లో జేరదామా" అని ఆలోచిస్తూ పిచ్చిదానిలా తయారైపోతు న్నాను.

నాలుగురోజులు గడిచాయి. నాలో సినిమాపిచ్చి వదల్లేదు. ఆ విషయం తాయారమ్మ పిన్నితోచెపితే "అటువంటి పిచ్చివేషాలు వేయక, అబ్బాయిలతో చక్కగా సంసారం" చేసుకోమంది.

"అయితే నీవెందుకు నటిస్తున్నావ్?" అని తిరుగుప్రశ్న వేశాను.

"ఎందుకా? ఆ సంగతి తర్వాతచెప్తాలే. అందులోవుండే సాధకబాధలు నీకు తెలియవు. అయినా, యిప్పుడు నీకెవరు ఛాన్సు యిస్తారు" అంటూ నవ్వింది.

ఆమెమీద నాకు ఈర్ష్యపుట్టుకొచ్చింది. ఎంతో తొందర్లో సినిమాల్లో జేరాలని ప్రతిజ్ఞచేసుకున్నాను.

ఆరోజు సాయంత్రం అసిస్టెంట్ డైరెక్టరుగార్ని కలుసుకుందామని మేడపైకి వెళ్ళాను. ఆయన గదిలో ఒంటరిగా కూర్చొని ఏమిటో రాసుకుంటున్నాడు. నన్ను చూడగానే రాయటంమాని "ఏం కావాలమ్మా?" అనడిగాడు. నాకు మాత్రం అతన్ని చూచేసరికి భలేనవ్వు వచ్చింది. అతనికి యిరవైఅయిదేళ్ళు


# సిప్పిలినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు, మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, నలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంధి, తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్ల మూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణపరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును. 20 పూటలమందు రూ. 3=50 న పై.

ధనలక్ష్మి అండ్ కో.,

త. పె. నం. 1376, మద్రాసు-1.

వుంటాయి. మనిషి ఎర్రగా మంచి అందంగా వున్నాడు. ఎంతో వయస్సు మళ్లినవాడిలా ఏంకావాలమ్మ అని అడగటంలో నవ్వురాక ఏంచేస్తుంది? పైట కొంగు ముఖానికి అడ్డంగా పెట్టుకొని నిల్చున్నాను,

"లోపలికిరండి. మీరు క్రిందవాటాలో వుంటున్నారుకదూ?" అన్నాడాయన.

"అవునండి. మిమ్మల్ని ఓసహాయం కోరడానికి వచ్చాను" అన్నాను.

"ఏమిటది? వీలైతే తప్పకచేస్తాను చెప్పమ్మా?"

"మీరు సినిమా డైరెక్టరుకదూ?"

"అవును"

"నాకు సినిమాల్లో నటించాలని కుతూహలంగావుంది. మీరేదైనా అవకాశం యిస్తారేమోనని"

ఆయన కొద్దిసేపు ఏం మాట్లాడలేక పోయాడు. ఆ తర్వాత ఏదో బాధతో "నీకు నాసహాయం ఏం లభించదమ్మా! అయినా సినిమాల్లో నటించడం చాలా కష్టం. ఎందుకు మీరు అవ్యామోహంలో పడ్డారు?" అన్నాడు.

"మీ కాళ్ళుపట్టుకుంటాను. ఏదైన చిన్నపాత్ర యిప్పించండి. మీమేలు జన్మలో మరచిపోను. సదా కృతజ్ఞురాలనై వుంటాను" అన్నాను.

నేను అంత యిదిగా అడుగుతుంటే ఆయన ఏమీ అనలేక "సరేనమ్మా, ప్రయత్నిస్తాను" అన్నాడు.

నాకెంతో సంతోషమైంది అమాటకు, ఆయనకు నమస్కరించి క్రిందకు దిగి వచ్చేశాను.


ఒకనెల తిరిగిపోయింది. ఆ డైరెక్టరు గారివల్ల ఏం లాభం కనిపించలేదు. భాస్కర్రావుకూడా సినిమాల్లో చేరొద్దని నిర్బంధంచేశారు. ఇంక నాకు సినిమాల్లో నటించే అవకాశంలేదని విచారించాను.

కాని అదృష్టవశాత్తు మురుగేశన్ నాకో వుపకారం చేశాడు. మద్రాసులో ఎవరో కొత్తగా కంపెనీ పెట్టారని వారు నిర్మించబోయే చిత్రంలో కొత్తవారికి అవకాశం యిస్తున్నారని, రేపేవెళ్లి కలుసుకోమని సలహాయిచ్చాడు. ఆ విషయాలేమీ ఆయనతో చెప్పలేదు. రేపు ఆయనకు తెలియకుండా ఆ కంపెనీకి వెళ్ళాలని నిశ్చయించుకున్నాను.

(ఇంకా వుంది)



మీరు కోరినవన్నియు సమకూడును




నమ్మకాన్ని విడవకండి! మీకార్యములన్నియు సమకూడును!! ఆశలన్నియు నెరవేరును!!! సూర్యచంద్రగ్రహణములలో పరిశుద్ధము చేయబడినది. ఈ మాంత్రిక ఉంగరమును ధరించినచో మీరు ప్రేమించిన ఏ స్త్రీ యయినను ఎంతదూరంలో ఉన్నదయినను, మీ పాదాక్రాంతమై మీరు చెప్పినటుల చేయుటకు సిద్దపడుదురు. అన్ని అడ్డంకులను, విరోధములను జయించి మీరు ప్రేమించినవారినే పెండ్లిచేసుకొనవచ్చును. వ్యవహారములు, వర్తకము, చేతిపనులు, పరీక్ష మున్నగువానిలో విజయమును పొందవచ్చును. చెడ్డగ్రహములవలన యేర్పడునట్టి దుష్ఫలితములు మారి అదృష్టదేవతానుగ్రహమునకు పాత్రులు కాగలరు. దీర్ఘాయువు, ఎనలేని అయిశ్వర్యము, శాంతి సమాధానములతో జీవింపగలరు.



| | |
|---|---|
| మాంత్రిక ఉంగరము ఖరీదు | 1—15—0 |
| స్పెషల్ ఉంగరము | 3— 0—0 |
| స్పెషల్‌శక్తిని పొందినది | 3—15—0 |

విద్యుద్వేగములో ఫలితమిచ్చునది. ఫలితములేనిచో ఉంగరము ఖరీదు వాపస్. (తపాలఖర్చు వేరు)

RAJ JYOTISHI Pt. DEV DUTT SHASTRI TANTRIK, (C.G.M.) JULLUNDUR CITY, E. PUNJAB.



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

## 8

ఆ మర్నాడు ఆయన కంపెనీకు వెళ్లిపోయిన తర్వాత నేనూ, మురుగేశన్ ప్రొడక్షన్ అఫీసుకెళ్లాం! ఆఫీసులో చాలా మంది కూర్చుని దేనిగురించో చర్చించుకుంటున్నారు. హఠాత్తుగా లోపలికెళ్లిన మావైపు వా రందరిదృష్టి ప్రసరించింది. అందులో కొందరు నావంక వింతగా చూశారు. మరికొందరు చూసీచూడనట్లుగా వారిచర్చలో మునిగిపోయారు. వారుచేసిన పనికి నాకెంతో సిగ్గు అనిపించింది.

అలా మాట్లాడుతున్న వారందరిలో ఒకాయనలేచి మాదగ్గరకొచ్చి మురుగేశన్‌తో మాట్లాడాడు. మురుగేసన్ నన్ను ఆయనకు పరిచయం చేశాడు. ఆయన నా ముఖం వంక తీక్షణంగాచూసి "ఇప్పుడేం కొత్తవారికి అవకాశంలేదు" అన్నాడు.

"అలాక్కాదు హరీ! ఈమెకు ఏదో ఒక ఛాన్సు యిప్పించేలాచూడాలి. నమ్మించి తీసుకొచ్చాను" అన్నాడు మురుగేశన్.

"అయితే ప్రొడ్యూసర్‌గారితో మాట్లాడండి"

"ఆయన యిప్పుడెక్కడవున్నారు?"

"ఇంటిదగ్గర వుంటారు. సాయంత్రం అయిదుగంటలకొస్తె దొరుకుతారు"

"మరి వీరంతా ఎవరు?"

"సాంకేతికబృందం- అందులోనున్న ముసలాయన కవి. ఆ రెండో ఆయన డైరెక్టర్. మిగిలినవారు...దానికేంగాని సాయంత్రం మీరుకనిపించండి" అంటూ యథాస్థానంలోకెళ్లి కూర్చున్నాడాయన. వెంటనే మేం అక్కడ్నించి బయటికొచ్చేశాం.

అ సాయంత్రం అయిదు గంటలకి ఆయన యింటికి రాలేదు. ఒకవేళ వస్తే బీచ్‌కెళ్ళానని చెప్పమని సత్యవతితో చెప్పి మళ్లీ ఆ కంపెనీదగ్గర కెళ్లాను. నేను వెళ్లేటప్పటికే మురుగేశం నాకోసం కాచుకూచున్నాడు, నన్ను చూడగానే "యిప్పుడే ప్రొడ్యూసర్‌గారు వచ్చారు" అంటూ నన్ను కూడ వెంటబెట్టుకుని లోపలకు తీసుకెళ్లాడు.

ప్రొడ్యూసర్ ఎవరితోనో మాట్లాడుతున్నారు. మేం బయట్నించి లోపలికి నౌఖరుచేత కబురు పంపించాం. పది నిమిషాల్లో నౌఖరు మాదగ్గరకొచ్చి "మిమ్మల్ని రమ్మంటున్నార"ని చెప్పాడు. యిద్దరం ఆయనగదిలోకి వెళ్ళాం. ప్రొడ్యూసర్ కుర్చీలోకూర్చుని కొన్ని ఫొటోలను తిరగవేస్తున్నారు. ఆయనకు సుమారు నలభైయేళ్ళుంటాయి. మనిషి లావుగా, పొట్టిగా వున్నారు గ్లాస్కో పంచ, సిల్కు లాల్చి ధరించారు. కళ్లకి జోడు, చేతిని బంగారపుగొలుసు వాచీవున్నాయి. లోపల కెళ్లిన మురుగేశన్ ఆయనకు నమస్కరించాడు. ఆయన మావంకచూసి కూర్చోమన్నాడు. యిద్దరం అక్కడే కూర్చున్నాం.

ఒక పావుగంట పోయినతర్వాత ఆయన నన్ను పరకాయించి చూసి "యింతవరకు యేనాటకాల్లో నటించావు?" అనడిగాడు.

"నటించలేదండి-ప్రస్తుతం నటించాలని కుతూహలంగావుంది"అని జవాబు చెప్పాను.

"పేరేమిటి? ఏవూరునుండివచ్చావ్?"

"యిక్కడ మావారికి ఓ కంపెనీలో వుద్యోగం. పాటపాడతాను. తర్ఫీదు యిస్తే నాట్యంకూడా చేస్తాను. నాపేరు నాగమణి" అన్నాను.

"అయితే మీఫొటోలు కొన్ని తీయించాలి" అని ఫొటోగ్రాఫర్ని పిలవమన్ని నౌఖరుతో చెప్పాడు.

ఒక అరగంటలో ఫొటోగ్రాఫర్ కెమెరాపట్టుకొని నాదగ్గరకొచ్చి మూడు ఫొటోలను వివిధభంగిమల్లో తీశాడు. ఆ తర్వాత రేపుసాయంత్రం కనిపించ మని ప్రొడ్యూసర్ చెప్పాడు. వారికి నమస్కరించి బయటికొచ్చాం.

నేను యింటికి తిరిగి వచ్చేసరికి తొమ్మిదైంది. అప్పటికే ఆయన యింటి కొచ్చేశారు. నేను వారితో చెప్పకుండా వెళ్లినందుకు చాలా సేపు ఏమిటో గొణు క్కున్నారట. నన్ను చూసికూడా మాట్లాడలేదు. నేనేవెళ్లి పలకరించ బోయాను. ఆయన కోపంతో "అప్పుడే వచ్చేశావేం? యింకా అక్కడక్కడ షికార్లుతిరిగి రాలేకపోయావా? నాకేం సంసారంచేసేదానిలా కనిపించడం లేదు" అన్నారు.

ఆయనమాట నాకు కోపాన్ని కలిగిం చింది. "ఎక్కడికెళ్ళానని నా మీద అంత కోపపడుతున్నారు. మీరు సంపా దించే డబ్బుతో షికార్లకెళ్లడమే లోటొ చ్చింది" అన్నాను.

"నోరుముయ్. అమాత్రం సంపా దిస్తున్నాను కాబట్టే ఈ స్థితిలోనైనా వున్నావు. లేకపోతే ఈ మహాపట్నంలో అడుక్కుతినేదానివి" అన్నారు.

"నా కారాత పట్టక్కర్లేదు. పదేపదే ఎందుకా మాటంటారు" అంటూ ఏడు స్తూ గదిలోకి వెళ్లిపోయాను.

ఆ మర్నాటి ప్రొద్దుట్నుంచి కూడా అయన నాతో సరిగా మాట్లాడటం మానే శారు. సంసారంలో ఇటువంటి కలతలు రావడం సహజమే! అయనే తిరిగి త్రోవ లోకి వస్తారనుకున్నాను. మామూలుగా కాఫీ తీసుకెళ్లి అయనముందు పెట్టాను. ఏం మాట్లాడకుండా త్రాగారు. తిరిగి పదిగంటలకి అన్నంవడ్డించి పిలిచాను. ఆయనవచ్చి భోజనందగ్గర కూర్చు న్నారు. ఆయన్ని ఎన్నోప్రశ్న లడిగాను. ఒక్కదానికి జవాబు చెప్పలేదు. ఆఖ రికి నాప్రాణం విసిగి "నేనుచేసిన తప్పే మిటో చెప్పరాదూ? ఎందుకా మూగ నోము" అన్నాను.

"నిన్న నాతోచెప్పకుండా ఎక్కడి కెళ్లావు" అన్నారు.

"ఏం ఎక్కడకైనా వెళ్లితే మీతో చెప్పాలా"

నా అధీనంలో వున్నంతకాలం చెప్పి తీరాలి. నా ఆజ్ఞలేకుండా యే పనిచేయ డానికి వీల్లేదు"

"ఏదో పొరపాటు జరిగింది. మీ రింతదిగా మారిపోతా రనుకోలేదు. సరే, ఈరోజు సాయంత్రం నాకు పనుంది"

"ఏమిటాపని"

"ఒక స్నేహితురాలింటి కెళ్లాలి"

ఈరోజువద్దు - రేపెళ్ళవచ్చు. మీ చెల్లెల్ని చూసైనా బుద్ధితెచ్చుకో. సంసార స్త్రీ అస్తమాను తిరకూడదు" అంటూ లేచి కంపెనీకి వెళ్లిపోయారాయన.

సాయంత్రందాకా నామనస్సు మన స్సులోలేదు. ప్రొడ్యూసర్ గారు సాయంత్రం రమ్మన్నారు. ఒకవేళ వెళ్లకపోతే ఆ ఛాన్సు మరొకరికిస్తారేమో! ఇటువంటి మంచి అవకాశాన్ని జార విడుచుకోడం తెలివితక్కువ. ఎలా గైనా వెళ్లి తొందరగా వచ్చేయాలని నిర్ణయించుకొన్నాను.

నాలుగ్గంటలకి చెల్లెమ్మ వద్దంటున్నా వినకుండా ప్రొడక్షన్ ఆఫీసు కెళ్ళాను. అప్పటికింకా ప్రొడ్యూసర్ రాలేదు. ఆఫీసుగదిలో కూర్చుని ఒకాయన ఏమిటో రాసుకుంటున్నాడు. నేను సరా సరి అతనిదగ్గరకెళ్లి నమస్కరించాను. అయన నాకు ప్రతినమస్కారంచేసి ఎవరుకావాలి?" అనడిగాడు.

"నిర్మాతగారు యింకరాలేదా?" అన్నాను.

"వస్తారు ఏంపనిమీద వచ్చారు?"

"సినిమాల్లో జేరదామని, నిన్న వచ్చాను. ఈవేళ రమ్మన్నారు"

"ఓహో, నిన్న ఫొటోలుతీశారు మీకేనేమిటి?

"అవునండి బావున్నాయా?"

"బాగానేవున్నాయి గాని, సినిమాల్లో నటించడం మాటలుకాదు. యిక్కడ ప్రతి ఒక్కరికి అడుగులకు మడుగు లొత్తాలి. అవన్నీ ఆలోచించారా?"

వెంటనే నేను ఆలోచనలో పడ్డాను. అయనకేం సమాధానం యివ్వలేదు. ఇంతలో నిర్మాతగారువచ్చినన్ను కూర్చో మనిచెప్పి మరొక గదిలోకి వెళ్లారు.

అలా ఒంటరిగా ఆ గదిలో రెండు గంటలవరకు కూర్చొన్నాను. గడి యారం ఏడుకొట్టింది. పక్కగది తలుపు తోసుకొని మొదట నాతో మాట్లాడి నాయన నా గదిలోకొచ్చి "మీతరుపు యిక్కడెవరున్నారు?" అని అడిగాడు.

"మావారున్నారు-ఎందుకండి?"

"యిందాకా మీతోచెప్పాను జ్ఞాపక ముందా? యిక్కడివారందరికి లోబడి వుండాలి"

"అంటే, ఏంచేయాలి?"

అతడు ఏదో చెప్పాలని సిగ్గుచేత మానేశాడు. నేనది గమనించి 'ఏమిటో చెప్పండి' అన్నాను.

"ప్రొడ్యూసర్‌గారికి మీరు నచ్చా రట. అయన్ను తృప్తిపరచటం మీ వంతు" అన్నాడు అదోలా మొహంపెట్టి.

"ఏమిటి?" అన్నాను ఆశ్చర్యంగా నేను'

"ఆయన కోరిక తీరిస్తే తప్పక అవ కాశం వస్తుంది" అన్నాడు.

"ఛీ! ఇదా మీరుచేస్తున్నపని? చిత్రం తీయడమంటూ మొదలెట్టి డబ్బుంది కదాయని అందమైన ఆడవాళ్ళను అవి

నీతిపాలుచేయ ప్రయత్నిస్తున్నారా? ఎవరు నాకు అవకాశం యివ్వక్కర్లేదు. మీ నిర్మాతను నీతిగాబ్రతకమని చెప్పండి" అంటూ దురుసుగా బయటి కొచ్చేశాను.

బయటి కొచ్చేశానన్న మాటేగాని, నాకు పూర్తిగా మతిపోయింది. కొద్దిసేపు షికారువెళ్దా మనుకున్నాను. అప్పుడే టైం ఏడున్నర అయింది. పైగా యింటి దగ్గర ఆయన ఏమంటున్నారో అని భయం. ఆయన్నెదిరించి వచ్చినందుకు ఫలితం ఏం కనిపించిందిలేదు. చిత్ర పరిశ్రమ ఇంత అవినీతికరంగా వుందా? సినిమాల్లో నటించడాని కొచ్చిన ఆడ వాళ్ల నందరిని వల్లోవేసుకొని, తర్వాత ఇష్టముంటే అవకాశమిస్తారు లేకపోతే లేదు. అవిధంగా మోసపోయేకంటె సినిమాపిచ్చి వదులుకోవడమే వుత్తమం అనుకున్నాను.

నెమ్మదిగా యింట్లో ప్రవేశించాను. ఆయన యింటిదగ్గరలేరు. చెల్లెమ్మను పిలిచి అడిగాను 'వచ్చి ఎక్కడికో వెళ్లా'రని చెప్పింది. నేను భోంచేసి పడుకున్నాను.

రాత్రి పదిగంటలకి ఆయన తిరిగి వచ్చారు. నా గదిలోకివచ్చి చాపతీసుకొని అరుగుమీదకెళ్ళి పడుకున్నారు. వారిని చూస్తుంటె నాకెందుకో దుఃఖం పొర్లుకొచ్చింది. దేవుడులాంటి మనిషిని ఎందుకు కష్టపెడుతున్నాను. వెళ్లి కాళ్ల మీదపడి క్షమించమని అడుగుదామనుకున్నాను. కాని అందుకు అంతరాత్మ అంగీకరించలేదు.

ప్రొద్దుట నేను కాఫీ పట్టుకెళ్లినప్పుడు "నీకెన్నోసార్లు చెప్పాను యిల్లు కదల వద్దని బుద్ధిలేదూ?" అన్నారు ఆయన.

"ఎన్నిసార్లు వెళ్లానేమిటి? నిన్నా మొన్నేగా!" అన్నాను నేను.

"నాకే ఎదురుచెప్తున్నావ్. నీలాంటి దాన్ని తీసుకొచ్చి చాలా బాధపడుతున్నాను"

"నేను నీతోవచ్చి ఎన్నో కష్టాలపాలయ్యాను. ఆరోజు నిన్ను మనసారా ప్రేమించాను, పువ్వుల్లోపెట్టి పూజిస్తానంటిరిగా. యిదేనేమిటి, రాత్రి మీరు ఒంటరిగా అరుగుమీద ఎందుకు పడుకున్నారు?"

"గదిలో పడుకోటం యిష్టంలేక"

"నిజమే నేను చుప్పనాతిని. పడుకుంటే గొడవపెడతాను"

"ఛ! ఏంమనిషో ఏంలోకమో!"

"అవును-నేను చెడ్డదాన్నే నాతో కొంచెం జాగ్రత్తగా మాట్లాడండి"

"అబ్బబ్బ! నన్ను ఎన్నోబాధలకు గురిచేస్తున్నావు. నీకు సంసారం చేద్దామని లేకపోతే చెప్పరాదూ ? నాత్రోవ నేను చూసుకుంటాను"

"సంసారం చేయకపోతే ఏంచేద్దామనుకుంటున్నానేమిటి? '

"నిన్న సినిమా కంపెనీ కెందు కెళ్ళావు?"

"అదెవరు చెప్పారు?"

"మా కంపెనీ గుమాస్తా - అందరు నన్ను హేళనచేస్తున్నారు. ఇదుగో ఈ రోజునుంచైనా నేను చెప్పినట్లు వింటే ఈ యింట్లో నీకు స్థానముంటుంది." అంటూ ఆయన కోపంగా బయటకెళ్ళి పోయారు.

నేను వెర్రిదానిలా కాఫీగ్లాసు తీసుకొని వంటింట్లోకి వెళ్లాను. చెల్లి కూర గాయలు తరుగుతోంది. నేను ఆమె పక్కనే కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాను. "అలాగున్నావేం అక్కయ్యా ? బావ ఏమైనా అన్నాడా?" అని అడిగిందిచెల్లి.

"లేదు, మనజీవితాలు తారుమారు అయ్యాయి చెల్లీ" అంటూ కళ్ల నీళ్లు పెట్టుకున్నాను.

"అవునక్కా! నేను యింతకాలం చెప్పలేదు. అయన నన్ను ఎంతగానో బాధలు పెడుతున్నారు. రాత్రి త్రాగొచ్చి నన్ను నానామాటలు అన్నారు. అక్కయ్యా! మన అజ్ఞానం, తొందరపాటు మనల్ని ఏస్థితికి తీసుకొచ్చిందో చూశావా! అప్పుడే చెపితే విన్నావా. విధి మనల్ని తప్పుత్రోవ తొక్కమంది. వారిని నమ్మి వచ్చాం. చంపినా బ్రతికించినా వారిదే భారం" అంది చెల్లి విచారిస్తూ.

నేనేం మాట్లాడలేదు. నేను ఎలాగు బాధలుపడుతున్నాను. రానన్న చెల్లెల్ని ఎందుకు తీసుకొచ్చాను? దాన్నిబ్రతుకు నాశనంచేసేశానని పొర్లిపొర్లి ఏడ్చాను. యికనుంచైనా వారిమాట జవదాటకూడదని నిశ్చయించుకున్నాను.

ఆగొడవజరిగి వారంరోజులైంది. ఒక రోజు రాత్రి యిద్దరు యింటికి రాలేదు. ఎక్కడికైనా వెళ్ళారనుకున్నాను. ఆ మర్నాడుకూడా రాలేదు. తర్వాత వారం రోజులుకూడా వారిజాడేంలేదు. వారి సంగతి ఎవరితోను చెప్పలేదు. తాయారమ్మ అడిగితే ఊరుకెళ్ళారని అబద్ధం చెప్పాను. ఎందుచేతనంటే వారు ఎప్పటికైనా తిరిగి వస్తారని నా అభిప్రాయం.

పదిహేనురోజులు గడిచాయి. వారు మమ్మల్నివిడిచి ఎక్కడికో వెళ్లిపోయారని నిశ్చయించుకున్నాను. ఎంత మోసంచేసారు ? లేవదీసుకొని వచ్చినపుడు ఎంత తీపిగా మాట్లాడారు? జీవితాంతంవరకు వదలమని బాసచేసారే ? ఎంతోప్రేమగా చూస్తామన్నారే? అవన్నీ ఏమైనాయి? వారికి మామీద మోజు తీరిపోయింది. పువ్వునునలిపి వాసనచూసి అవతల పారేసినట్లు, మమ్మల్ని అనుభవించి వదిలేసి వెళ్లిపోయారు. ఎంత కపటనాటకం ఆడారు? అయినా వారి తప్పులేదు. తమ అవసరంకోసం ఎన్నో అబద్ధాలాడారు. వాటి నాలోచించకుండా తొందరపడినందుకు చక్కని గుణపాఠాన్ని బోధించారు. మొగాళ్లను

నమ్మి మా జీవితాలను మేమే నాశనం చేసుకున్నాం. వారంత దుర్మార్గపుపని చేస్తారనుకోలేదు. చెల్లి ఏకధారగా ఏడ్వటం ప్రారంభించింది. ఆమెను చూస్తుంటే నాకేం తోచలేదు. ఆనందంగా గడపవలసిన వయస్సులో మాకెందుకీ కష్టాలు? చేసుకున్న కర్మ అనుభవించక తప్పదు. తిరిగి ఏ ముఖం పెట్టుకొని యింటికివెళ్లడం? మరి అటువంటి పెద్దపట్నంలో రెండుజీవాలు ఎలా బ్రతకడం? అన్నివిషయాలు తాయారమ్మతో చెపుదామనుకున్నాను.

ఆ రాత్రి ఆమెతో మా కథంతా పూసగుచ్చినట్టు చెప్పాను. ఆమె ఓసారి బాధగా నిట్టూర్చి "మీకథ వింటుంటే నాకథ జ్ఞాపకంవస్తుంది. ఇప్పటికి ఇరవైసంవత్సరాలమాట. నేను ఒక గొప్పింటివారమ్మాయిని. మీలాగే ఒక దుర్మార్గుని నమ్మి పదివేలరూపాయల ఆస్తితో అతనివెంట వచ్చాను. ఈపట్నంలో రెండేళ్లు నాతో కాపరంచేశాడు. నాదగ్గరున్న డబ్బంతా అయిపోవడంతోటే నన్నువిడిచి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఎన్నో వడిదుడుకులకు లోనై ఈనాటికి జీవితాన్ని నిలద్రొక్కుకున్నాను. ఇప్పుడైనా విషయం పూర్తిగా తెలిస్తే అసహ్యించుకుంటారు. చూడమ్మా! మొగవాళ్లను నమ్మి మోసపోయినందుకు మనమే నిందించుకోవాలి. వారి ననవలసిన పనిలేదు. ఈ పూట భోంచేశారా?" అని అడిగింది.

"లేదు-నిన్నటినుంచి ఇంట్లో బియ్యం లేవు. రేపో ఎల్లుండో యింటికి అద్దె కట్టాలి. ఏంచేయాలో తోచడంలేదు" అన్నాను నేను.

"ఈరోజునుంచి మాయింట్లో భోంచేయండి. అంతపెద్దవాటా ఎందుకు? నాయింట్లో ఓ గదియిస్తాను, అందులో వుండండి" అంది ఆమె.

ఆమె మంచితనానికి, ఆప్యాయతకు ఎంతో ఆనందించాను "నీవు నాకు తల్లిలాంటిదానివి" అన్నాను.

"సరే, ఎందుకైనా మంచిది. ఎక్కడైనా సినిమాఛాన్సు లభిస్తుందేమో చూస్తాను" అంది.

ఆ మరునాటిరోజే మే మా వాటాను ఖాళీచేసి తాయారమ్మగారి యింట్లో వుంటున్నాం కాని నా బుర్రమాత్రం పూర్తిగా చెడిపోయింది. రేపటినుంచి జీవితం ఎలా గడుస్తుంది? మా భారం ఎంతకాలమని తాయారమ్మ తనమీద పెట్టుకుంటుంది? తర్వాత ఆమె మనసు మారితే! ముందుగానే జాగ్రత్తపడాలి అనుకుంటుండగా ఓ ఆలోచన తట్టింది. మొన్న వెళ్ళిన సినిమాకంపెనీకెళ్ళి ప్రొడ్యూసర్ గారిమాట వింటే డబ్బుకేం లోటుండదు. పైగా సినిమాల్లో నటిస్తే ఎంతో పేరువస్తుంది. కాని అందుకు నా మనస్సు అంగీకరించలేదు. డబ్బుకోసం మానాన్ని బలిచేయడమా? అది పాపమని తెలుసు. దానికి ఎన్నిబాధలు పడాలో పడతాను. అదే నా బ్రతుకు తెరువులా కనిపించింది. పోనీ ఏ మురుగేశన్నో బ్రతిమాలదామంటే అతను మద్రాసువదలి ఎక్కడికో వెళ్ళిపోయాడు. యింక మరోటి కనిపించలేక ఆ మర్నాడే కంపెనీకి వెళ్దామనుకున్నాను" అని నాగమణి బరువుగా నిట్టూర్చి మంచినీళ్లు త్రాగివస్తాననిచెప్పి లోపలకెళ్లింది.

నేను నాచేతిగడియారంవంక చూశాను. రాత్రి పన్నెండుగంటలైంది. కళ్ళు బరువెక్కుతున్నాయి ఆమెకథ వినడానికి నాకు ఓపిక నసించింది. ఆమె తిరిగి వచ్చినతర్వాత "యింక ఈరోజుకి వద్దు. నిద్రవస్తుంది" అంటూ పైకి లేచాను.

"ఇంతరాత్రి అంతదూరం నడిచి ఎలా వెళ్తారు?" అని అడిగింది.

"ఫరవాలేదులే"

"పోనీ రాత్రి యిక్కడే పరుండి ప్రొద్దుట వెళ్ళకూడదు"

"అబ్బే వద్దు-నీకు మళ్లీ శ్రమ"

"నాకేంశ్రమ- మీ రా మంచంమీద పడుకోండి. నేను చాపవేసుకొని మరొక గదిలో పరుంటాను. ఏం కొంపతీసి పూర్వపు సంఘటన జ్ఞాపకంవస్తుందా" అంది చిన్నగా నవ్వుతూ.

పూర్వపు సంఘటనంటే ఆ రోజు రాత్రి నన్ను ఒంటరిగా కలుసుకున్న సంఘటన ఒక్కసారి నాకళ్లముందు మెదిలినట్లు అయింది. "అదేంకాదు మణీ! యింటికెళ్లకపోతే మంజుల కంగారుపడుతుందని" అన్నాను.

"ఆమెకేం భయంలేదు. తీరా మీరే ఏదో భయపడుతున్నారేమోనని.నేనేం... మిగిలినమాట అనలేకపోయింది నాగమణి.

ఏమైతేనేం ఆరాత్రి అక్కడే గడిపాను. రాత్రి చాలాసేపు మెలకువగా వుండుటంవల్ల ఆ ప్రొద్దుట పెందలాడే మెలకువ రాలేదు. తూర్పువైపునున్న కిటికీలోంచి సూర్యకిరణాలు నా ముఖం మీదపడి వేడినికలిగిస్తున్నాయి. ఇంతలో నాగమణి నాదగ్గరకువచ్చి "చాలా ప్రొద్దెక్కింది లేవండి బావగారూ!" అంది.

తర్వాత కాఫీతీసుకొని మళ్లీ రెండు రోజుల్లోగాని కనిపించనని చెప్పి యింటి కొచ్చేశాను.

(ఇంకా వుంది)



వైద్యులు కండు

*

ఇంట్లో ఉంటూనే తపాల మూలంగా
హోమియోపతి నేర్చుకొనండి!
ప్రభుత్వంచే అంగీకరింపబడిన కళాశాలచే
M.D.H.డిప్లొమా యీయబడుచున్నది
సుఖ జీవనము.
ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

★

INDIAN
HOMEOPATHIC COLLEGE
(C. G. M.)
Jullundur City.



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

**9**

ఆరోజు ఆఫీసుకు శలవు. పదిగంటలకు భోంచేసి నాగమణి దగ్గర కెళ్లాను. నన్ను ఎంతో ఆప్యాయంగా ఆదరించి తర్వాత జరిగినకథ చెప్పడం ప్రారంభించింది.

ఇంట్లో గడవటం కష్టంగావున్నందువల్ల నేను ఆ నీచప్పనికి పాల్పడ్డాను. ఆ మరుసటి రోజే ప్రొడక్షన్ ఆఫీసు కెళ్లాను. నేను మళ్ళీ వెళ్ళడం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. నేను అక్కడ ఎవరితోను మాట్లాడకుండా సరాసరి నిర్మాత దగ్గర కెళ్లాను. ఆయన నన్నుచూసి "యింత కాలానికి మనస్సు మారిందా?" అని అడిగారు.

"మీలాంటి వారి ఆదరణవుంటే నాకేం లోటు" అన్నాను నేను.

"అయితే నిన్ను తప్పక పెద్ద స్టార్‌ని చేసేస్తాను. నా చిత్రంలో నాయిక పాత్ర నీకే యిస్తాను" అన్నారు ఆయన సంతోషంతో.

"చాలా సంతోషం—తిరిగి రాత్రికి కలుసుకుంటాను" అని చెప్పి యింటి కొచ్చాను.

రాత్రి తొమ్మిది గంటలకు ఆయన దగ్గరకెళ్లాను. రెండు వందల రూపాయలు నా చేతికిచ్చి దాచుకోమన్నారు. ఆ రాత్రి నా శరీరాన్ని ఆ నిర్మాతకు అప్పగించాను. అతను ఆనందంతో రేపువచ్చి కాంట్రాక్టు కాగితం మీద సంతకం పెట్టమన్నాడు. తెల్లవారిన తర్వాత యింటి కొచ్చాను "రాత్రి ఎక్కడున్నావని" చెల్లి అడిగింది.

"ఎక్కడేమిటి, స్టుడియోలో. కొంత షూటింగ్‌కూడా జరిగింది" అన్నాను.

"ఇప్పటికి కాలం కలిసి వచ్చిందమ్మా" అంటూ అభినందించింది తాయారమ్మ.

తీరాజేసి ఆమధ్యాహ్నం కాగితంమీద సంతకం పెట్టడానికి కెళ్లేసరికి ఒక ఆపద వచ్చి పడింది. ఆ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న డైరెక్టరుకి నేను నచ్చలేదట. అంచేత ఆ పాత్రకు ఈ అమ్మాయి పనికిరాదని చెప్పేశాడు.

"ఆమెకు ఛాన్సు యిస్తానన్నానే. ఫరవాలేదు మేకప్ టెస్టు చేయండి" అన్నారు నిర్మాత.

"ఈమెనుగాని మీరు బుక్‌చేస్తే నేను తప్పుకోవలసి వస్తుంది" అని ఖచ్చితంగా చెప్పాడు డైరెక్టర్.

అప్పుడు ఇరకాటంలో పడాడు నిర్మాత. ఒక విధంగా నన్ను నమ్మించాడు. మరొక విధంగా ఆయన దర్శకుడు. ఏంచేయాలో అతనికి తోచలేదు. ఆఖరికి డైరెక్టర్‌మాటే అంగీకరించి" మరొక పిక్చర్‌లో అవకాశం యిస్తాను" అని నాతో చెప్పాడు నిర్మాత.

ఆమాట వినేసరికి నాకు ఏడుపొచ్చే అంత పర్యతంఅయింది. అక్కడ్నించి లేచి వచ్చేస్తుంటే ప్రొడక్షన్ మేనేజర్ పిలిచి "చూడమ్మాయ్! నీవు దర్శకుల వారి ఆగ్రహాన్ని అనుగ్రహంగా మారిస్తే ఆయన తప్పక అంగీకరిస్తాడు" అన్నాడు.

"ఏంచేయను. కాళ్లమీదపడి బ్రతిమాల మంటారా?" అనడిగాను.

"కాదు—ఆయనను సంతృప్తిపరిచావంటే నీవు చెప్పినట్లు వింటాడు"

మహా ఘోరం! ఎటువంటి నీచ కోరికలు—ఎంత అవమానకరమైన విషయం. వారి ఆనందాలకు నేను ఒక ఆట బొమ్మలా కనిపించాను. ముందు నిర్మాతయ్యాడు. యిప్పుడు దర్శకుడు — ఏంచేయను ముందు యిన్ని అవమానాలకు బలైన తరువాత మంచి రోజులు వస్తాయని తలచాను.

"అయితే వారెక్కడుంటారు? అక్కడికే వెళ్తాను" అన్నాను.

"ముందుగా వారితో సంప్రదించండి" అన్నాడు ప్రొడక్షన్ మేనేజర్.

"అలాగే" అంటూ అక్కడే కూర్చుండి పోయాను.

ఏవో ఆలోచనలతో సాయంత్రందాకా కాలక్షేపం చేశాను. ఆరు గంటలకి డైరెక్టరుగారు వెళ్ళి పోతుంటే ఆయన్ని కలుసుకొని అన్ని సంగతులు చెప్పాను. వాటన్నిటని శ్రద్ధగా విని "రాత్రి హోటల్లో కలుసుకుందాం" అన్నాడు.

"అప్పుడే టైం ఏడయిందిగా-యింక యింటి కెళ్ళను" అన్నాను నేను.

"సరే, అలా షికారు కెళ్దాంరా" అన్నాడు డైరెక్టర్.

ఆ రాత్రి హోటలుకి తీసుకెళ్ళి తన వాంఛ తీర్చుకున్నాడు డైరెక్టర్. ఎలా గోలా ఏదో ఒక పాత్రయిస్తా నన్నాడు. అది ఒకందుకు మంచిదే అనుకున్నాను.

తరువాత రెండు రోజులకి ఆఫీసు కెళ్ళాను. నన్ను నాయికపాత్రకే బుక్ చేసి అయిదువేల రూపాయలిస్తా నన్నారు. ముందుగా రెండు వేలు అడ్వాన్సు యిచ్చారు-మిగిలింది చిత్రం తయారైన తర్వాత యిస్తానన్నారు.

చిత్రం ప్రారంభోత్సవంనాడు తొలి షాట్ నాతోనే చిత్రీకరించారు. నా నటన తృప్తికరంగా వుందని అందరూ మెచ్చుకున్నారు. ఆ మరుసటి రోజు షాట్‌లో హీరో హీరోయినుల ప్రేమ ఘట్టం చిత్రీకరించాలి. నాకు కొత్త. పైగా నాయకపాత్ర నటిస్తున్న నటునికి కొత్తే! అంచేత అతను నన్ను చనువుగా ముట్టుకోడానికి భయపడేవాడు. అది కనిపెట్టి డైరెక్టరుగారు మమ్మల్నిద్దర్ని కలసి మెలసి తిరగమని సలహా యిచ్చారు. నేను ఏం మాట్లాడకుండా 'సరే' అన్నాను.

ఆ నటునిపేరు నారాయణబాబు. మనిషి యువకుడు, చాలా అందంగా వుంటాడు. అన్ని విధాల నాయక పాత్రకు సరిపోతాడు. డైరెక్టర్‌గారి ఆజ్ఞప్రకారం యిద్దరు కలసి షికార్లకు వెళ్తుండే వాళ్లం—రెండు రోజుల్లో నేమేం మంచి స్నేహితులమైపోయాం. ఒక రోజు నేను, నారాయణబాబు షికారుకని బీచ్‌కి వెళ్లాం. సముద్రపు వడ్డున కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. హఠాత్తుగా అతనికో ఆలోచన తట్టింది "చిత్రంలోని ప్రేమ ఘట్టం యిక్కడ మనం ప్రాక్టీసు చెద్దాం" అన్నాడు నారాయణబాబు.

"ఇక్కడెందుకు డైరెక్టర్‌గారు అంతా చెప్తారు కదా? అయినా, యిక్కడి రిహార్సల్‌చేస్తే బాగుంటుందా, నలుగురు నవ్వుతారు" అన్నాను.

"చీకటి పడిపోయిందిగా" అంటూ నా రెండు చేతులు పట్టుకొని నా ముఖం వంక అమాయకంగా చూశాడు నారాయణబాబు. నేను కూడా పిచ్చిదానిలా అతనికేసి చూడటం మొదలెట్టాను. అతను ఆ వేశంతో నన్ను గట్టిగా కౌగలించుకొని ముద్దు పెట్టుకున్నాడు. నాకు అతనిపై తీవ్రమైన కోపం వచ్చింది. "అదేంపని సిగ్గులేదు? స్నేహంగా నీతో వస్తే అంత చనువుగా..." అని ఆగిపోయాను నేను.

"ఆ వేశంతో ఏదో తప్పు చేశాను మణీ! నీవు నన్ను అపార్ధం చేసుకున్నావు" అన్నాడు నారాయణబాబు.

"అటువంటి దేంవద్దు నారాయణబాబూ! ఇదివరలో రెండుసార్లు దెబ్బ తిన్నాను. మళ్ళీ ఆ చిక్కుల్లో పడదల్చుకోలేదు" అన్నాను.

"పోనీ డైరెక్టరుగారి కిచ్చిన పర్మిషన్‌నైనా నాకు అనుగ్రహిస్తావా? నీ అందం నన్ను ఉన్మత్తుణ్ణి చేస్తుంది. యిందులో తప్పేంలేదు. కావాలంటే కోరిన డబ్బు యిస్తాను" అన్నాడు.

డబ్బు డబ్బు! ప్రతిహారు దానిపేరు చెప్పి ఎంత నైతిక పతనానికి దిగజారిపోతున్నారు—అవును —ప్రపంచంలో మానవునికి కావలసింది డబ్బు-అదిలేకపోతే తన్ను ఎవరు గౌరవించరు-దానిలోనేవుంది అంత మహాత్యం. అని సముద్రంకేసి చూస్తూ ఆలోచిస్తున్నాను.

"మణీ! ఏమిటాలోచన? యింటికెళ్దాంపద" అన్నాడు మొహం చిన్న బుచ్చుకొని నారాయణబాబు.

"యింటికొద్దు-సరాసరి హోటలుకి వెళ్దాం-ఈ రాత్రి అక్కడుండి ప్రొద్దుటే వెళ్తాను" అన్నాను నేను.

"నాతో ఏకీభవించావా? ధన్యుణ్ణి మణీ!" అంటూ నాచేతుల్ని పట్టుకొని నన్ను పైకి లేవదీశాడు నారాయణబాబు.

ఇద్దరం అక్కడ్నించి బయలుదేరి హోటలు కెళ్లాం. ఆ రాత్రి అతనితో గడిపాను-అప్పటికి నన్ను చవి చూచిన వారు ముగ్గురు. అంటే పూర్తిగా మానాభిమానాల్ని వదలేశా నన్నమాట! ఈ సంగతేమీ యితరులకు తెలియదు. సాధ్యమైనంతవరకు తెలియనీయ లేదు కూడా.

ఆ రోజు నాటికి నాలుగు రోజుల షూటింగ్ అయింది - అయిదవ రోజు నా పని పూర్తిచేసు కొస్తుంటే ప్రొడక్షన్ మేనేజరు పిలిచాడు-'ఎందుక'ని అడిగాను-నాకేం జవాబు చెప్పకుండా రాత్రి ఒకసారి ఆఫీసులో కలుసుకోమన్నాడు-నేను సాయంత్రం ఆరుగంటలకి ఆఫీసు కెళ్లాను-నన్ను ఒక గంట కూర్చోబెట్టి తన కోర్కెను వెల్లడి చేశాడు ప్రొడక్షన్ మేనేజరు-నన్ను చూసి నప్పటి నుంచి నా కంటిచూపుకోసం ఎంతో శ్రమపడుతున్నాడట. ఎంత డబ్బు అయినా యివ్వడానికి సిద్ధంగావున్నా నన్నాడు. అలా అంగీకరించని పక్షంలో సినిమాల్లో అవకాశం దొరకదన్నాడు."

"అయితే నన్ను బెదిరిస్తున్నారా?" అన్నాను నేను కోపంగా.

"నీవు సినిమాల్లో జేరదామని వచ్చి యిక్కడివారి నెంత మందిని తృప్తిపర చావో నాకు తెలుసు. నా మాట తీసే యకు. అమాంతంగా పెద్దస్టార్ అయి పోతావు" అన్నాడాయన.

కేవలం ఒక చిత్రంలో నటించడానికి ఎంత మందిని తృప్తిపరచాలి–మొదట నిర్మాత, తర్వాత డైరెక్టర్. మూడోవారు హీరో, నాలుగు ప్రొడక్షన్ మేనేజర్–అప్పుడే అవకాశం లభిస్తుందన్నమాట–చిత్రరంగం ఎంత అవినీతి కరంగా వుంది–అప్పటికే నా జీవితం మారి పోయింది. పూర్తిగా కులటనయ్యాను–అంచేత ప్రొడక్షన్ మేనేజరు కోరికతో ఏకీభవిస్తే తప్పేముంది? అతని ఆశను కూడా నెరవేర్చాను. ఆ రాత్రి అతను మూడువందల రూపాయలిచ్చాడు — చూడండి ఆ డబ్బుకోసం చేయకూడని పనులు చేయవలసివచ్చింది — ఏం, మీకు కోపంగావుందా?" అని అడిగింది నాగమణి.

"నా కెందుకు కోపం, జరిగిన విషయం చెప్తున్నావు. ఆ తర్వాత ఏం జరిగింది?" అన్నాను నేను.

ఎలాగైతే మా సంసారం లోటు లేకుండా ఆనందంగా గడిచిపోతుంది. ఇదివరకటి కంటే చెల్లెమ్మ అప్పుడు హుషారుగా కన్పించేది. ప్రతి రోజూ షికార్లకని, సినిమాలకని వెళ్తుండేది. అది ఆనందంగా వుండటమే నాకు కావలసింది. దాని సంతోషంకోసం ఏ పాట్లుపడటానికైనా సిద్ధంగావుండే దాన్ని.

చేసుకున్న కర్మను ఎవరు తప్పించ లేరు కదా ? నా అదృష్టమే ననండి; దురదృష్టమే అనండి—నాతో వారం రోజులు షూటింగ్ జరిపి ఆ తరువాత నిర్మాతలు ఎందుచేతనో నా స్థానంలో మరొక నటిని బుక్‌చేశాడు. ఆ వార్త విన్నప్పుడు నా వళ్లు రగిలినంత పనైంది – దేనికోసం మానాభిమానాల్ని వదులుకున్నానో అది చేజారిపోయింది. నిర్మాత దగ్గరకెళ్ళి అన్ని విషయాలు అడిగాను–ఆయన వివరంగా చెప్పాడు "చిత్రం అంతా తయారవడానికి కావలసిన పెట్టుబడికి డబ్బు తక్కువచ్చింది. మరొకాయనతో మాటాకలిసాను. ఆయన ఓ మజీ నటిని బుక్ చేయమన్నాడు. ఆయన మాట వినకపోతే డబ్బురాదు. అంచేత నీవు మరోలా అనుకోకు. ప్రొడక్షన్ మేనేజరు ఒక వెయ్యి రూపాయలిస్తాడు తీసుకెళ్లు – తర్వాత పిక్చర్లో తప్పక ఛాన్సు యిస్తాను" అని.

ఆ మాటలు విన్న మీదట ప్రపంచంలో ఎవ్వరిని నమ్మకూడదనిపించింది. అంతా మోసం. అంతా కుట్ర–ప్రతీపని ఈర్ష్యతో జరుగుతుంది. ప్రాణంతో సమానమని నమ్ముకున్న ఆ యిద్దరు తమ అసమర్ధతవల్ల విడిచి వెళ్ళిపోయారు - అవకాశం యిస్తానని ఎరచూపి నాయవ్వనాన్ని అనుభవించి ఈనాడు ఛాన్సు లేదంటున్నాడు–జరిగిందేదో జరిగింది. ఈసారితో ఏ సినిమా కంపెనీకి తిరక్కూడదని నిశ్చయించుకొని, ప్రొడక్షన్ మేనేజరు దగ్గరకెళ్ళి వెయ్యిరూపాయలు తీసుకున్నాను. ఆయన అప్పుడప్పుడు నన్ను రమ్మన్నాడు– 'యింక ఈ జన్మంలో కనిపించన'ని చెప్పి కోపంగా బయటికొచ్చేశాను.

ఇంటికొచ్చి జరిగిన విషయం తాయారమ్మతోనూ, చెల్లెమ్మతోనూ చెప్పాను "పోనిలే మూడువేలన్నా ముట్టినందుకు సంతోషించు" అంది తాయారమ్మ. కాని ఆ మూడువేలు ఎన్ని పాట్లుపడితే వచ్చేయో ఆ అమాయకురాలికి తెలియదు.

ఏడాదిన్నర గడిచిపోయింది. నా దగ్గరున్న డబ్బును నేనే దూబరాగా ఖర్చు పెట్టేవాను. యిక ముందు గతి ఎలాగో తెలియలేదు. అన్ని విషయాలు తాయారమ్మతో చెప్పాను. ఆమె పూకొట్టి వూరుకొంది.

ఒక రోజున తాయారమ్మ ఎవర్నో వెంటబెట్టుకొని యింటికొచ్చింది. ఆయనచూస్తే డబ్బున్నవాడిలా కన్పిస్తున్నాడు–అతన్ని బయట కూర్చోబెట్టి నా దగ్గరకొచ్చి "చూడమ్మా మణీ! ఆయన ఎవరో తెలుసా? ప్రముఖనగల వ్యాపారి. నీ పొందుకోసం వచ్చాడు. నెమ్మదిగా అతన్ని మురిపించావో నీ వళ్ళంతా బంగారమే" అంది.

ఆమె మాటలకు నేను ఆశ్చర్యపోయాను. "అదేమిటి. నేను వ్యభిచార వృత్తిని అవలంబించాలా?" అనడిగాను. చెల్లెమ్మ ఒక్కసారి చెవులు మూసుకొంది.

"మరి ఎలా గడుస్తాయి రోజులు ? ఫరవాలేదు డబ్బున్న వాడే దొరికాడు. ఈ రాత్రికి వందరూపాయలిస్తాడట. నామాట విను అంత కంటే వేరేదారి లేదు–అన్ని వదిలేసే ఈ పనిచేస్తే తప్పేముంది ? "అంది తాయారమ్మ మళ్ళీ.

తాయారమ్మ చెప్పింది కూడా ఒక విధంగా నిజమే. కూర్చుని తింటే ఎలా గడుస్తాయి రోజులు ? కాని సంపాదన లేదాయే అంచేత ఈ వృత్తికి అలవడ్డాను.

"సరే నీ మాటే వింటాను" అన్నాను.

"నామాట వినకపోతే మీరే బాధపడతారు" అంటూ బయటికెళ్లింది తాయారమ్మ-చెల్లి నాతో" ఇంత నీ చప్పనికి పాల్పడుతున్నావా అక్కయ్యా ? అంది.

"పోనీ ఏంచేయను చెల్లీ? అన్నాను

అంత కంటే చస్తేమేలు" అంది.

చచ్చి ఎవర్ని సాధిస్తాం - నుదుటి వ్రాత తప్పింపలేంగా" అన్నాను– ఆమె ఎంతగానో విచారించింది. అయితే మాత్రం తప్పుతుందా? ఆరాత్రి ఆయనతో గడిపాను.

ప్రతిరోజు అనగలవర్తకుడు నా దగ్గరకు వస్తుండేవాడు-అతన్ని బాగా వల్లోవేసుకొని డబ్బును గుంజేదాన్ని-నా మీదమోజుచొప్పిన నేనుకోరిదల్లా కాళ్లముందుపెట్టినాడు అలాగే గడుస్తున్నాయి రోజులు.

ఆ రోజురాత్రి తాయారమ్మ నన్ను వంటరిగా కలునుకొని" ఒక్కదానివేం సంపాదిస్తావు. నీ చెల్లిని కూడా ఈ వృత్తిలోకి దిగమను. అమె అంగీకరిస్తే ఓలకాధికారి కొడుకు కాచుకూచున్నాడు" అంది.

"వద్దు - అది అసలే హడలుమనిషి. ఈపనికి వప్పుకోదు" అన్నాను.

"నీ కెందుకు వూరుకో - డబ్బు మజా తెలిస్తే అపిల్లే అంగీకరిస్తుంది"

"దాన్నిబాధ పెట్టడం నాకిష్టం లేదు"

'భయంలే దమ్మాయ్! క్రొత్తలో అలాగే వుంటుంది. రేపు ఆ అబ్బాయిని తీసుకొస్తాను" అనిచెప్పింది తాయారమ్మ.

నేనా విషయాలన్నీ చెల్లెమ్మతో లాలనగా చెప్పాను. అందుకామె అంగీకరించలేదు. అమరుసటి రోజు రాత్రి తాయారమ్మ ఆ అబ్బాయిని తీసుకొచ్చింది చెల్లికోపంతో మండి పడింది- అమెదారిలోకి వస్తుందని చెప్పి వారిద్దర్ని గదిలోకి పంపింది తాయారమ్మ- అదేం అల్లరిచేస్తుందోనని నా గుండెల్లో దడగానేవుంది.

తెల్లారింది. చెల్లి నన్నుగాని, తాయారమ్మను గాని ఏంఅనలేదు. రాత్రివచ్చి నతను ఏమాత్రండబ్బిచ్చాడని నేను అడగనూ లేదు-అరోజుస్తమానూ ఏదో దిగులుగా కూర్చుంది- ఆ సాయంత్రం షికారుకని వెళ్ళి ఏడు గంటలకి వచ్చింది. భోంచేయకుండానే గదిలోకి వెళ్ళి తలుపులుబిడాయించుకొంది - నామీద కోపమొచ్చింది కాబోలనుకున్నాను.

అప్రొద్దుట బాగా ప్రొద్దెక్కినా చెల్లి గదిలోంచి లేచిరాలేదు. వంట్లో ఎలా గుందో తెలుసుకుందామని అమె గది ముందు కెళ్ళాను. తలుపులు జార్లావేసివున్నాయి. గుమ్మందగ్గర్నించే సత్యవతీ!" అంటూ రెండు కేకవేశాను. అమెపలకలేదు. నిద్రపోతుందనుకొని వంటచేసుకోడానికి వెళ్ళిపోయాను.

పదిగంటలైంది. అమె లేచిరాలేదు. నేను కంగారుగా అమెదగ్గరకెళ్ళాను. అమె తప్పుకున్నముసుగు తీసిచూశాను. అమె భిగిసిపోయివుంది. గుండెలమీద చేయివేసిచూస్తె గుండె కొట్టుకోడం వేదు - అమె చనిపోయింది. గొల్లున ఏడ్చాను – ఒకవైపు భయం రెండో వైపు కంగారు. దుఃఖాన్ని అపుకోలేకపోయాన్ను – గబగబ తాయారమ్మను పిలిచి సంగతి చెప్పాను. అమెనిర్ఘాంతపోయి" ఎంతలో చావు ముంచుకొచ్చింది. సత్యవతి వట్టి అమాయకురాలు" అంది.

"లేదు, చేతులారా చెల్లిని నేనే. పొట్టను పెట్టుకున్నాను" అంటూ బావురుమని ఏడ్చాను.

"జరిగిందేదో జరిగిపోయింది - యింక అల్లరిపెట్టకు చాలాప్రమాదం డబ్బే మాత్రంవుంది?" అనడిగింది.

ప్రస్తుతానికి నా దగ్గరేంలేదు. శెట్టిగారు సాయంత్రం యిస్తానన్నారు"

"అరే, ఎలాగు? నా దగ్గరకూడా లేదు. ఈమెదహన సంస్కారాలు ఏలాజరుగుతాయి?

"నీదేభారం" అంటూ అమెకాళ్లు పట్టుకున్నాను.

"నాకాళ్లుపట్టు కుంటే ఏమిజరగదు మేడపైనవున్న డైరెక్టర్‌గారి కాళ్లుపట్టుకుని ప్రాధేయపడు"అందితాయారమ్మ.

నేనలా ఏడుస్తూ ఆయన దగ్గర కెళ్లాను. ఆయననన్ను చూసి "అదేమిటమ్మా?" అన్నాడు కంగారుగా. వెంటనే అతని కాళ్లమీద పడి రక్షించాలి' అన్నాను "ఏమిటో చెప్పు?" అన్నాడు.

జరిగిందంతా చెప్పాను. ఆయన ఆశ్చర్యపోయి "ఈ గొడవ పోలీసులకు తెలుస్తే ప్రమాదం. జబ్బుచేసి చనిపోయిందని చెప్పండి" అన్నాడు.

"మీరు నాకు ఏదైనా సహాయం"

"అంటే ఏంచేయమంటారు?"

"కొంతడబ్బు సర్దాలి"

"ఎంత కావాలి?"

"కనీసం ఒకవంద రూపాయలివ్వండి - రెపిచ్చేస్తాను"

వెంటనే ఆయనపెట్టిలోంచి డబ్బు తీసినా చేతికిచ్చాడు. నేను చేయెత్తి నమస్కరించాను. ఎలాగైతే ఏంగొడవ లేకుండా తాయారమ్మ సహాయంతో దహన సంస్కారాలు జరిగిపోయాయి.

(ఇంకా వుంది)



ఓట్టో లీలా సెంటు

ఎల్లప్పుడును మీరు మనస్సంతోషముగా ఉండవలయునన్న మా సెంటును ఉపయోగించవలయును. మీరు ఎన్నో సెంట్లను చూచియుందురు. ఈ సెంటును మీరు కొంచం చేతిగుడ్డకైనను, పర్టుమీదనైనను పూసిన మీరు అనందించుటయే కాక మీ ప్రక్కనవుండు వారందరు వాసనచూచి అనందింతురు. ఒకతూరి తీసి వాడినవారికి దీనిగుణము తెలియును.

డ్రామ్ బాటిల్ 1-8 రూ. 1=00

ధనలక్ష్మి అండ్ కో.,

త. పె. నం. 1376 — మదరాసు-1.



# ఆమె జీవితం ★

రచన:
"స్నేహశ్రీ"

10

సత్యవతి పోయిన పదిరోజుల వరకు నా మనస్సు స్థిమితపడలేదు. అప్పుడప్పుడు తాయారమ్మ నన్ను ఓరడిస్తుండేది. తర్వాత తర్వాత ఆమెను మనస్సులోనుండి బయటికి నెట్టగలిగాను.

ఒకనాడు మధ్యాహ్నం చీరకోసమని దానిపెట్టె తీశాను. ఆ చీరమడతలోంచి కొన్ని నోట్లు, ఒక కాగితం క్రిందపడినాయి. ఆచీటి ఏమిటా ని ఆతృతగా చదివాను. ఇప్పటికి ఆ కాగితం నా దగ్గరేవుంది. తెచ్చి చదువుతా నుండండి అంటూ నాగమణి గదిలోకి వెళ్ళి ఆ కాగితాన్ని తీసుకొచ్చి, నాకుదగ్గరగా కూర్చుని చదవడం ప్రారంభించింది.

ప్రియమైన అక్కయ్యకు!

నేను పొరపాటున ఈపని చేస్తున్నందుకు క్షమించు, మనం గౌరవమైన కుటుంబంలో పుట్టి నేటికి ఈ స్థితికి రాగలిగాం. అదంతా మనంచేసుకున్న కర్మ - భగవంతుడు ఇలా జరగాలని ఏనాడో నుదటరాశాడు. దాన్ని తప్పించడం ఎవరితరం కాదు.

నేను వద్దంటున్నా ఆ రోజురాత్రి ఎంతో ప్రేమగాచూసే తల్లి దండ్రులను వదలి, ఆ మోసగాళ్లను నమ్మివచ్చేశాం-ఆనాడే చెప్పాను నామాట వినలేదు అది కేవలం నీ తప్పుక్రింద జమ కట్టడంలేదు అక్కయ్యా! అందులో నాకూ భాగముంది, కళ్లుగానని కామం చేత నేను ఆపనికి పాల్పడ్డాను. అంచేత యిందులో ప్రత్యేకించి ఒకరిని అనవలసిన పనిలేదు.

మనం మద్రాసువచ్చిన తర్వాత రామారావువల్ల ఎన్ని బాధలు పడ్డానో నీకు తెలియదు. వీలైనంత వరకు నీకు తెలియనీయకూడదనుకొనే దాన్ని-ఎప్పటికైనా ఆయనే త్రోవకి వస్తారనుకొని ఎన్నో ఆశలతో జీవించాను కాని నేను అనుకున్నట్లు జరగలేదు. ఏంచేస్తాం అనుభవించాలి. వారు యింట్లోంచి వెళ్ళిన తర్వాత నీవు నాకోసం చాలా పాట్లుపడ్డావు. అందుకు నేను సదా కృతజ్ఞురాలనే.

నిన్నటి రోజున నీవూ, తాయారమ్మ కలసి నన్ను వ్యభిచారవృత్తి అవలంబించమన్నారు. అందుకు నామనస్సు అంగీకరించలేదు. ఎన్నో విధాలబతిమాలేను, ఆవచ్చిన యువకుణ్ణి నా గదిలోకి పంపారు. అతనిది మాత్రం తప్పేముంది? తనడబ్బుతో, కామదాహం తీర్చుకోడానికి సిద్ధమయ్యాడు. అతనికాళ్ల మీదపడి బయటికెళ్ళిపొమ్మన్నాను, నామాట వినకుండా ఆవేశంతో గట్టిగా నన్ను కౌగలించుకొన్నాడు. అటువంటి పరిస్థితిలో నేనేంచేయలేక పోయాను. కొద్దిసేపటికి తన వాంఛతీర్చుకొని డబ్బిచ్చి వెళ్ళిపోయాడా యువకుడు.

ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. ఎందుకుచేశా నీ తప్పు? ఒక్కసారి రావు బావ జ్ఞాపకం వచ్చాడు-ఆ రోజున అతను నీకు వుత్తరం రాశాడు గుర్తుంది కదూ? అందులో ఓ చోట క్షణిక సౌఖ్యంకోసం మానాభిమానాల్ని శాశ్వతం అంగడిలో పెట్టుకొని అమ్ముకోడంకంటే, చనిపోవడంమేలు" అని వుంది.ఆ మాట పదే పదే నామనస్సులో మెదిలింది. అతనే మరొకచోట "యవ్వనంకాదు-అటువంటి యవ్వనాన్ని వృధా పరచుకో కూడదు. నీతిగా బ్రతికిన వారు తాత్కాలికంగా కష్టపడ్డా తర్వాత సుఖాన్ని పొందుతారు" అనిరాశాడు! అవును. బావ చెప్పింది నిజమే గా. ఆయనచాలా తెలివైనవాడు -"ఆయనే

గనక యిక్కడుంటే వెళ్ళి కాళ్ళమీద పడి ఆయనపాద సేవచేసి వుండేదాన్ని. అవూళ్లో వున్నప్పుడు బావని నీవెలా ప్రేమించావో నేను అలాగే ప్రేమించాను కాని ఒకటే తేడా నీవు ధైర్యంగా వెళ్ళి కోరికను వెల్లడించావు-నేను సిగ్గుచేత చెప్పలేక పోయాను - సరే ఆగొడవ ఎందుకులెద్దూ.

రాత్రి తెల్లవార్లూ బావే జ్ఞాపకం వచ్చాడు. యింక ఈ బ్రతుకువ్యర్థం అనుకున్నాను - బాగా ఆలోచించాను. నీతిగా బ్రతకని జీవితం వృథా అనుకొని నిన్నసాయంత్రం షికారుకని బయలుదేరి వెళ్ళి విషంతీసుకొని వచ్చాను. ఈ రాత్రి మూడు గంటలకు విషం త్రాగుతున్నాను. అదీ తాగే ముందు నీకు ఈవుత్తరాన్ని వ్రాస్తున్నాను-దీన్ని పెట్టెలో పెడుతున్నాను. దానితోపాటు ఆయువకుడిచ్చిన రెండు వందలు పెట్టాను-వాటినితీసుకో. అంతకంటే నాకేం కావాలి? కాని అక్కయ్యా ఒక్కమాట - ఎప్పుడైనా తలవని తలంపుగా బావతటస్థపడితే నా నమస్కారాలు అందజేయి. నేను పోయినందుకు విచారించకు. నీకు నా వందనాలు.

నీ అభాగ్యపు చెల్లెలు
"సత్యవతి"


అనిచదివి ఆ కాగితాన్ని మడతబెట్టి నాచేతికిస్తూ చూడుబావా! అది నన్ను బాధపడ వద్దంది. అన్నివిధాలా దాన్ని అన్యాయం చేసింది నేనుకదూ." అని కళ్ల నీళ్లు పెట్టుకుంది నాగమణి

ఆమెనుపూరుకోమని ఓదార్చి మంచి నీళ్లుతెచ్చి పెట్టమన్నాను. ఆమెటైం ఎంతయిందని అడిగింది. మూడైందని చెప్పాను. అయితే కాఫీ కూడా కాచి తెస్తానని లోపలకెళ్ళి రెండు నిముషాల్లో మంచినీళ్ళు తీసుకొచ్చి నాకిచ్చింది.

ఆమెకాఫీ పెట్టడానికి వెళ్ళినప్పుడు సత్యవతిరాసిన వుత్తరాన్ని తిరిగి చదివి చాలా విచారించాను.

నేనుకాఫీ త్రాగిన తర్వాత ఆమె కథచెప్పడం ప్రారంభించింది.

ఆ ఉత్తరం చూసి చాలా సేపు ఏడ్చాను, పెట్టెలో పెట్టిన నాలుగు వందలతోనూ ఆడైరెక్టరుగారికి యివ్వవలసినడబ్బు, మిగిలినచిల్లర బాకీలు తీర్చేశాను. తర్వాతవారం రోజులకి ఆయిల్లు ఖాళీచేసి మరొక యింట్లోకి



వెళ్ళి పోయాను. ఆయిల్లు మారిన తర్వాతకూడా అనగలవర్తకుడు నా దగ్గరకు వస్తుండేవాడు. కావలసినంత ధనం యిచ్చేవాడు. అతన్నే కాకుండా అనేకమందిని వల్లో వేసుకున్నాను. మంచి అందం, యవ్వనం నాలో వున్నాయి కాబట్టి ప్రతి ఒక్కడు నాకోసం పడిగాపులు పడేవారు - నేను కోరినడబ్బు యిస్తుండేవారు. ఆవిధంగా నేను పచ్చి వ్యభిచారి నయ్యాను- ఈ సంగతులన్ని తెలిసి అనగలవర్తకుడు నా దగ్గరకు రావడం మానేశాడు. అదీ ఒకందుకు మంచిదే! అతని ఒక్కడితో వుంటే ఆరాత్రికి ఏపాతికో యిచ్చేవాడు. మరొకరైతే నేను కోరింది వచ్చిపడేది.

నా పేరు ఆవీధిలో బాగా మ్రోగి పోయింది. ఆ వీధిని వెళ్లే ప్రతియువకుని దృష్టి నామీదే వుండేది, డబ్బుకోసం ఎందర్నో ఎన్నో విధాల మోసం చేసాను. తీరాజేసి ఎంతడబ్బు గడిస్తే ఏంలాభం? మూడోనాటికి చిల్లిగవ్వ అయినా నాదగ్గర వుండేది కాదు.

ఒకనాడు ఒక వడ్డీ వ్యాపారస్థుడు నా దగ్గర కొచ్చాడు. అతనిది కలకత్తా. నా అందం అతన్ని ఎంతగానో ఆకర్షించినందుకు నన్ను పూర్తిగా తన అధీనంలో వుండమన్నాడు. నాక్కావలసిన వసతులు ఏర్పాటుచేసి, నెలకు నాలుగు వందలిస్తా నన్నాడు. యింక ఒక్కరితోనే వుండాలని నాకూ తోచింది. ఆ వీధిలోంచి మరొక వీధిలోకి మారిపోతానన్నాను - అందుకు ఆయన అంగీకరించి మరొక యిల్లు చూశాడు. నాకు

కొంచెం విశ్రాంతి లభించింది. అలాగే ఆశెట్టిగారితో ఏలోటు లేకుండా కాలక్షేపంచేస్తున్నాను.

నేనువుంటున్న యింటి కెదురుగా ఓడాబావుంది. అందులో ఆనందరావు అనే ఆయన అద్దె కుంటున్నాడు. అక్కడకు ఏదోవుద్యోగరీత్యా వచ్చాడు. అతనికి పెళ్లికాలేదు - అతను అనేక సార్లు నావంక అదేపనిగా చూస్తుండే వాడు. నేనుకూడా అతన్ని చూస్తుండే దాన్ని - అంచేత నాతో మాట్లాడటానికి ఎంతో వుబలాటపడేవాడు. ఎలాగైతేనేం శేఠ్‌గారితో నెమ్మదిగా పరిచయం చేసుకున్నాడు. శేఠ్‌లేనప్పుడు కూడా నా దగ్గరకొచ్చి సరదాగా కబుర్లుచేప్పే వాడు.

ఆ రోజురాత్రి వర్షం ధారాపాతంగా కురుస్తోంది, శేట్టిగార్కి డబ్బు రావలసి వుండి మరొక వూరువెళ్లారు. రాత్రి పన్నెండుగంట లైంది. అంతవర్షంలో కూడా ఎవరో తలుపు కొట్టారు. నేను వెళ్లి తలుపు తీసి అవచ్చి నా యన్ని చూసి నిర్ఘాంతపోయాను. ఆనందరావు గారు నా ఎదురుగ్గా నిలబడి నా ముఖం వంక చూస్తున్నారు. "ఏంకావాలండి?" అని అడిగాను నేను. అయన ఏదో చెప్పాలనుకొని తడబడుతున్నాడు. అతని వుద్దేశాన్ని గ్రహించి "ఇటువంటి చెడుబుద్ధులు మనసులోకి రానీయ కండి" అన్నాను - అతను నామాటేమీ వినిపించుకోకుండా నా గదిలోకి వెళ్లిపోయాడు. ఆనందరావుగారి ధైర్యానికి నేను ఆశ్చర్య పోయాను! నాగదిలోంచి వెళ్లి పొమ్మని హూంకరించాను. నామాట లెక్కచేయకుండా నా గది తలుపుగడియ వేశాడు. నేను కోపంగా నానామాటలు అన్నాను. వాటి నన్నిభరించి" నిన్ను చూసి నప్పటినుంచి నిన్ను పొందాలని తృష్ణ గావుంది. నీ సంగతి యితరులనడిగి తెలుసుకున్నాను" అన్నాడు ఆనంద రావు, "అవన్నీ పూర్వపు రోజులు. యిప్పుడు నేను శేఠ్‌గారి అధీనంలో వున్నాను- ఆయనకు తెలిస్తే యింకే మైనా వుందా" అన్నాను. "తెలియ కుండా నీవు చేయగలవు" అంటూ నా మీదకు నోట్లు విసిరాడు ఆనందారావు. ఒక్కసారి నా దృష్టి నోట్ల పైపడింది. అతను వుద్రేకంతో వచ్చి నన్ను మంచం దగ్గరకు తీసుకెళ్ళాడు. మళ్ళీ తప్పుడు త్రోవలో పడకూడదనుకున్నాను కాని, అప్పుడు నిస్సహాయస్థితిలో వున్నాను. అంతే, ఆరాత్రి నాశరీరం అతని అధీన మైంది.. ఆయన వెళ్లిన తర్వాత నాకు దుఃఖం పొర్లుకొచ్చింది. ఎందుకీ వెధవ బ్రతుకు' అని ఏడ్చాను.

ఆ మర్రోజు కూడా శేఠ్ రాలేదు. ఆరాత్రి ఆనందరావు చేత్తో ఏదో పొట్లం పట్టుకొని వచ్చాడు, "ఏమిటది" అని అడిగాను, 'సిల్కుచీర'ని చెప్పాడు. "నాకొద్దు పట్టుకెళ్ళ" మన్నాను-"అలా వీల్లేదు కట్టు కోవాలి నీవు" అంటూ దాన్ని అక్కడే వుంచేశాడు. ఒక విధంగా ఆ నందరావు కూ్కడా లొంగి పోయాను. శేట్టి వేన అప్పుడు అతను వస్తుండే వాడు. అపిషయా లేమీ శేట్టిగారికి తెలిసేవికావు - మొత్తంమీద శేట్టి కంటే ఆనందరావంటే నాకు ఎక్కువ అభిమానం ఏర్పడింది. అంచేతనే పూర్తిగా అతనికి లొబడిపోయి అతను చెప్పినట్లుగా నడుస్తున్నాను.

ఒకరోజు రాత్రి శేఠ్‌గారు యింట్లో వుండగానే ఆనందరావు నా దగ్గర కొచ్చాడు. అతన్ని మరొకగదిలోకి తీసుకెళ్లి అసలు విషయంచెప్పాను, "శేఠ్ యిప్పుడేం చేస్తున్నాడు" అని అడిగాడు ఆనందరావు.

"పడుకొని నిద్రపోతున్నారు" అని చెప్పాను.

వెంటనే ఓ నెక్లిస్ నామెడకు తగిలిస్తూ "చూడుమణీ! నీవల్ల నాకోవుపకారం జరగాలి" అన్నాడు ఆనందరావు

"ఏమిటది? నీమాట ఎప్పుడు కాదన్నాను?"

ఇదేమిటోచూడు" అంటూ పంట్లాం జేబులోంచి బాకుపైకి తీసాడు ఆనంద రావు.

అబాకు చూసేసరికి నా వళ్లు, కంపించినట్టయింది. కళ్లు చీకట్లు కమ్మాయి - వళ్లంతా చెమటపట్టేసింది. గుడ్లప్పగించి వెర్రిగాచూస్తున్నాను.

"భయపడకు, దీనితోనే పనిజరగాలి" అన్నాడు ధైర్యంగా అతను,

"దానితో నా? నీ కేమైనాపిచ్చి ఎత్తిందా ఆనంద్" అన్నాను.

"నాకేం పిచ్చిపట్టలేదు. అదంతా మనగురించే, ఆ ప్రాణాల్ని గాలిలో కలిపేశావంటే"

"ఏమిటి?" అన్నాను ఆతృతగా,

"శేఠ్‌ని హత్యచేయాలి"

"హత్య? నేంచేయలేను ఆనంద్. అయినా ఆయనేంచేశాడు? అన్నాను వణికిపోతూ.

"అతను ఏంచేయ లేదుమణీ! అతనుమనకి ఎప్పటికైనా శత్రువే. ఈ విషయం అతనికి తెలిస్తే మాలో అసూయలు పెరుగుతాయి. వాటికి తావీయకుండా ఈ రాత్రికే అతన్ని..."

"అపనంత మంచిదికాదు ఆనంద్! ఆయనకు తెలియకుండానే కలుసుకుందాం ఒకవేళ తెలుస్తే ఏదో చెపాతే. నీ కేంప్రమాదం రానీయను"

"నీవువట్టి పిరికి దానివి మణీ!"

"అవును ఆనంద్! ఒక ప్రాణాన్ని చేతులారాతీసి అపాపభారాన్ని మోయలేను.

"ఆవేదాంతాలు నాకేం అక్కర్లేదు-నీవు అతన్ని చంపి తీరాలి-నీకే ఆపద వచ్చినా నేను చూసుకుంటాను.!

"నేను చంపను" అని ఖచ్చింతగా చెప్పాను.

"అయితే నేనే వెళ్లి చంపేస్తాను" అంటూ రెంతు అడుగులు ముందుకే శాడు. ఆవెళ్ళే వానిని ఆపి నేనే వెళ్తానని బాకు తీసుకొని కొంగుచాటున పెట్టుకొని బయలుదేరాను

శేఠ్ మంచంమీద పడుకొని హాయిగా నిద్రపోతున్నాడు, నిద్రపోతున్న అతని ముఖంచూసేటప్పటికి నా కెంతో జాలి కలిగింది 'ఇటువంటివాణ్ణి చంపడమా' అనుకొంటూ బయటి కొచ్చేశాను.

ఆనందరావు వుత్సాహంగా అడిగాడు. శేఠ్‌గారు యింకామేలుకొనే వున్నారని అబద్ధమాడాను, "సరే, రేపు కనిపిస్తానని చెప్పివెళ్లి పోయాడు ఆనందరావు.

ఆరాత్రి నాకు ఎంతో బాధనిపించింది అక్కడికే ఎన్నోపాపాలు చేశాను మోస కారిని, వ్యభిచారిని, యికమిగిలింది హంతకి కావాలి, అప్పటికే చాలాతప్పులు చేశాను. వాటియొక్క ఫలితాన్ని అనుభవించడమే కష్టం-యింకా యిదెందుకు? అయినా నాగురించేకదా వారిద్దరు విరోధులవుతున్నారు. నా కోసం ఒకప్రాణి అనవసరంగా బలై పోవడం సహించలేను. అన్నివిధాల నా జీవితం పాడైంది. అనవసరంగా బంగారం వంటి చెల్లెలు పోవడానికి కారణంనేనే - ఎన్నోతరాలుగా వస్తున్న మావంశ గౌరవాన్ని మంట గలిపిందినేనే - ఎంతో మంది సంసారులను పాడుచేసింది నేనే-ఇంక నాకు మిగిలింది ఈహత్య కదూ? నావల్ల ఎందుకింత అన్యాయం జరగాలి? నేనే చనిపోతే అబాధలేమీ వుండవుగా! యింక బ్రతికేం లాభం లేదు. ఈమహాపట్నంలో నా కు డిక్కెవ్వరున్నారు? నేనుపోతే విచారించే వారే లేదు. నేనులేకపోతే మరొక ప్రాణంనిలుస్తుంది. దాని కోసం నాప్రాణాన్నే తీసుకుంటే మంచిదని నిశ్చయించుకున్నాను.

వెంటనే గడియారం వంక చూశాను సరిగా ఒంటిగంట అయింది-నెమ్మదిగా! అగదిలోంచి లేచాను. ఒక్కసారి శేఠ్ గారిముఖంవంక చూశాను. ఆయన ప్రశాంతంగా పడుకొని నిద్రపోతున్నాడు. వీధి తలుపు తీసుకొని రోడ్డుమీద పడ్డాను.

ఆ అర్థరాత్రి రిక్షాఎక్కి బీచ్ దగ్గర దిగాను బీచ్ అంతా నిర్మానుష్యంగా వుంది, నేనే ఒంటరిగా సముద్రపు వడ్డుకు వెళ్తున్నాను. ఆసముద్రంలోపడి ప్రాణాన్ని తీసుకోమని అంత రాత్మ చెప్తుంది - ఈజీవి బ్రతికుంటే అనేక విధాల నష్టం. కళ్లుమూసుకొని సముద్రంలోకి వెళ్లిపోతున్నాను నా వెనుకనుంచి ఆగు, ఆగు అనే శబ్దం వినబడిందిగాని అది సముద్రపు హోరులో లీనమై పోయింది.

(ఇంకా వుంది)

---

# అత్యాశ ఫలితం

రచన: జే. బి. షేక్

ఒకరోజున బట్టిగాడు దినపత్రికచేత బూని ఆనందంతో మాయింటి కొచ్చాడు

"ఏంరోయ్! ఏమిటి విశేషంచాల ఆనందంగా ఉన్నావ్! అన్నాను. తల దువ్వుకొంటు.

"అదంత దార్లో చెబుతాగాని నువ్వు త్వరగా బయలుదేరు. టైంలేదు. పోస్టాఫీసుక్లోజ్ చేస్తారు. అన్నాడు తొందర చేస్తు.

ఇద్దరం కలిసి బయలుదేరాం.


...లో భట్టిగాడు ఈ ప్రకటన చదూ అంత నీకే అర్థమౌతుంది! అని పత్రికనందిచ్చాడు. అందులో ఇలా ఉంది. 'కావలెను: S.S.LC. పాసైన (తప్పిన) వారు 90+25 రు. జీతంపై గుమాస్తాగా పనిచేయుటకు. వయసు: 18-25 సం॥. 2 రు MO. చేస్తు ఈ క్రింది అడ్రస్సుకు దరఖాస్తుఫారం. రూల్సుకై వ్రాయండి. ఇంటర్వ్యూచార్జి లివ్వబడును. పోస్టుబాక్సు నెం. 420, రాకేఫ్ కిరాన్; మద్రాసు. ఊ...! అంతా! అర్థమయిందిలే! నువ్వుదీన్ని నమ్ముతావన్నమాట ఇదంత హంబక్" అన్నాను.

"అబ్బ! నీకన్ని అనుమానాలే. ఔనుమరి తమరు చదివేది డిటెక్టివ్‌లు గావూ! అన్నాడు వ్యంగ్యాగా.

నేనెం మాట్లాడలేదు. చెబితెవినిపించుకొనే తత్వంగాదు వాడిది. తగిన శాస్తి జరిగాక పశ్చాత్తాపం పడతారేగాని ముందుగా ఆలోచించరు. ఆరోజు 2 రు. M O. చేసివచ్చాం. ఫారం, రూలులకై.

మరునాడు, వాళ్ళ మేనమామ దగ్గిర్నుంచి టెలిగ్రాం వచ్చింది. అరవై రూపాయలు గిట్టె వేకన్సి ఉంది. ఉన్న పళంగా రమ్మని. కాని భట్టినిరాకరించాడు. "నూట పదిహేను రూపాయల జీతంగిట్టె ఉద్యోగం ఒకవైపొస్తుంటే ముష్టి అరవై ఎవడి గ్గావాలి" అని.

మూడోరోజు తిరుగు రశీదు మాత్రం వచ్చింది. అఫారం, రూల్సులు ఇప్పటి వరకు పత్తాలేవు భట్టిగాడు గంపెడాసతో వారంరోజులు ఎదురుచూచి చూచి తన అవివేకానికి విచారించి ఊరుకొన్నాడు. మరేం చేస్తాడు అంత కంటె. ★



# ఆమె జీవితం ★

రచన :
"స్నేహశ్రీ"

**11**

నాకు స్పృహ వచ్చేటప్పటికి ఒక గది లోవున్నాను - డాక్టర్‌గారు యింజక్షన్ యిస్తున్నారు - నా ఎదురుగ్గా ఒకాయన నిలబడివున్నాడు. అతన్నిబాగా పరిశీలించి చూశాను. కొద్దిగా పెరిగిన గెడ్డం, చిరుగుల చొక్కా, సైకిలుపంచె కట్టు కట్టాడు - తలకు చిన్నతలపాగా చుట్టాడు. నేను అతన్ని గుర్తుపట్టి "నువ్వా భాస్కర్! ఎంతమోసం చేశావు" అన్నాను. అతను ఏమీ తెలియని వానిలా "ఆమె ఏదో కలవరిస్తుందండి" అన్నాడు.

"ఎవరాభాస్కర్?" అని అడిగాడు ఆయింటిగల ఆయన.

"ఇతనేనండి, నన్నుమోసం చేసింది" అన్నాను.

"ఏమోనండి నాకేంతెలియదు. భాస్కర్ అనే ఆయన ఎవరైన ఈమెను మోసంచేసారెమో! అందుకే కలవరిస్తుంది - సరేబాబూ! నేను వెళ్తాము" అంటూ అక్కడ్నించి వెళ్లిపోయాడతను - నేను ఒక్కసారి బాధగా నిట్టూర్చాను.

ఆతర్వాత రెండు రోజులకి నా ఆరోగ్యంబాగు పడింది. ఒకొక్క విషయం ఎలుసుకున్నాను. ఆ యిల్లుగల ఆయనపేరు రమేష్‌బాబు- పెద్ద వుద్యోగలు చెస్తున్నారు, నెలకు నాలుగు వందల రూపాయలు వస్తాయి- ఆయన భార్యకూడా డబ్బున్నవారి అమ్మాయి. బాగాచదువుకున్నట్లుంది ఎంత సేపు పుస్తకాలు, పత్రికలుచదువు తుండేది. ప్రతిరోజు షికార్ల కెళ్తుండేది కాని భార్యా భర్త లిద్దరు అంత అన్యోన్యంగా వుండె వారుకాదు.

మూడో నాడునేను లలితమ్మాగార్ని "యిక్కడికెలా వచ్చానని అడిగాను.

"పతిరోజురాత్రిళ్లు బీచ్‌కి షికారు కెళ్తుంటాం - ఒక్కొక్కరోజున రాత్రింతాఅక్కడే గడుపుతుంటాం. సరిగా రెండు అయింది రక్షించండి 'బాబూ' అనేకేక గట్టిగా తినబడింది. మేంకంగారుగా అక్కడికొచ్చాం, మొన్నవచ్చిన రిక్షావాడు నిన్ను చేతుల్లో పెట్టుకొని నిలబడివున్నాడు. వాడు మమ్మల్ని చూడగానే "ఈమెను కాపాడండి బాబూ' అని బతిమాలాడు, అసలే ఆయనది జాలిగుండె, వెంటనే నిన్ను కార్లో ఎక్కించుకొని యింటికి తీసుకొచ్చారు. అతర్వాత సంగతంతా నీకు తెలుసుకదా? అని చెప్పింది లలితమ్మ

ఇంతలో రమేష్‌బాబుగారు అక్కడికొచ్చారు. నేను నమస్కరించాను! వంటో ఏలాగుందని అడిగారు! మీ దయవల్ల కులాసాగే వున్నాను - నాలాంటి పాపిష్టిదాన్ని ఎందుకు బ్రతికించారు బాబూ?' అన్నాను. ఏమిటి జీవితంమీద అంత అసహ్యమా? యింత చిన్నవయస్సులో జీవితంమీద ఎందుకు రోతపుట్టాలి. అవును మొన్నభాస్కర్ అని తలచావు ఏమిటీ! కథ!?' అనిఅడిగారు రమేష్‌బాబు.

నా నిజ జీవితం బయటపెడితే కానా యింట్లో స్థానముండదు అందుచేత అబద్ధంచెప్పాను. "నాది ఒకపల్లెటూరు నన్ను పెళ్లాడి నాయన చాలా గొప్ప వారు కాని ఈపట్నంలో చెడుసావాసాలకులోనై ఉన్న ఆస్తిని పాడుజేశారు. ప్రతిరోజు త్రాగివచ్చి నన్ను చాలా యిబ్బంది పెట్టేవారు నాకు చూస్తే వెనుక ఎవరు లేరు అంచేత ఆయన ఎన్ని కష్టాలుపెట్టినా ఓర్పుతో సహించేదాన్ని, వున్నట్టుండి ఒకరోజున ఆయన నన్ను వదలివెళ్ళి పోయారు వారికోసం పదిహేను రోజులు చూశాను. ఆయన జాడేం కనిపించలేదు. నేనుమాత్రం బ్రదికేం లాభం? నన్ను ఎవరు ఆదరిస్తారు? ఎవరైనా ఆదరిస్తారని వెళితే నా అందాన్ని వారికి బలిపెట్టమనేవారు. ఇలాంటి పాడు ప్రపంచంలో వుండకూడదనుకొని ఆ రాత్రి సముద్రంలో పడ్డాను. అదీనాకథ"

అకథవిన్న లలితమ్మగారి మొహం అదోలా మారిపోయింది. నేను చెప్పిందంతా నిజమనుకొని రమేష్‌బాబు చాలా విచారించారు "అయితే యిప్పుడు ఎక్కడి కెళ్తావు?" అని అడిగారు "భగవంతుడెలా చేయమంటే అలాగే చేస్తాను" అన్నాను.

"పోనీ యిక్కడేవుండి పనిపాటా చేసుకోరాదూ?" అని భార్య అభి

కాదు చెల్లీ! ఒంటరిగా యిక్కడెందుకు? అక్కడికివస్తే ' యిద్దరం కలిసే వుండొచ్చు – నీలాంటి వారిని చూస్తే వదలలేను. నాతర్వాత పద హారు ఏళ్ళ చెల్లిచనిపోయింది, అప్పట్నించి చెల్లీ అనిపిలుచుకొనే యోగం లేక పోయింది నిన్నుచూసైనా ఆమెను మరచి పోతాను, అంది మంజు.

"వద్దు అక్కయ్యా! యిక్కడ్నించి కదిలితే చాలా ప్రమాదాలువున్నాయి. ఈ రైతులంతా నన్ను నమ్ముకొని బ్రతుకుతున్నారు – వారికి అన్యాయం చేయలేను ' అంది నాగమణి.

"మణీ! నీవారోజు రాత్రి నాదగ్గర కొచ్చి బావా నీపాదాల ముందు నా క్కొంచెంచోటీయమని కోరావు ఆసమయం యిప్పుడు వచ్చింది ఎందుకు రావూ?' అన్నాను నేను.

నీలాంటి సహృదయుడి పాదసేవ చేయలేని నీచురాల్ని బావా! నన్ను మన్నించు – మీరిద్దరు హాయిగావుంటే నాకదే సంతోషం "అంది కళ్ల నీళ్లు పెట్టుకుంటూ నాగమణి.

"వూరుకో చెల్లీ! రావడం యిష్టం లేకపోతే యిక్కడేవుండు కాని అప్పుడప్పుడు నన్ను చూడ్డాని కొస్తావు కదూ? అంది మంజు.

"తప్పకవస్తానక్కయా! యిక్కడ నాకు మీరుతప్ప ఎవరున్నా ?" అంది.

ఆతర్వాత నాగమణి దగ్గరశలవు తీసుకొని మంజు, నేను యింటి కొచ్చేశాం.

ఒకనాడు నేను ఆఫీసునుంచి రాగానే మంజుల నా దగ్గిరకొచ్చి నాగమణికి సుస్తిగా వుందట. కబురంపింది. వెళ్ళి చూసిరాకూడదు' అని చెప్పింది.

అయినా నేను ఆమె యింటికెళ్ళి నెలదాటింది ఈలోగా నాగమణి రెండు సార్లుమాయింటి కొచ్చివెళ్లింది.ఆతర్వాత ఆమె సమాచారాలేం తెలియలేదు- వెంటనే ఆమె యింటికి బయదేరాను.

నేను అక్కడకు వెళ్ళి తలుపుత్రోసుకొని లోపలకు ప్రవేశించాను. నాగమణి మంచంమీద పడుకొని మూలుగు తోంది నేను కంగారుగా ఆమె దగ్గరకెళ్ళి నాగమణీ' అని పిలిచాను. ఆమెకళ్లు విప్పిచూసి యింతకాలానికి దయకలిగిందా? బొత్తిగా రావడం మానేశావేం? ఏమైనా కోపమొచ్చిందను కున్నాను" అంది.

"కోప మెందుకుమణీ! నాకేంతీరుబడిలేక రాలేక పోయాను. వంట్లో ఎలావుంది?' అనడిగాను.

"పది రోజులనుండి జ్వరం-అదే తగ్గుతుందని అశ్రద్ధచేశాను.

"మందు ఎక్కడ వాడుతున్నావు?'

"యిక్కడ ఒక డాక్టరున్నాడు. ఆయనే యిస్తున్నాడు"

"ఎంతపని చేశావు మణీ! నీబావ లేదనుకున్నావా? ఈసంగతి ముందుగా తెలిస్తే అక్కడే బాగుచేయించేవాడ్ని- యిప్పుడైనా మించిపోయింది లేదు. రాయింటికెళ్తాం" అన్నాను.

"అవసరంలేదు బావా! నిన్ను చూశాను అంతేచాలు – అక్కయ్యను కూడా తీసుకురాలేక పోయావా?"

"నీ మొండి పట్టుదలమాను మణీ! నీవురాకపోతే అక్కయ్య బాధపడుతుంది! నా మాట విను"

ఏవిధంగానైతేనేం ఆమెను యింటికి తీసుకొచ్చి డాక్టరుకి చూపించాను. రోగంబాగా ముదిరిపోయిందని నాతో రహస్యంగా చెప్పాడు డాక్టర్. ఎలాగైనా బ్రతికించమని వేడుకున్నాను. అంతా భగవాన్ కృప అన్నాడు.

వారంగడిచింది, ఆమె రోగం తిరుగుముఖం పట్టలేదు మంజుల ఓర్పుతో ఆమెకు అపారమైన సేవ చేస్తుంది.

మరొకపది రోజులు తిరిగి పోయాయి నాగమణినిమృత్యువు ఆహ్వానిస్తోంది. అప్పటికే ఎంతోడబ్బు కర్చుపెట్టాను. అయినా ఆమెమృత్యు ముఖమునుండి తప్పుకోలేక పోయింది.

ఆరోజు రాత్రి ఆమెకు కాలం సమీపిస్తోంది. నన్ను, మంజులను దగ్గరకు పిలిచి "బావా! నేనుయింక బ్రతకడంకష్టం. నాగురించి ఎన్నో శ్రమలుపడ్డారు. అందుకు వచ్చే జన్మలో మీఋణం తప్పక తీర్చుకుంటాను. నా అనే వారెవ్వరూ వేదనకుంటున్న సమయంలో మీరు కనిపించారు. అక్కయ్యా! నీసేవ నేను మరవలేను-నాలాంటి స్త్రీ ఈ సంఘంలో వుండకూడదు నాలా యితరులు కష్టపడ కూడదని భగవంతుని ప్రార్థిస్తున్నాను. బావా! ఆఖరి సారిగా ఒక మాట. నాపెట్టెలో తొమ్మిదివందల రూపాయలున్నాయి. అందులో నా జబ్బుకి కర్చుపెట్టిన సొమ్ము తీసుకొని, మిగిలింది బీదలకు దానంచెయ్యి ఇంకా ప్రయత్నిస్తే ప్రజల దగ్గర్నించి మూడు వందలొస్తుంది. దాన్నికూడా అనాధులకు వుపయోగించు ఎప్పటికైనా నా తల్లి దండ్రులు కన్పిస్తే నా చరిత్రంతా చెప్పు నీవు కధలుబాగా రాస్తావు కాబట్టి నాగాధ ఒక కధక్రింద రాయి. అదేనేకోరేది. మీ యిద్దరికి నా నమస్కారాలు" అంది.

ఆమాటలకు మంజుల గొల్లుమని ఏడ్చింది. ఆతర్వాత ఆమెకు మగత వచ్చి తిరిగి మాట్లాడలేక పోయింది. ఆ తెల్లవారు జామునే మమ్మల్ని దుఃఖంలో ముంచి వెళ్ళి పోయింది నాగమణి.

అప్పటినుంచిఆమె నాహృదయంలో శాశ్వతంగా నిలచిపోయింది. ఆమెగాధ తలుచుకున్నప్పుడల్లా నాకు తెలియకుండానే కళ్లనుండి నీళ్లు కారుతాయి. నాగమణి కడసారి కోరిక తీర్చడానికి ఈకథంతా మీకు తెలియజేశాను. ఆమె ఏదో తెలియక చేసిన తప్పులుంటే నాలాగే మీరూక్షమించరూ?

(అయిపోయింది)

★